తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ  : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 151, పేజీలు : 12 వెల : 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


**తమిళమంత్రి డిస్మిస్ ఉత్తర్వులు పెండింగ్** 9లో

**కేంద్రం 27వ విడత ఎన్నికల బాండ్లు జారీ**



శుక్రవారం ఢిల్లీ మెట్రోలో విద్యార్థులతో ముచ్చటిస్తూ ప్రయాణించిన ప్రధాని మోడీ

# మెట్రోలో ప్రధాని మోడీ

**ఢిల్లీ వర్సిటీ శతాబ్ది వేడుకలకు రైల్లో ప్రయాణించి వెళ్లిన ప్రధాని**

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మెట్రో రైలులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికులతో ముచ్చటించి సందడి చేశారు. ఢిల్లీ యూనివర్సిటీలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు ప్రధాని మోడీ శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెళ్లేందుకు ప్రధాని ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఓ సామాన్యుడిలా ఆయన మిగిలిన ప్రయాణికులతోపాటు మెట్రో రైలులో కూర్చుని ప్రయాణించారు. విద్యార్థులు, తోటి ప్రయాణికులతో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ప్రధాని మోడీ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. బిజెపి కూడా మోడీ మెట్రో రైలులో ఉన్న ఫోటోలు, విడియోలను ≫2

## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు

# భారీ ప్రోత్సాహకాలు

**ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, అగ్రవర్ణ పేద యువతకు ప్రభుత్వం అండ**

**రూ. కోటి వరకు ఇన్సెంటివ్**

**ఎపిఐఐసి భూకేటాయింపులో 16.2% ఎస్టీ, ఎస్సీలకే: సిఎం జగన్**



**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంల ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీవర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ క్రమంలోనే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామిక ఆసక్తి కలిగిన యువతకు ప్రభుత్వం అండగా నిలస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి రంగాల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం పరిపూర్ణంగా అండగా ఉంటుందన్నారు. ఏ అంశంలోనైనా ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఆ దిశలో పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తోందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఏపీఐఐసీ భూకేటాయింపుల్లో అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే దిశలో కార్యాచరణ చేపట్టింది. ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 16.2 శాతం,ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు 6శాతం కచ్చితంగా భూకేటాయింపు చేయాలని నిర్ణయించింది. స్టాంప్ డ్యూటీ రద్దు,విద్యుత్తు చార్జీల్లో రాయితీ,రుణాలపై వడ్డీసబ్సీడీ రద్దుచేస్తామన్నారు. "జగనన్న వైఎస్సాఆర్ బడుగు వికాసం" పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ పారిశ్రామివేత్తలకు భారీగా ప్రోత్సహకాలు లభించే విధంగా చర్యలు తీసు కుంది. 25శాతం చెల్లింపుపై ఇండిస్ట్రీయల్ పార్కులో 25శాతం చెల్లింపుపై భూములను అప్పగిస్తారు. 75శాతాన్ని 8శాతం నామ మాత్రం వడ్డీతో 8యేళ్ళ కాలంలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం అందజేస్తోంది. ఆ విధంగా నికరపెట్టుబడిలో 45శాతం వరకు,గరిష్టంగా రూ.10లక్షలవరకు రాయితీ ఇస్తారు. మరి కొన్ని ప్రయో జనాలకు కల్పించే బడుగు వికాసం పథాకాన్ని తీర్చిదిద్దాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఎస్సీ,ఎస్టీలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలనుకుంటే,ఎలా చేయాలి,ఎవరిని కలవాలి అనే అంశాలపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ పథకం ద్వారా సాధించిన ప్రగతిపై ఎప్పటికప్పుడు తనకు నివేదికను ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీలు శ్రామికులుగా మిగిలిపోయే కాలం పోవాలన్నారు. ఎవ్వరికి తీసిపోని విధంగా పారిశ్రామిక వేత్తలుగా, పెద్దపెద్ద ఇండ్రస్టీలను స్దాపించి విజయవంతంగా నిర్వహించాలని మనసారా కోరుతున్నానన్నారు. ఇన్సెంటివ్‌తో పాటు ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడె, ఎక్కడా జరగని విధంగా రూ.కోటీ వరకు ప్రోత్సాహ మొత్తం ఇస్తున్నామన్నారు. ఇంకా ఎస్సీ,ఎస్టీలలో పారిశ్రామికవేత్తలను తయారు చేసేలా కొత్త,కొత్త కార్యక్రమాలు తీసుకుని వస్తున్నా మన్నారు. ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెల్స్ కుడా ఏర్పాటు,వారిలో నైపుణ్యం పెంచేలా స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమం అమలు చేస్తామన్నారు, నవరత్నాలు ద్వారా పేదరికంలో వున్న ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలందరికి మంచి జర గాలన్నారు. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. వారి జీవితాలు సంపూర్ణంగా మార్చాలి అన్న ఉద్దేశంతో అడుగులు వేయాలన్నారు. పేద ≫2



**చంద్రబాబు నివాస గృహం**

## జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారుల్లోని ఉండల్లి కంకట్టపై మాజీ సీఎం చంద్రబాబు నివాసముంటున్న ఇంటిని జప్తు చేయడానికి ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. వ్యాపారవేత్త లింగమనేని రమేష్‌కు చెందిన గెస్ట్ హౌస్‌లో చంద్రబాబు నివాసముంటున్నారు. విజయవాడ నుంచి సచివాలయ ప్రాంతానికి సాధారణంగా కీలకమైన వ్యక్తులు ఇతరులు కృష్ణా నది ఒడ్డున కట్టిన కరకట్టమీదుగా వెళ్తుంటారు. ఈ కరకట్టకు పక్కగా వ్యాపారవేత్త లింగమనే రమేష్ గెస్ట్ హౌస్ కట్టుకున్నారు. ఈ గెస్ట్ హౌస్‌కు సంబంధించి పలు వివాదాలున్నాయి. ఈ క్రమంలో ఏపీ సీఐడీ ఈ ఇంటిని ఇన్నర్ రింగ్‌రోడ్డు వ్యవహారాల్లో చంద్రబాబుకు లింగమనేని రమేష్‌కు ఇంటిని ఇచ్చారని ఆరోపించింది. ఈ వ్యవహారంలో టీడీపీ హయాం నాటి మంత్రి పి.నారాయణ బంధువుల పేరిట ఆస్తులు రమేష్ సమకూర్చారని ఆరోపించింది. ఈ విషయంలో సదరు అక్రమ ఆస్తుల జప్తుకు అనుమతిని ఇవ్వాలని సీఐడీ ఏసీబీ కోర్టునులో సీఐబీ పిటిషన్ వేసింది. విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు నడుస్తుండగానే లింగమనేని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈకేసువి చారణకు నిరాకరించింది. దరిమిళా ≫2

## రైతు బజారులో రూ.50కే టమోటా

**ప్రభుత్వం చర్యలు** 2లో



## మణిపూర్ హింసలో బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ

**పునరావాస శిబిరాలలోని బాలల దురవస్థలను చూసి చలించిన కాంగ్రెస్ అగ్రనేత** 9లో

రాష్ట్రంలో తిరిగి శాంతియుత పరిస్థితి రప్పించాలని గవర్నర్‌కు వినతి



## గ్రామ, వార్డు సచివాలయాల వద్ద

# నేటి నుంచి ప్రత్యేక క్యాంప్‌లు

**ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా 1360 క్యాంపుల నిర్వహణ**

**11 సేవలు,ధ్రువీకరణ పత్రాలు అందజేత: సిఎం జగన్**

**విజయవాడ,జూన్ 30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న "జగనన్న సురక్ష" కార్యక్ర మం విజయవంతంగా కొనసాగుతుంది. వచ్చే నెల 23వ వరకు ఈ కార్య క్రమం జరుగుతుంది. ఇందులో భాగంగా పలు సమస్యలను తక్షణ పరిష్కరించడంతో పాటుగా ప్రతి రోజు గ్రామ/వార్డు సచివాలయాల దగ్గర ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపు శనివారం నుంచి అంటే జూలై 1వ తేదీ నుంచి ఈ జరుగుతున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో ప్రధానంగా 11 సేవలు. ధ్రువీకరణ పత్రాలు జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకున్నామన్నారు. నాలుగువారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అను సరణగా అన్ని రకాల ప్రజా వినతులను సంతృప్త స్దాయిలో పరిష్క రించడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్షణను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ముందుగా మనం ప్రకటించినట్లే ఈ నెల 24 నుంచే వాలంటీర్లుతో పాటుగా సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ఈ కార్యక్ర మాన్ని వివరిస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల ఆరీకి వినతులను కుడా సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్,వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్ట్ డెస్కులను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. అలాగే ఆయా డెస్కుల్లో మండల స్దాయి అధికారులు,సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కుడా పొందుపరిచినట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు(కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం,జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు,చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్(భూకొనుగోలు అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్ ,వివాహ దృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంటరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సీసీఆర్‌సీ), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్దాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమంటున్నారు. ఈ క్యాంపు ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయనుందన్నారు. ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిస్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు ≫2



శుక్రవారం ఫార్మాపరిశ్రమలోని రియాక్టర్లు పేలండంతో ఎగిసి పడుతున్న మంటలు

# ఫార్మా పరిశ్రమలో పేలిన రియాక్టర్లు

**ఇద్దరు మృతి, మరికొందరికి గాయాలు**

**భారీ శబ్దాలు రావడంతో పరుగులు తీసిన జనం**

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు**

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని ఫార్మా పరిశ్రమలో శుక్రవారం రెండు రియాక్టర్లు పేలిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరికొంతమందికి తీవ్ర గాయాలైన సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఫార్మా పరిశ్రమలోని రియాక్టర్లు పేలి భారీ శబ్ధంతో కూడిన మంటలు వ్యాపించడంతో పరిశ్రమలోని కార్మికులు స్థానికులు భయంతో పరు ≫2



**ఇక 'స్విమ్స్' ఆస్పత్రి**

## మరింత అభివృద్ధి!

**జెఇఒ సదాభార్గవికి స్విమ్స్ఇన్‌ఛార్జి డైరక్టర్‌గా అదనపు బాధ్యతలు**

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో విద్య,వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో తిరుపతిలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యసేవలం దిస్తున్న శ్రీవేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ(స్విమ్స్)ను పూర్తిస్థాయిలో మరింత అభివృద్ధి చేసే దిశగాఅడుగులు పడుతున్నాయి. ఇప్పటికే రాయలసీమ జిల్లాలతోబాటు ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాలనుంచి కూడా ≫2



శుక్రవారం టిడిపి కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన కృష్ణాజిల్లా వైఎస్సార్సీ ప్రధానకార్యదర్శి సుభాస్ చంద్రబోస్ తదితరులు. చిత్రంలో మండలి బుద్ధప్రసాద్.

# ఈ ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి

**మద్య నిషేధం అని చెప్పి రూ.లక్ష కోట్ల మద్యం అమ్మిన జగన్: టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు**

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలని, అపుడే ప్రజలకు మంచి జరుగుతుందని టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ≫2

# కేన్సర్ రోగులకు ఆధునిక వైద్యసేవలు

**8.23 లక్షల మందికి రూ.1706 కోట్లతో వైద్యచికిత్సలు**

**2030 నాటికి కేన్సర్ సహా అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందించాలనేదే సిఎం జగన్ లక్ష్యం**

**నేషనల్ కేన్సర్ గ్రిడ్ (ఎన్‌సిజీ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటి వార్షిక సమావేశంలో మంత్రి రజనీ**



శుక్రవారం గుంటూరులోని నాట్కో కేన్సర్ కేర్ సెంటర్‌లో ఎన్‌సీజీ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటివార్షిక సమావేశానికి జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి రజనీ

**గుంటూరు, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో క్యాన్సర్ రోగులు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన అత్యాధునిక వైద్య చికిత్సలు పూర్తి ఉచితంగా అందించిన వారిలో భరోసాను, ధైర్యాన్ని కల్పించే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యాశాఖ మంత్రి విడదల రజనీ అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ కేర్ సెంటర్‌లో నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ (ఎన్‌సిజీ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటి వార్షికం సందర్భంగా రెండురోజులపాటు జరిగే సమావేశాలను శుక్రవారంమంత్రి రజనీ, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ ఎంఎన్ హరేంద్రప్రసాద్, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, వైద్యవిద్యా డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎల్‌వీ నరసింహా, హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంతి శెట్టితో కలిసి ప్రారంభించారు. సమావేశంలో మంత్రి రజనీ మాట్లాడుతూ, ఎన్‌సిజీ చాప్టర్‌ప్రారంభించిన ఏడాది పూర్తిఅయ్యిందని, దీని ద్వారా ఏడాది కాలంగా క్యాన్సర్ రోగులకు ఎంతో విలువైన సేవలు అందించామన్నారు. మారుతున్న జీవనశైలి నేపథ్యంలో దురదృష్టవశాత్తూ రోజు రోజుకీ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోందని , భవిష్యత్తులో మానవాళికి క్యాన్సర్ రోగం పెనుసవాలుగా మారనున్నదని అన్నారు. అత్యంత ఖర్చుతో కూడుకున్న క్యాన్సర్ వైద్యాన్ని ప్రజలకు పూర్తి ఉచితంగా ≫2




శుక్రవారం ఢిల్లీ విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

# నేటి నుంచి ప్రత్యేక క్యాంప్‌లు

≫ ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పిస్తారన్నారు. రాష్ట్రంలోని 1.6కోట్ల కుటుం బాల వద్దకే అధికారులు వెళ్తున్నారు. ఈ సురక్షా క్యాంపులు, 15వేల సచివాలయాల్లో నిర్వహి స్తామని సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ముందుగా గుర్తింపబడిన పత్రాలకు సంబంధించిన సమ స్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్ళి సమస్యలు పరిష్కరిస్తారు.ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికా రులు,26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు.వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు. 2.6లక్షలకుపైగా వాలంటీర్లు,7.5 లక్షలకు పైగా గృహసారధులు,సచివాలయ కన్వీనర్లు,1.6 కోట్ల కుటుంబాలను కలవనున్నారు.మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు.75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరిం చనున్నారు. వారానికి ఒక రోజు సీఎంవో,చీఫ్ సెక్రటరీ మానిటరింగ్ చేస్తారు. ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నవి లేనిది జగనన్న సురక్ష ద్వారా వెల్లడవుతుందన్నారు.ఆ వెంటనే వారికి సంబంధిత లబ్ధి అందుతుందన్నారు.ఏ కారణం చేతనైనా వస్తున్న లబ్ధి ఆగిపోయిన అర్హులను గుర్తించి ఆ సమస్యలు పరిష్కరించాలన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతానికిపైగా పరిష్క రించామన్నారు.మిగిలిన సమస్యలు పరిష్కారం కావాల న్నారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో కచ్చితంగా ప్రతి ఇంటికి వెళ్ళాల న్నారు.ఎక్కడా ఈ విషయంలో అలసత్వం,నిర్లక్ష్యం ఉండకూడదన్నారు,

# మెట్రోలో ప్రధాని మోడీ

≫ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. దీంతో ఆ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా 1922లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ చట్టం ప్రకారం ఢిల్లీ యూనివర్సిటీని స్థాపించారు. దీన్ని యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్‌గా గుర్తించింది. 2022 నాటికి ఈ విశ్వవిద్యాలయానికి వందేళ్లు పూర్తవడంతో గత యేడాది మే 1వ తేదీన శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. యేడాది పాటు జరిగిన ఈ వేడుకలు శుక్రవారంతో ముగిసాయి. ఈ ముగింపు ఉత్సవాలకు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతో యూనివర్సిటీ ప్రాంతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కాగా మోడీ తన ట్విట్టర్ ప్రొఫైల్‌లో తన ప్రయాణ ఫోటోలను కూడా పంచుకున్నారు. యువత తన తోటి ప్రయాణికులుగా ఉన్నందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈవెంట్‌లో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ అనుభవం గురించి చెప్పారు. డియూలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ, మెట్రోలో ప్రయాణించిన అనుభవాన్ని పంచుకున్నారు. 'మీరు సహోద్యోగులతో కలిసి ప్రయాణిస్తున్నప్పుడు క్యాంపస్‌కి రావడం మరింత ఆనందంగా ఉంటుంది. ఇద్దరు స్నేహితులు కలిసి సూర్యుని కింద ఉన్న ప్రతిదాని గురించి, ఇజ్రాయెల్ నుంచి చంద్రుని వరకు కబుర్లు చెప్పుకుంటున్నారు. కౌన్సి ఫిల్మ్ దేఖీ? (మీరు ఏ సినిమా చూశారు) ఒటిటి పర్ వో సిరీస్ అచీ హై? (ఇది ఒటిటిలో చూడదగ్గ సిరీస్) వో వాలీ రీల్ దేఖీ యా నహీ దేఖీ? '(ఇన్‌స్టాగ్రామ్ రీల్ ట్రెండ్‌ని మీరు చూశారా) కాబట్టి ఈ రోజు నేను నా యువ స్నేహితులతో చాట్ చేయడానికి ఢిల్లీ మెట్రోను ఆశ్రయించాను' అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

# భారీ ప్రోత్సాహకాలు

≫ లకు అమ్మఒడి పథకం తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా పథకం,ఆరోగ్య,పెన్షన్లు పెంపు తీసుకున్నా ఇవన్ని అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ప్రగతి కోసమన్నారు.30లక్షల ఇళ్ళ స్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజి స్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు.గ్రామ,వార్డు వాలం టీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ,ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు.పూర్తి ఫీజు రీఎంబర్సుమెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కూడా అప్పులు పాలు కాకపోవడం జరుగుతోందన్నారు.గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపక్షం కూడా ఎవ్వరికి మిస్‌కాకుండా,అవినీతి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలు జరుగుతోందన్నారు.చివరకు నాకు ఓటు వేయకపోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో,ప్రతి ఒక్కరికి పథకాలు అందడానికి గ్రామ,వార్డు,వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు.ఆక్వాజున్నింది చేయూత పథకం,ఏ పథకమైనా పేదలు కూడా పారిశ్రామికంగా వారి కాళ్ళమీద వారు నిలబడడం, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఉతమిచ్చే విధంగా పథకాలన్ని చేపట్టామన్నారు. అవన్ని కూడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే చర్యలు చేపట్టామన్నారు. ఇందు కోసం మార్కెటింగ్‌లో ఇబ్బందులు పడ కూడదని అమూల్‌లను,పీఅండ్‌జీ, రిలయన్స్, హిందుస్థాన్‌లీవరు,ఐటీసీ వంటి పెద్ద పెద్ద సంస్థలను తీసుకుని వచ్చామన్నారు.చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు.వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు.వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్, హెచ్‌యుఎల్, ఐటీసీ,రిలయన్స్, అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నామన్నారు.ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తంగా.75వేల సహాయం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్ళవారికి ఆర్ధిక చేయూ తను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసా మన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచిందన్నారు.ఈ ఎంఎస్ఎంఈ రంగానికి పెండింగ్‌లో వున్న పారిశ్రామిక రాయితీ రూ.1100 కోట్లు ఇచ్చామన్నారు.ఈ రంగంలోను ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యతను అందజేస్తున్నాం.

# పేలిన రియాక్టర్లు

≫ గులు తీశారు. పెద్దఎత్తున వ్యాపించిన మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక వాహనాల సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఇద్దరు మృతి చెందగా మరికొంతమందికి గాయాలు కావడంతో విశాఖ కెజిహెచ్‌కు సమీప ఆసుపత్రులకు తరలించారు. సుమారు మూడు గంటలకు పైగా మంటలు ఎగిసిపడుతున్నప్పటికీ అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ రెవెన్యూ అధికారులు మంటలను అదుపు చేసేందుకు సమిష్టి కృషి చేశారు. ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, స్థానిక ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు సందర్శించారు. ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి పరిశీలన జరుపుతున్నామని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్సీజెడ్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. శుక్రవారం ఉదయం అక్కడ సాహితీ ఫార్మా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. దట్టమైన పొగలో చెలరేగుతూ ఆ ప్రాంతంలో చీకట్లో అలుముకున్నాయి. దీంతో కార్మికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. ప్రమాదం జరిగినప్పుడు సుమారు 35 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని ఇందులో 28మంది కార్మికులకు మంటలు వ్యాపించడంతో బయటకు పరుగులు తీశారని అగ్నిప్రమాదంలో ఏడుగురు గాయపడినట్లు అధికారులు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ సంఘటనా స్థలానికి చేరుకొని అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు విలేకరులతో మాట్లాడుతూ అక్కడ ఫార్మా సిటీ కంపెనీలు పెట్టడానికి ఇక్కడ అనుమతులు లేవని పరవాద దగ్గర పరవర ప్రాంతాల్లో ఫార్మాసిటీ పరిశ్రమలకు అనుమతులు ఉన్నాయని ఇక్కడ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని గతంలోనే ప్రమాదం జరిగినప్పుడు నేను అధికారులకు హెచ్చరించానని కానీ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని అధికారులు చర్యలు తీసుకుంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని అన్నారు. చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసేటప్పుడు పొల్యూషన్ జాగ్రత్తలు తీసుకోవాలని కానీ అలా తీసుకోకుండా ఇలా ఏర్పాటు చేయడం వల్లే అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ అగ్నిప్రమాదంలో ఏడుగురు గాయపడ్డారని అందులో ఇద్దరు మరణించినట్టు సమాచారం. సంఘటన స్థలానికి ఎస్పీ మురళీకృష్ణ, డిఎస్పీ యలమంచిలి సిఐ అచ్యుతాపురం పోలీస్ సిబ్బంది చేరుకొని ఎటువంటి సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారి వివరాలు భువనేశ్వర్‌కు చెందిన రమేష్ రాంబిల్లి మండలం జనగాల పాలానికి చెందిన సత్తిబాబు అప్పారాయుడు పాలెం వాసి నూకి నాయుడు విజయనగరానికి చెందిన తిరుపతి, నక్కపల్లికి చెందిన అప్పారావు, రేటాకకు చెందిన రాజబాబు, అనకాపల్లి జిల్లా కొండకొప్పాక చెందిన పిల్ల సంతోష్‌కుమార్ గాయపడినట్టు అధికారులు తెలియజేశారు.

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:30/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 825824
2nd Prize Rs.7000/- 35275
3rd Prize Rs.3500/-
21961 23768 28531 42456 45575
47606 56621 73700 87023 98767
4th Prize Rs.200/-
1237 2867 4897 6848 7125 7350 8173
8395 9492 9673
5th Prize Rs.100/-
0118 0795 0961 4309 7503 7515 7825
8493 9503 9805
6th Prize Rs.50/-
0160 1518 2880 5004 6148 7246 8835
0307 1620 3229 5037 6179 7286 9018
0383 1637 3268 5083 6434 7303 9086
0444 1645 3272 5115 6533 7516 9253
0445 1700 3324 5188 6576 7705 9298
0450 1851 3330 5254 6735 7839 9572
0466 2073 3472 5457 6811 7902 9666
0482 2224 3739 5513 6957 7984 9712
0531 2325 3836 5529 7044 8068 9749
0553 2413 4181 5739 7139 8221 9946
0582 2695 4353 5963 7147 8224
0820 2762 4529 6039 7213 8322
1195 2812 4694 6100 7228 8365
1213 2813 4767 6128 7233 8697
1388 2820 4868 6137 7240 8806

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 615556
2nd Prize Rs.7000/- 69861
3rd Prize Rs.3500/-
06817 07643 10879 33823 40061
45025 49049 61909 65029 72228
4th Prize Rs.200/-
0826 1157 1435 3944 4671 8533 8597
8609 8614 9253
5th Prize Rs.100/-
0546 1287 2008 2613 4798 5679 6244
7817 9328 9615
6th Prize Rs.50/-
0160 1565 3057 4767 6210 8207 9116
0168 1734 3142 4809 6257 8211 9133
0180 1761 3771 4969 6264 8224 9151
0401 1835 3864 5086 6269 8238 9176
0448 1921 3979 5111 6345 8271 9390
0553 1958 4101 5167 6666 8493 9497
0555 2132 4241 5205 6803 8494 9571
0674 2163 4321 5227 6892 8598 9632
0842 2231 4337 5242 7309 8628 9670
0965 2241 4418 5765 7515 8662 9965
1220 2344 4456 5939 7918 8668
1231 2478 4486 5950 8029 8710
1280 2945 4515 5963 8073 8716
1408 2978 4711 5995 8138 8780
1474 2998 4737 6109 8198 9040

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:30/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 248749
2nd Prize Rs.7000/- 77585
3rd Prize Rs.3500/-
03181 08070 09993 12220 18070
51529 61197 73334 95022 98765
4th Prize Rs.200/-
0295 0737 2318 2644 3266 4753 7336
7996 9440 9567
5th Prize Rs.100/-
0658 1788 3647 5840 5858 5971 5993
7355 7520 8058
6th Prize Rs.50/-
0064 1251 3131 4310 5883 7134 8743
0230 1273 3259 4326 5910 7149 8784
0236 1278 3477 4594 6006 7274 8787
0354 1373 3493 4615 6100 7326 8801
0465 1392 3566 4772 6202 7707 8834
0625 1551 3813 4996 6207 7711 9192
0713 1651 3835 5260 6252 7744 9331
0771 1892 3919 5375 6330 7891 9602
0838 2388 3987 5426 6496 7898 9700
0876 2481 4104 5474 6530 7946 9909
0991 2664 4118 5560 6803 8047
1031 2859 4201 5574 6894 8523
1186 2863 4214 5594 6967 8572
1212 2868 4247 5653 7106 8684
1232 2877 4260 5776 7126 8738

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 172936
2nd Prize Rs.7000/- 88329
3rd Prize Rs.3500/-
02737 43530 46832 60988 74138
86616 89618 91622 92559 96927
4th Prize Rs.200/-
1118 1617 1808 3184 3456 3890 4499
5340 6782 7458
5th Prize Rs.100/-
0159 0177 0837 2200 2756 3299 4078
6143 6551 8580
6th Prize Rs.50/-
0151 0744 2567 4348 5652 7131 8555
0182 0842 2597 4363 5793 7208 8640
0185 0983 2680 4482 5917 7212 8813
0205 1030 2681 4708 5946 7302 8847
0228 1049 2810 4754 5980 7336 9029
0249 1116 3002 4790 6035 7473 9398
0274 1157 3311 4921 6041 7709 9697
0284 1393 3420 5077 6074 7751 9876
0348 1422 3533 5152 6234 7995 9894
0366 1438 3668 5353 6268 8001 9918
0437 1994 3709 5409 6528 8181
0440 2045 3714 5503 6692 8288
0459 2176 3878 5522 6705 8336
0556 2242 4308 5560 6889 8394
0589 2377 4335 5616 7096 8400

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:30/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 591867
2nd Prize Rs.7000/- 87270
3rd Prize Rs.3500/-
18741 27312 36916 40084 41516
58825 63794 83242 87783 92192
4th Prize Rs.200/-
0594 1256 1295 2921 4784 6185 6394
6686 7549 8859
5th Prize Rs.100/-
0039 3398 3678 6490 6754 6900 7705
7989 8120 9079
6th Prize Rs.50/-
0327 1694 3462 4971 6160 7710 9234
0515 1707 3537 5028 6403 7809 9257
0572 1855 3605 5178 6456 7814 9347
0588 2122 3703 5256 6513 7973 9396
0639 2241 3763 5402 6592 8100 9424
0692 2413 3947 5570 6629 8157 9713
0822 2495 3982 5629 6832 8221 9741
0979 2632 4192 5772 6892 8240 9798
1292 2641 4310 5896 6928 8246 9824
1370 2649 4336 5901 6950 8298 9908
1568 2992 4731 5917 7266 8301
1621 3026 4734 5918 7301 8595
1637 3039 4751 5988 7321 8676
1638 3196 4787 6108 7389 8800
1673 3391 4935 6149 7515 8921

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 457132
2nd Prize Rs.7000/- 60006
3rd Prize Rs.3500/-
05522 16954 41808 43278 43921
46062 67261 72432 78418 87272
4th Prize Rs.200/-
0375 1620 1925 2466 3736 4206 6236
6423 6533 8730
5th Prize Rs.100/-
0854 1432 2673 3382 3535 4349 5542
6119 6742 8542
6th Prize Rs.50/-
0047 1606 2618 4158 5547 7851 8918
0141 1659 2619 4204 5808 8144 9155
0718 1687 2731 4631 5896 8258 9232
0950 1695 2887 4672 6028 8310 9350
1001 1898 2939 4701 6263 8327 9536
1069 1904 2992 4721 6395 8412 9684
1111 2068 3027 4774 6416 8421 9699
1141 2123 3071 4791 6587 8459 9855
1152 2161 3460 4838 6701 8478 9862
1286 2198 3568 4859 6720 8479 9960
1298 2314 3723 4934 6882 8526
1319 2356 3855 5075 7003 8574
1363 2383 3985 5159 7051 8604
1430 2442 4090 5380 7478 8799
1477 2487 4111 5415 7840 8878

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:30/06/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 189107
2nd Prize Rs.7000/- 95803
3rd Prize Rs.3500/-
08994 20432 29696 39914 49711
55566 60497 66148 77953 98615
4th Prize Rs.200/-
1179 2070 2807 4546 4563 5217 5220
5619 7439 9581
5th Prize Rs.100/-
2277 2369 2831 2952 3612 5017 6481
7915 9293 9986
6th Prize Rs.50/-
0012 1011 3313 5041 6283 7701 9335
0068 1234 3426 5140 6321 7742 9342
0083 1269 3496 5181 6432 7762 9412
0231 1617 3499 5232 6810 7778 9444
0275 1839 3525 5245 6996 8055 9456
0371 1920 3583 5284 7073 8161 9494
0457 2113 3714 5389 7108 8190 9576
0579 2227 4124 5473 7113 8269 9608
0655 2476 4212 5542 7157 8555 9670
0712 2494 4313 5738 7314 8709 9998
0799 2740 4389 5907 7325 8732
0872 2741 4711 5917 7408 8879
0877 2830 4758 6035 7482 8956
0887 3065 4922 6114 7668 9194
0976 3186 5021 6281 7685 9245

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 588558
2nd Prize Rs.7000/- 19465
3rd Prize Rs.3500/-
12070 13094 20095 56084 68608
77852 78528 90067 92902 94559
4th Prize Rs.200/-
0045 1693 3638 3961 3966 4521 4998
5905 6246 9372
5th Prize Rs.100/-
3259 4015 4154 5078 5202 6601 7048
7416 8922 9742
6th Prize Rs.50/-
0026 1394 2973 4927 6310 7301 8871
0041 1423 3083 5175 6414 7329 9164
0088 1608 3203 5330 6445 7377 9183
0445 1655 3297 5443 6448 7579 9335
0556 1934 3362 5449 6534 7652 9474
0558 2120 3729 5463 6544 7750 9546
0644 2175 4052 5519 6600 7817 9594
0646 2204 4106 5688 6758 8007 9785
0768 2212 4129 5781 6763 8178 9807
0837 2474 4341 5807 6785 8239 9850
1106 2625 4471 5956 6907 8304
1117 2634 4609 5981 7071 8386
1148 2909 4683 6048 7102 8440
1234 2929 4874 6167 7178 8521
1340 2964 4880 6227 7185 8662

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:30/06/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 472802
2nd Prize Rs.7000/- 63610
3rd Prize Rs.3500/-
01687 38066 42300 60678 62196
64282 69605 81831 84980 95280
4th Prize Rs.200/-
0308 1505 2959 3653 4417 4962 5415
5903 8686 8789
5th Prize Rs.100/-
1359 3639 3975 4879 5093 5292 6272
8175 9230 9687
6th Prize Rs.50/-
0081 1843 3191 5317 7138 7743 8886
0083 1970 3235 5353 7170 7807 9011
0258 2045 3293 5398 7238 7812 9084
0557 2078 3306 5426 7248 7838 9115
0661 2202 3435 5475 7295 7958 9194
0905 2302 3645 5564 7320 8012 9284
0969 2345 3657 5859 7323 8025 9364
0984 2600 3824 5951 7340 8028 9609
1232 2671 3874 6032 7383 8141 9834
1260 2855 4107 6160 7477 8188 9978
1317 2862 4170 6350 7490 8405
1350 2934 4493 6398 7538 8546
1409 2935 4628 6559 7550 8547
1669 2946 4683 6594 7604 8573
1761 3080 4836 6709 7721 8754

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 743603
2nd Prize Rs.7000/- 52397
3rd Prize Rs.3500/-
00464 09092 11690 29837 37695
54513 63363 74104 75796 83711
4th Prize Rs.200/-
0609 1137 1273 3174 5420 6623 7597
8625 8986 9152
5th Prize Rs.100/-
0374 0424 1453 4048 4531 6081 6538
6724 7024 8683
6th Prize Rs.50/-
0206 1941 2958 5088 6588 8102 9178
0287 2142 3020 5098 6650 8139 9386
0333 2267 3453 5230 6897 8156 9455
0422 2367 3477 5239 7044 8203 9589
0534 2381 3487 5429 7164 8244 9660
0633 2420 3511 5563 7172 8283 9736
0652 2459 3678 5568 7209 8360 9777
0696 2515 3982 5570 7248 8429 9842
0880 2525 4012 5753 7383 8461 9851
0907 2536 4450 5912 7473 8559 9966
1020 2552 4501 5914 7523 8591
1052 2633 4505 6158 7627 8874
1286 2682 4693 6411 7646 8945
1519 2720 4762 6493 7770 9144
1549 2778 5035 6509 7985 9154

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:30/06/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 449986
2nd Prize Rs.7000/- 84413
3rd Prize Rs.3500/-
16710 27351 38236 49440 51506
62339 62958 73557 84994 95462
4th Prize Rs.200/-
0039 0815 4390 4419 4942 7655 7973
8635 8639 8697
5th Prize Rs.100/-
0140 1602 2977 3538 6016 6614 7228
7299 8895 9138
6th Prize Rs.50/-
0053 2098 3455 4779 6252 7822 9045
0070 2263 3458 4880 6307 7893 9108
0146 2431 3519 5081 6321 7949 9168
0262 2503 3585 5097 6330 7976 9335
0505 2571 3938 5235 6368 8141 9449
0941 2597 3960 5244 6587 8440 9590
1098 2679 4036 5303 6623 8523 9718
1342 2734 4066 5414 6628 8705 9747
1423 2944 4235 5447 6858 8715 9763
1524 2951 4297 5515 6975 8761 9922
1576 3151 4422 5627 7169 8807
1578 3237 4427 5683 7370 8894
1821 3332 4544 5785 7499 8941
1958 3358 4641 5866 7502 8952
1978 3398 4746 5942 7808 8968

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 859991
2nd Prize Rs.7000/- 26105
3rd Prize Rs.3500/-
15492 26723 37470 48354 48726
59496 61445 72561 83295 94571
4th Prize Rs.200/-
0261 1513 3518 4312 5697 5962 6072
6699 7269 9613
5th Prize Rs.100/-
2389 3704 4097 4953 5198 6880 7380
7412 8386 8443
6th Prize Rs.50/-
0011 1429 2951 4434 5155 6779 8652
0035 1702 2969 4545 5289 6951 8800
0057 1715 3102 4547 5410 7194 8868
0070 1812 3385 4641 5534 7468 8918
0092 1853 3507 4648 5682 7502 9186
0213 1899 3523 4762 5722 7626 9251
0230 1992 3586 4781 5729 7770 9301
0300 2070 3607 4817 5738 7817 9409
0522 2108 3794 4835 5948 7896 9858
0735 2201 3827 4854 6001 8152 9918
0755 2295 3869 4866 6259 8209
0803 2395 3909 4912 6283 8234
0882 2413 4240 4943 6456 8333
1119 2845 4393 5100 6614 8344
1391 2913 4431 5104 6724 8492

# మరింత అభివృద్ధి !

≫ పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలు,రోగులు పలు రకాల జబ్బులతో ముఖ్యంగా క్యాన్సర్, గుండె జబ్బులువంటి వ్యాధులతో బాధపడుతున్న వాళ్ళు తిరుపతి స్విమ్స్‌లో వైద్యసేవలందుకుంటున్నారు స్విమ్స్ ఆస్పత్రిలో రోజువారీగా అన్ని విభాగాలకు సంబంధించి 1,500వరకు రోగులు ఓపిలు పొందుతున్నారంటే స్విమ్స్‌లో వైద్యసేవలు ఏ పాటివో అర్ధమవుతుంది. ఇదిలా ఉండగా 26వరకు వైద్యవిభాగాలు ఉన్నాయి. 97కోట్ల రూపాయలతో కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణం, 7కోట్ల రూపాయలతో సెంట్రలైజ్డ్ వంటశాల, మరో 7.75కోట్ల రూపాయలతో సెంట్రలైజ్డ్ గోడౌన్‌ల నిర్మాణానికి ఆమోదించారు. ఈ పనులన్నీ ఇప్పుడు త్వరలోనే ప్రారంభంకానుండటంతో తాజాగా టిటిడిలో ఆరోగ్యం, విద్యవిభాగాల పనితీరును పర్యవేక్షిస్తున్న జెఇఒ సదాభార్గవికి స్విమ్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభు త్వం అనుమతితో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆమె పనితీరును, వైద్యసేవలను మెరుగుపంచడంలో చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను గుర్తించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి తాజాగా స్విమ్స్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆమె సారధ్యంలో అభివృద్ధిపనులు వేగం పుంజుకోనున్నాయి. ఇదిలా ఉండగా జెఇఒగా సదాభార్గవికి ఇప్పటికే మూడవసారి పదవీకాలం మరో ఏడాదిపాటు ప్రభుత్వం పొడిగించింది.

**పనితీరు,సేవానిరతికి అదనపు బాధ్యతలు:** తిరుమల తిరుపతి దేవస్థానంలో తొలి మహిళ జెఇఒగా సదాభార్గవి నియమితులయ్యారు. 2020 మే 20వతేదీ తిరుపతిలో జెఇఒగా ఆమె పూర్తిస్థాయిలో బాధ్యతలు చేపట్టారు. ఆమె తొలిసారిగా ధార్మికసంస్థలో విధులు నిర్వర్తించినా తనదైన శైలిలో క్రిందిస్థాయి అధికారులతో,తనపై అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ విభాగాలపై పట్టుసాధించారు. ముగ్గురు ఇఒల ఆద్వర్యంలో ఆమె జెఇఒగా విద్య,వైద్య విభాగాల పనితీరును మెరుగ్గా నిర్వహిస్తున్నారు. ఇటీవల టిటిడి విద్యాసంస్థలు జూనియర్ కళాశాలలు,డిగ్రీ కళాశాలలకు న్యాక్ ఏ గ్రేడ్ తీసుకువచ్చే దిశగా, ఐఎస్ఒ సర్టిఫికెట్ సాధించే దిశగా అధ్యాపకులు, ఆచార్యుల్లో ఉత్తమ పనితీరు ఉండేలా చూశారు.



గుజరాత్‌లో భారీ వర్షాల కారణంగా జునాగఢ్ ప్రాంతం వరద ముంపునకు గురైన దృశ్యం

# కేన్సర్ రోగులకు ఆధునిక వైద్యసేవలు

≫ అందించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో మెరుగైన క్యాన్సర్ వైద్యసేవలను అందించేందుకు జాతీయస్థాయిలో సమగ్ర క్యాన్సర్ కేంద్రం టాటా మెమోరియల్ సెంటర్ యూనిట్ అయిన హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రితో అవగాహన ఒప్పందం చేసుకోవటం జరిగిం దన్నారు. క్యాన్సర్ రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించే మార్గదర్శకాలు తీసుకువస్తారని ఆశిస్తున్నామన్నారు.. నూతన మార్గదర్శకాల అమలు ద్వారా తక్కువ ఖర్చుతోనే క్యాన్సర్‌కు చికిత్స అందించవచ్చని ఎన్‌సిజీ ప్రతినిదులు తెలుపుతున్నారని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ద్వారా క్యాన్సర్ రోగులకు పూర్తి ఉచితంగా వైద్యసవేలు అందిస్తున్నామని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యసేలను అందించేందుకు దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2007లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. సిఎం జగన్ ఈ పథకాన్ని విస్తరించి గతంలో 1059ఉన్న వైద్య చికిత్సలను 3257కు పెంచటం జరిగిందని వీటిలో క్యాన్సర్‌కు సంబంధించి 648 వైద్యచికిత్సలు ఉన్నాయన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 2022-23 ఆర్ధిక సంవత్సరంలో 2.8లక్షలకు క్యాన్సర్ రోగులకు రూ.600 కోట్లు ఖర్చుతో ఉచితంగా వైద్య చికిత్సలు అందించామన్నారు. రాష్ట్రంలో 2019నుంచి ఇప్పటి వరకు 8.23 లక్షల మంది క్యాన్సర్ రోగులకు దాదాపు రూ.1706 కోట్లు వైద్య చికిత్సకు ఖర్చుచేయటం జరిగిందన్నారు.. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించటం కోసం రాష్ట్రంలో మొదటి దశలో ఏడు వైద్యకళాశాల ఆసుపత్రుల్లో రూ.120కోట్లతో అధునాత సాంకేతిక రోగ నిర్ధారణ సాధనాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.. రెండో దశలో రాష్ట్రంలోని మిగతా వైద్య కళాశాలల్లో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. రాష్ట్రంలో 2030 నాటికి ప్రైవేటు వైద్యశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ వైద్యశాలల్లో క్యాన్సర్ తోపాటు అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని సిఎం జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ నివారణ మహాయజ్ఞానికి ఎన్‌సిజీ ప్రతినిధులు అందిస్తున్న గొప్ప సేవలు, మద్దతుకు వెలకట్టలేమని అన్నారు.వీటిని కొనసాగిస్తూ ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసు కెళ్తారని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గుంటూరు మేయర్‌కావటి మనోహర్‌నాయుడు, నాట్కో వైస్‌ప్రెసిడెంట్ ఎన్.సదాశివరావు, గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాజ్యోతి,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, వైద్యులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి

≫ కరుడుగట్టిన నేరస్తుడిని నమ్మి సిఎంను చేసి ప్రజలు అంతా మోసపోయారన్నారు.. నేను నా కోసం కాదు, రాష్ట్రం కోసం ఆలోచన చేస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ ఆయన అనుచరులు చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈసందర్భంగా వీరందరికీ చంద్రబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. పోలవరం పూర్తయిఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉండేదన్నారు. తెలంగాణకు హైదరాబాద్ ఉన్నట్టు మనకు అమరావతి ఉండాలని ప్రయత్నించానని, రాజధాని కోసం భూములు తీసుకున్నామని, నిర్మాణాలు మొదలుపెట్టామని అయితే జగన్ మూడు రాజధానులు అని అమరావతిని ఆపేశారని అన్నారు. విశాఖను ఎంత నాశనం చేశారో మనకు తెలిసిందే అన్నారు.అమరావతి పూర్తయిఉంటే మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వచ్చేవని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. కృష్ణాడెల్టాకు నీటి కష్టాలు లేకుండా పట్టిసీమ కట్టానని, పోలవరం కట్టటానికి 5 ఏళ్లు పడుతుందని, ఏడాదిలో పట్టిసీమ పూర్తిచేశానని అన్నారు. నీళ్లు ఇచ్చానని పేర్కొన్నారు.నేను తెచ్చిన పట్టిసీమ నీళ్లు తాగారని, కానీ నన్ను మీరు మర్చి పోయారన్నారు. కృష్ణా,గోదావరి నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వొచ్చని ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు.ఒక అసమర్ధుడు, అవినీతిపరుడు సిఎం అయితే ఏమవుతుందో పోల వరం చూస్తే అర్ధమవుతుందన్నారు. పోలవరంలో నిర్మాణ సంస్థలను,అధికారులను మార్చి ప్రాజెక్టుకు నష్టం చేశారని అన్నారు. పోలవరం పోయింది, అమరావతి పోయిందని అన్నారు. అంతేకాకుండా జగన్ ప్రభుత్వం 8 పర్యాయాలు విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. ఈ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టి రైతులకు ఉరితాళ్లు వేసిందన్నారు.రాష్ట్రంలో అధికారంతో బాగుపడిందని ఒకేఒక్కడు, అదే జగన్ అన్నారు. నాడు మద్యపాన నిషేధం అన్నారని, లక్షకోట్ల మద్యాన్ని అమ్మారని విమర్శించారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ పేమెంట్లు ఎందుకు అనుమతించటంలేదని ప్రశ్నించారు.ఇలాంటి సిఎంను ఓడించటానికి అన్ని వర్గాలు కలిసిరావాలన్నారు.వచ్చేఎన్నికల్లో రాష్ట్రం గెలవాలన్నారు.కార్యక్రమంలో అవనిగడ్డనియోజకవర్గ ఇన్‌చార్జి మండలి బుద్ధప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి

≫ విజయవాడ ఏసీబీ కోర్టులోనే సీఐబీ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు లింగమనేని ఇంటిని, మాజీ మంత్రి నారాయణ పేరిట లింగమనేని ద్వారా సంక్రమించాయని అనబడుతున్న ఆస్తుల జప్తుకు సీఐడీకి అనుమతినిచ్చింది.

# రూ.50కే టమోటా

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్త ప్రతినిధి:** టామాటా ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రైతు బజారుల ద్వారా కిలో టామాటా రూ.50కి అందిస్తుంది. టామాటా(రామ ముసక్కాయలు)ల ధరలు మార్కెట్లో భారీగా పెరిగాయి. ప్రాంతాన్ని బట్టి కిలో రూ.80 నుంచి రూ.135 పెరుగుతున్నాయి.దీంతో దాదాపు ప్రజలు నిత్యావసర కూరగాయగా వాడే టామాటాలను సామాన్యులు కొనలేని పరిస్థితి.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం రైతు బజారుల ద్వారా కిలో టామాటాను రూ50కి అందించేందుకు చర్యలు తీసుకుంది. ఏపీ ప్రభుత్వ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతు బజారుల్లోని ప్రత్యేక కౌంటరుల్లో తక్కువ ధరలను టామాటాను అందిస్తుంది. విజయవాడ రైతు బజారులో రాయితీ(సబ్సీడి) ధరపై రూ.50కి కిలో టామాటాను అందించే కౌంటర్లు ఏర్పాటు చేసారు.వీటిని శుక్రవారం ఏర్పాటు చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని రైతు బజారుల్లో టామాటా సబ్సీడీ దర కౌంటర్లు ప్రారంభించారు.కూరగాయలు ఎక్కువగా పండే ప్రాంతాల్లో అకాల వర్షాలు కురవడంతో పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడింది.నిన్నా మొన్నటి దాకా రూ.50లోపు వున్న టామాటాల ధరలు అమాంతం పెరిగాయి. ప్రస్తుతం చిత్తూరు జిల్లా మదనపల్లిలో టామాటాలు అందుబాటులో ఉన్నాయి.ఇక్కడ నుంచి ఏపీ మార్కెటింగ్‌శాఖ టామాటాను కొనుగోలు చేసి, రైతు బజారు ద్వారా ప్రజలకు అందిస్తుంది.

# ఈటలకు వై-ప్లస్ భద్రత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్30:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తన హత్యకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఆయన సతీమణి జమున ఆరోపణలు చేసిన నేప థ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈటల రాజేందర్‌కు వై-ప్లస్ భద్రత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం నుంచి ఈటలకు వై-ప్లస్ కేటగిరీ భద్రత ఉంటుంది. ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ముప్పు ఉన్నట్లు తెలంగాణ ప్రభుత్వం నిర్ధారించిన విషయం తెలిసిందే.

## వారం - వర్జ్యం

1-7-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
త్రయోదశి రా.08-46; అనూరాధ మ.01-08
వర్జ్యం సా.06-35 ల 08-08
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా వుండడం సముచితం. సమస్యలు పరిష్కారం.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ప్రయాణ సూచనలున్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. పనివత్తిడి అధికంగా ఉంటుంది.

**కన్య:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా వుంటుంది.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించండి. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**ధనుస్సు:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** వృత్తి వ్యాపారులకు పోటీ. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. ధన వృద్ధి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి, ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం జగన్, అచ్చుతాపురం ఘటన దురదృష్టకరం..బాధ్యులపై చర్యలు

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త:** అచ్యుతాపురం సెజ్‌లో సాహితీ ఫార్మా కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శుక్రవారం సాయంత్రం అమర్నాథ్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సాహితీ ఫార్మా కంపెనీలో ఉదయం షిఫ్ట్‌లో 35 మంది పనిచేస్తున్నారని కంటైనర్‌లో సాల్వెంట్ లోడ్‌చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగి మంటలు చెలరేగాయని చెప్పారు. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా వీరిలో నలుగురిని కిమ్స్ ఆస్పత్రికి, ఇద్దరిని కేజీహెచ్‌కు, ఒకరిని అచ్చుతాపురం ఆసుపత్రికి తరలించారని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో కాలిన గాయాలకు కేజీహెచ్‌లో మెరుగైన చికిత్స లభిస్తుందందున కిమ్స్‌లోని క్షతగాత్రులనుకే అయన తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతికి గురయ్యారని చెప్పారు. ప్రమాదం జరిగిన తీరుకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నామని బాధ్యులపై కఠిన చర్యలు తీసేకుంటామని చెప్పారు. ఈ ప్రమాదంలో జంగాలపాలెం చెందిన పైలా సత్తిబాబుకు 95శాతం గాయాలు కావడంతో అతడు మరణించాడని, విజయనగరం జిల్లాకు చెందిన ఉప్పడ తిరుపతికి ఈ ప్రమాదంలో ఊపిరితిత్తులు దెబ్బతిని చనిపోయాడని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. కాగా భువనేశ్వర్‌కు చెందిన రామేశ్వర్ 70 శాతం, అనకాపల్లి జిల్లా రేబాకకు చెందిన సాగిరెడ్డి రాజాబాబు 60 శాతం, నక్కపల్లికి చెందిన ఎస్. అప్పారావు 55 శాతం గాయాలతో, పంచదారలకు చెందిన సింగంశెట్టి నూకనాయుడు 96 గాయాలతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. జరిగిన ప్రమాదం గురించి ముఖ్యమంత్రికి వివరించగా మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రటించారని ఆయన తెలియజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. క్షతగాత్రులకు ఇంకా మెరుగైన వైద్యం కావాల్సి వస్తే ఎక్కడికైనా తరలించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని కూడా ఆయన తెలియజేశారు. జరిగిన ఘటనపై అధికారులతో సమీక్షిస్తున్నామని ఇది ఎవరి నిర్లక్ష్యమని తెలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రమాదకర పరిశ్రమలపై ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిట్ నిర్వహిస్తోందని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకంటున్నప్పటికీ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని అమర్నాథ్ అన్నారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.



శుక్రవారం ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

# ముస్లిం కుటుంబాలపై దాడులు, అక్రమ కేసులు

## మాచర్ల టిడిపినేత అన్వర్‌బాషా అరెస్టుపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు: టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అమ్మద్



**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా పాలనలో 50 ముస్లీం కుటుంబాలపై దాడి జరిగిందని, 10 మందిని అన్యాయంగా హతమార్చారని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. ముస్లింలపై దాడులు జరుగుతున్నా సిఎం, ప్రభుత్వం స్పందించటంలేదని ఆయన విమర్శించారు. పల్నాడుజిల్లా మాచర్లలో అన్వర్‌బాషా అరెస్టుపై మానవహక్కుల కమిషన్‌కు, మైనారిటీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. శుక్ర వారం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నసీర్ మీడియాతో ఆయన మాట్లాడుతూ, పల్నాడుజిల్లా మాచర్లలో టిడిపి మైనారిటీ నాయకుడు సయ్యద్ అన్వర్ బాషాను బక్రీద్ పండగకు ముందు రోజు అక్రమంగా అరెస్టు చేయటం, పోలీసులే దొంగల్లాగా విద్యుత్ లేకుండా చేసి, బాషాను అదుపులోకి తీసుకోవటం ఎంత వరకు సరైందని అన్నారు. అన్వర్‌బాషా అరెస్టుపై సిఎం నోరువిప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. మాచర్ల వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి స్థానిక పోలీసులు తొత్తులుగా మారి గులాంగిరీ చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి చుట్టాలుగా మారి దళితులు,బిసిలు, మైనారిటీలపై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. కారంపూడిలో 20వతేదీన జరిగిన సంఘటనకు అన్వర్‌బాషాను బాధ్యుడిని చేస్తూ పోలీసులు అదుపులోకి తీసుకోవటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అన్వర్‌బాషా ఇటీవల పార్టీలో ఉత్సాహంగా పాల్గొంటూ వాటిని విజయవంతం చేస్తున్నాడనే అక్కసుతోనే ఎమ్మెల్యే పిన్నెల్లి అతన్ని అరెస్టు చేయించారని దుయ్య బట్టారు. సిఎం జగన్ ఫ్యాక్షనిస్టుపాలనను ముస్లింలు అర్థంచేసుకున్నారని, కేసులు, వేధింపులు,దాడులతో ముస్లింలను భయపెట్టాలని చూస్తే సిఎం ఇంతకింత మూల్యంచెల్లించుకుంటారని హెచ్చరిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలు ఒకేతాటిపై ఉండి చంద్రబాబును సిఎంను చేయాలని టిడిపి ప్రభుత్వమే ముస్లింమైనారిటీల మనోభావాలు గౌరవించి, వారికి రక్షణగా నిలుస్తుందని అన్నారు.

# గ్లోబల్ యూనివర్సిటీగా ఎఎన్‌యు రూపాంతరం



## గడిచిన ఐదేళ్లలో 126 ఇంటర్నేషనల్ ర్యాంకులు

## క్యూఎస్ ఐగేజ్ పొందిన తొలి ప్రభుత్వ వర్సిటీగా గుర్తింపు

## ఎఎన్‌యు సేవలు విశ్వవ్యాప్తంచేస్తాం: విసి పి.రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్30, ప్రభాత వార్త:** నాణ్యమైన విద్యను విశ్వవ్యాప్తం చేసేందుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సాధిస్తున్న ఇంటర్నేషల్ ర్యాంకులే కొలమానం. గ్రామీణ యూనివర్సిటీ స్థాయి నుంచి దినదినాభివృద్ధి చెందుతూ గ్లోబల్ యూనివర్సిటీ స్థాయిని పొందిన ప్రభుత్వం యూనివర్సిటీగా రూపాంతరం చెందుతుంది. గ్రామీణ విద్యార్థులతో ప్రారంభమైన యూనివర్సిటీ నేడు వందల సంఖ్యలో గ్లోబల్ విద్యార్థులకు పీజీ, పీహెచ్‌డి డిగ్రీలను అందిస్తుంది. గతంలో నాగార్జున యూనివర్సిటీ అంటే ఒక కళాశాలగా మాత్రమే పరిగణించేవారు. కానీ నేడు అదే యూనివర్సిటీలో వందల సంఖ్యలో అనుబంధ కళాశాలలు చేరాయి. ఇక్కడి గ్రామీణ విద్యార్థులను అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా నాణ్యమైన విద్యను అందిస్తుంది. ఆధునిక ల్యాబ్‌లు, ఇన్నోవేటివ్ పరిశోధనలు, షార్ ప్రాజెక్టులు, ఇంకుబేషన్ సెంటర్‌లు, విశ్వవ్యాప్తంగా దూరవిద్యసేవలు, అంతర్జాతీయ ప్రమాణాలుగల క్రీడా సౌకర్యాలు, విద్యార్థులకు స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సుమారు 1లక్షకుపైగా బుక్స్, బ్యాక్‌వాల్యూమ్స్, జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్, ఆన్‌లైన్ వాల్యూమ్స్, విద్యార్థులకు 24/7 ఇంటర్నెట్ సేవలు, రీడింగ్‌రూమ్, ఇంటర్నేషనల్ స్టూడెంట్‌కు ప్రత్యేక వసతులు వంటి మౌలిక సదుపాయాలతో ఏఎన్‌యు వేగంగా వృద్ధి సాధిస్తుంది. గడిచిన 5ఏళ్ళలో ఏకంగా 166 ర్యాంకులు సాధించి తన అభివృద్ధిమార్కును చూపింది. ఇందులో ఇంటర్నేషనల్ ర్యాంకులు 126 ఉన్నాయంటే వర్సిటీ వేగవంతమైన అభివృద్ధి ఏవిధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. వరల్డ్ యూనివర్సిటీలకు టైమ్స్ సంస్థ ఇంపాక్ట్ ర్యాంకుల్లోగానీ, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో గానీ, ప్రముఖ మీడియా సంస్థ ఇండియా టుడేలోగానీ, యూనివర్సిటీ ఆఫ్ ఇండోనేషియా అందించే గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకుల్లోగానీ, వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకుల్లోనూ, గ్లోబల్ స్థాయి ఇంటర్నేషనల్ ర్యాంకుల్లోనూ ఏఎన్‌యు మెరుస్తూనే ఉంది. గడిచిన 3ఏళ్ళలో 52 పేటెంట్ రైట్స్ కోసం దరఖాస్తు చేసుకోగా అందులో 46 పేటెంట్ పబ్లికేషన్స్ అయ్యాయి. మరో 6గ్రాంట్స్‌లో ఉన్నాయి. అధ్యాపక, ఉద్యోగ, విద్యార్థి సంక్షేమంలోనూ వర్సిటీ తన ప్రత్యేకతను చాటుకుంటుంది. వారి సమస్యలను శాఖాపరంగా పరిష్కరిస్తూ వారి అభివృద్ధిలో భాగస్వాములను చేసింది. ప్రత్యేక కోర్సులకు నిలయంగా ఏఎన్‌యు మారింది. సమాజ పోకడలకు తగ్గట్లుగా సిలబస్ మార్పులు, ఎన్ఇపి-2020 అమలు, ఉపాధి అందించే ఆకర్షణీయమైన కోర్సులు, ఇంటర్ అర్హతతో సినీ దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, ఫోటోగ్రఫీ, నాటకరంగం, వంటి నిరంతరం ఉపాధి ఉన్న కోర్సులను ఏర్పాటుచేయడం జరిగింది. అలాగే వేగవంతమైన ప్రపంచ మార్పులకు అనుగుణంగా ఉన్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్‌లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డైటా సైన్స్ వంటి ఇంజనీరింగ్ సబ్జెక్టుల్లో డ్యూయల్ డిగ్రీ కోర్సులను ఏర్పాటుచేసింది. తాజాగా యూనివర్సిటీ ఆన్‌లైన్ సేవలను ప్రారంభించి విద్యార్థులు వర్సిటీకి రాకుండానే ఇంటివద్దకు సర్టిఫికెట్‌లు తెప్పించుకునే డోర్ డెలివరీ ఈ-సర్వీసెస్‌కు శ్రీకారం చుట్టింది. యూపిఎస్‌సి, సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ప్రారంభించి గ్రామీణ విద్యార్థులను సివిల్స్ వైపు నడిపించే మార్గాలను యూనివర్సిటీలో వేసింది.

**గ్లోబల్‌లీడర్లుగా ఎదగాలి**

ఏఎన్‌యు విద్యార్థులు అన్ని ప్రధాన భాషల్లో ప్రావీణ్యం సాధించి గ్లోబల్ లీడర్‌లుగా ఎదగాలని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆకాంక్షించారు. గ్లోబల్ స్థాయికి తగ్గట్లుగా వర్సిటీ విద్యను ఇందుకు లింగ్విస్టిక్స్, ట్రాన్స్‌లేషన్ స్టడీస్‌ను, కెనడియన్, ఆస్ట్రేలియన్, ఏషియన్, యూరోపియన్ భాషల కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఫారెన్ ప్రొఫెసర్‌లతో రెసిడెన్షియల్ టీచింగ్ ప్రోగ్రామ్, ఫోర్త్‌వరల్డ్ లిటరేచర్‌ను ప్రారంభించింది. ఇక్కడి వసతులు, మౌలిక సౌకర్యాలు, నిష్ణాతులైన అధ్యాపకుల సలహాలు అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు సహాయపడ తాయని పేర్కొన్నారు. వర్సిటీ సాధిస్తున్న ప్రగతికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నత అధికారుల సలహాలు, సూచనలు, సహకారం ఉందన్నారు.



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన టిడిపి నేత డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్

# సిఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన డాక్టర్ మిద్దే శాంతిరాముడు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో నంద్యాలకు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు ఆర్జీఎం విద్యాసంస్థలు, శాంతిరాం హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్‌లు చేరారు.సీఎం జగన్ క్యాంపు కార్యాలయంలో శాంతిరాముడు, శివరామ్‌లను ముఖ్యమంత్రి జగన్ తమ పార్టీ కండువా కప్పారు.వారిని పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు.నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి,వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి,నంద్యాల ఎంఎల్ఏ శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మీడియాతో డాక్టర్ మిద్దే శాంతిరాముడు,ఆయన కుమారుడు శివరామ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వేగవంతంగా నాలుగేళ్ళ వయస్సులో జరిగిన అభివృద్ధిని గమనిస్తే సీఎం జగన్ ఎంత పట్టుదలగల వ్యక్తినో అర్ధమవుతుందన్నారు.ఎన్నికల వాగ్దానాలను ఎన్నిక ప్రచారం వరకు పరిమితం చేసిన నాయకులను చూసామన్నారు.కానీ జగన్ మాదిరిగా 98శాతం వాగ్దానాలను పూర్తిచేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుం దన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముందుకు నడుస్తున్న మహానేత జగన్ అన్నారు.ఆయన అభివృద్ధి కాముకత, నిజాయితీ, చెప్పిన పనిచేసే నిబద్ధతను గమనించి వైకాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు.రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న సీఎం జగన్‌తో కలిసిముందుడగులు వేస్తామన్నారు.సీఎంజగన్ మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలుస్తారన్నారు.తాము ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించి పార్టీలో చేరలేదన్నారు.



# దురుద్దేశంతో అవాస్తవాలు ప్రచారం

## ముఖ్యమంత్రి జగన్ సంక్షేమసారథి: మంత్రి చెల్లుబోయిన

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిపక్షనాయకులు అనవసరంగా దురుద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్రసమాచార ప్రసారశాఖమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి పేదప్రజలకు దేవుడుగా, సత్సంకల్పంతో సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శనం చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులుతీర్చుకున్నారు. మంత్రి వెంట జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, వెనుకబడిన తరగతులు సంక్షేమసాధికార ఇన్‌ఛార్జి భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

# కపిలేశ్వరునికి పవిత్రోత్సవాలు ఆరంభం

**తిరుపతి,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలతీర్థంలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం పవిత్రోత్సవాలు ఆరంభమయ్యాయి. ఉదయం పంచమూర్తులు కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మవారు , విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్యస్వామి , చండికేశ్వరస్వామి వార్లకు పాలు, పెరుగు, తేనె, చందనం,కొబ్బరిజలంతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్రప్రతిష్ట చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, కంకణభట్టార్ ఉదయ్ కుమారగురుకుల్, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవి కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# గోవిందరాజ ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కవచాధివాసం

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం మొదలైన జ్యేష్టాభిషేకాలు(అభిధేయక అభిషేకాలు)లో తొలిరోజు ఉదయం కవచాధివాసం చేపట్టారు. ఆలయంలోని కల్యాణమండపంలో శ్రీదేవిభూదేవి గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఉదయం శతకలశస్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. పాలు, పెరుగు, తేనె,చందనం, పసుపు,కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం వేడుకగా జరిపించారు.అనంతరం కవచాలకు ప్రత్యేకపూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి తిరుచ్చిపై ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. కాగా నేడు రెండవరోజు కవచప్రతిష్ట జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఎఇఒ రవికుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహనరావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, ధనంజయులు,అర్చకులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా షోడశదిన కిష్కింధకాండ పారాయణదీక్ష ఆరంభం

**తిరుమల,జూన్ 30ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలోని వసంతమండపంలో 16రోజులు జరిగే షోడశదిన కిష్కింధకాండ పారాయణదీక్ష శుక్రవారం ఉదయం వేడుకగా ప్రారంభమైంది. సీతమ్మజాడను వెదుక్కుంటూ సుగ్రీవుని వద్దకు రాముడు వెళ్ళడం ఆంజనేయుని పరిచయం,రాముడు,సుగ్రీవుడు మైత్రికుదుర్చుకోవడం,వాలిని శిక్షిస్తానని శ్రీరాముడు అభయం ఇవ్వడం తది తర ఘట్టాలను ఈ సర్గల ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ఉదయం 8.30 గంటల నుంచి 10గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమం ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్షప్రసారమైంది. 'మారుతస్య సమోవేగే గరుడస్య సమోజవే' అనే శ్లోకంలో మొదటి అక్షరానికి సూచికగా మొదటి రోజు 1నుంచి 5వరకు సర్గలను పండితులు పారాయణం చేశారు. వసంతమండపంలో 16మంది నిష్ణాతులైన పండితులు శ్లోకాలను పారాయణం చేశారు. అదేవిధంగా ధర్మగిరి వేద విజ్ఞానపీఠంలో మరో 16మంది పండితులు హోమాలు, జపాలు, వేదపారాయణం చేశారు.





'అజరామరం మన అమరావతి' సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న చంద్రబాబు


# అమరావతే ఎప్పటికి చారిత్రక రాజధానిగా నిలిచిపోతుంది: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతే ఎప్పటికైనా చారిత్రక రాజధానిగా నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో రిటైర్డు డీఎస్పీ,ప్రముఖ రచయిత విజయకుమార్ బొప్పన సంకలనం చేసిన 'అజరామరం మన అమరావతి' పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల త్యాగాలకు ధీటుగా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక సర్వోత్తమమైన రాజధాని అమరావతిని ఎంపిక చేసుకుని, అసెంబ్లీ భవనాలను, హైకోర్టు భవనాలు,సచివాలయ భవనాలు, సీడ్‌యాక్సిస్ రోడ్డు దానికి అనుగుణంగా ఇతర రహదారులు నిర్మించుకుంటే ఇప్పుడు ఈ పెద్దమనిషి వచ్చి రాజధానిని ముక్కలు చేస్తానంటే, మనం నోరుమూసుకుని కూర్చోకూడదన్నారు. ఈ ముఖ్యమంత్రి రైతు లు, ప్రజలు ఊసురు తగిలి ఇంటికి పోయే సమయం వచ్చేసిందన్నారు. 'అజరా మరం మన అమరావతి' సంకలనకర్త విజయకుమార్ బొప్పన ఉత్తమ పోలీసు అధికారిగానేగాక, సామాజిక పరిస్థితులపై అవగాహన ఉన్నవారన్నారు.ఆయన రాజకీయాలకతీతంగా సామాజిక పరిస్థితులను గమనించి అమరావతి రాజధాని ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారన్నారు.

అమరావతి ప్రజాభ్యున్నతి అవస రమన్నారు.ఇది రాజకీయ కోణంలో చూడదగని మహానగరంగా అభివృద్ధి చెందాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ నాయకులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజ నేయులు, బి.శ్రీనివాస్, కలిమిశ్రీ,శాంతిశ్రీ, బిఎన్ ప్రసాద్, జి.నాగేశ్వర రావు, జిలాని, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ లబ్ధిచేకూర్చాల్సిన బాధ్యత అందరిదీ



## పార్టీశ్రేణులతో విజయసాయిరెడ్డి టెలీకాన్ఫరెన్స్

## పార్టీక్షేత్రస్థాయి నిర్మాణం, 'జగనన్న సురక్ష'పై దిశానిర్దేశం

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు అర్హత ఉండి ఏదైనా చిన్నచిన్న కారణాలతో ఆగిపోయిన వారికి లబ్ధిచేకూర్చాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, వి.విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పార్టీ క్షేత్రస్థాయి నిర్మాణం,జగనన్న సురక్ష కార్యక్రమాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని అన్నారు. జగన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జూలై 1 నుంచి మండల స్థాయి అధికారులు ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో పార్టీ నాయకులు క్రియాశీలకంగా ఉండటం, అలాగే ఈ శిబిరాల్లో పాల్గొనాలని అన్నారు.. అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి క్యాంపులో పార్టీకి కీలక నేతలు క్రియాశీలకంగా పాల్గొనేలా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు చూడాలని సూచించారు.

ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గ పరిధిలోని సచివాలయాల్లో నిర్వహించే శిబిరాల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రజలందరినీ ఈ శిబిరాలకు ఆహ్వానించి సురక్ష కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు.. ప్రధానంగా అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ కార్యక్రమంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జగనన్న సురక్ష క్యాంపు ప్రారంభానికి ముందు అసెంబ్లీ నియెజకవర్గ స్థాయిలో మీడియా సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా విలేకరుల సమావేశం నిర్వహించాలని వారికి సూచించారు. ధృవీకరించబడిన మూడో జాబితా గృహసారథులందరూ జగనన్న సురక్షలో చురుగ్గా పాల్గొనేలా ఎమ్మెల్యేలు, కోఆర్డినేటర్లు చూడాలన్నారు. సురక్ష క్యాంపెయినింగ్ సమయంలో పథకాలు లేదా పత్రాలకు సంబంధించి తనకుఎలాటి సమస్యలు లేవని పౌరులు పేర్కొంటే సిఎంతో వారు ప్రశంసలు పంచుకోవటానికి 'థాంక్యూ జగనన్న' అని టైప్ చేసి 90526 90526 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపించేలా చూడాలన్నారు.

**పార్టీ కమిటీల ప్రతిపాదనలను జూలై 3లోగా పంపండి:**

అనుబంధ విభాగాల పటిష్టతతోనే పార్టీ బలోపేతం చేసుకోగలమని విజయసాయిరెడ్డి అన్నారు. వైకాపా అనుబంధ విభాగ కమిటీల ప్రతిపాదనలను జూలై 3వ తేదీలోగా తప్పనిసరిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమర్పించాలని టెలీకాన్ఫరెన్స్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 18జిల్లాలనుంచి కమిటీల జాబితాలను కేంద్ర కార్యాలయానికి సమర్పించారని, మిగిలిన 8 జిల్లాల కమిటీల జాబితాలను సమర్పించాలని కోరారు. అలాగేపార్టీ (నగర కార్పొరేషన్) కమిటీలకు సంబంధించిన ప్రతిపాదనలను కూడ త్వరగా పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం. 178/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 26.06.2023
కృష్ణా జిల్లా, విజయవాడ డివిజన్‌లో 1 పనిని చేపట్టుటకు అంచనా విలువ : రూ.12.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్స్ లభ్యత: 28.06.2023 ఉ.10.30గం. నుండి 04.07.2023 మ.3గం. వరకు. వివరాలను ఇ-మార్కెట్ www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స (ప్రా) విభాగము, విజయవాడ.
DIPR.No. 10002/CL/Advt/1/1/2022-23 తేదీ: 30.06.2023

వార్త

తక్కువగా మాట్లాడటమే ఎక్కువగా తెలిసిందనడానికి ఆధారం.

-సత్యసాయి బాబా

# మద్యనిషేధం ఎన్నికల నినాదమేనా?

కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడోకవి. రాజకీయాలకు అతీతంగా మహాత్మాగాంధీని అందరూ గౌరవించేవారే, ఆదరించేవారే, ఆరాధించేవారే. ఆయన జయంతులు, వర్ధంతులు క్రమం తప్పకుండా చేసుకుంటూనే ఉన్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను పదేపదే వల్లిస్తూనే ఉంటారు నేతలు. కానీ మహాత్ముడు జాతికి ఇచ్చిన అమృత సందేశం మద్యనిషేధాన్ని మాత్రం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఆదాయం ఆశలో పడి మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. మద్యనిషేధం అనేది అధికార పార్టీలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ఒక నినాదంగా ఉపయోగించుకుంటున్నారు. ఇలా మద్యనిషేధంపై ప్రజలను కూడగట్టి ఉద్యమం చేసిన వారు కూడా అధికారంలోకిరాగానే ఏరుదాటాక తెడ్డుతగలేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. మద్యం అనేది ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయాల్లో ఒకటిగా మారిపోయింది. ఈ పరిస్థితుల్లో సంపూర్ణ మద్యనిషేధం విధించడం అనేది సాధ్యం కాదనేది ఆర్థిక నిపుణుల వాదన. అది నిజమే కావొచ్చు. ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని, ప్రాణాలను పణంగాపెట్టడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. మద్యంవల్ల జరుగుతున్న కష్టనష్టాలను పరిశీలిస్తే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను మనసుపెట్టిచూస్తే ఎంతటి హృదయ విదారక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారో తెలుస్తుంది. దేశంలో అధికశాతం నేరాలు ఈ మద్యంమత్తులోనే జరుగుతున్నాయి. మానవ సంబంధాలు, మమతానురాగాలను కూడా మద్యం తుంచి వేస్తున్నది. తాగుడుకు బానిలైన వారు ఆ మత్తులో ఎంతటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారో పరిశీలిస్తే ఆవేదన కాదు ఆందోళన కలుగుతుంది. తాగినమత్తులో మొన్న కన్నతండ్రే రెండేళ్ల కుమారుడిని నేలకేసి కొట్టిచంపాడు. తాగుడుకు డబ్బులివ్వలేదని కట్టుకున్న ఇల్లాలినే మట్టుపెట్టాడు ఒక కిరాతకుడు. ఒకటి, రెండుకాదు. దేశవ్యాప్తంగా ఎన్నో నేరాలకు మద్యం మత్తే కారణమవుతున్నది. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కూడా నిందితులు మద్యంమత్తులో ఉన్నవారే. ఇక ప్రమాదాలకు అంతేలేకుండాపోతున్నది. ఎనభైశాతంపైగా ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయనేది కాదనలేని వాస్తవం. రోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. యేటా పదిహేను, ఇరవై వేల మందికిపైగా ప్రమాదాల్లో మరణిస్తున్నారు. ఇలా క్షతగాత్రులైనవారిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారమై మంచానికి పరిమితమై జీవచ్ఛవంలా జీవనం సాగిస్తున్నారు. ఇక ఆసంగతి అలా ఉంచితే మద్యంవల్ల మామూలు వ్యాధులే కాదు. ఊపిరితిత్తులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులతో లక్షలాది మంది అల్లాడుతున్నారు. మరెందరో అసువులు బాస్తున్నారు. మద్యం అనేది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. మద్యానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే మద్యానికి బానిసలై అనారోగ్యం పాలై కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంలో ఆనాడే దీన్ని విజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారు చేసే వారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటే ప్రజల్లో ఒక హేయ భావం కల్పించారు. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు కొంతమేరకు విజయం సాధించారు. తాగుబోతు యువకులకు పెళ్లిళ్లుకావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలి పెట్టక తప్పదనే పరిస్థితులు దాదాపు నెలకొన్నాయనే చెప్పొచ్చు. కానీ 1960లో రాజకీయ జోక్యం పెరగడంతో మద్యం తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆదాయం కోల్పోతుందని కొత్త వాదన లేవదీశారు. అనేక తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తి పలికారు. ఆ తర్వాత కాలక్రమేణ ఎన్నో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూ మద్యనిషేధం ఎన్నికల నినాదంగా మారిపోయింది. ఎన్నికల ముందు సంపూర్ణ మద్య నిషేధమనో, లేక దశలవారీగా మద్యాన్ని పారద్రోలుతామని హామీలిస్తూ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆ హామీలను విస్మరిస్తున్నారు. సారాను నిషేధించి మద్యం అమ్మకాలకు తెరలేపారు. ఒకదశలో సారాను అడ్డుకోవడం కష్టతరం కావడంతో దాన్ని నియంత్రించేందుకు చీప్ లిక్కర్ ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది, వ్యాపారులకు ఆదాయాన్ని పెంచేది ఈ చీప్ లిక్కరే. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. మద్యంతో చితికిపోతున్న లక్షలాది కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోవాలి.

చేతిలో పెద్దకర్ర ఉంచుకో, కాని మృదువుగా మాట్లాడు. అలా చేసినప్పుడు ఎంతదూరమైన వెళ్లగలవు.



జాన్ రస్కిన్

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించే వారే మంచి మిత్రులు.



హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు

### కొత్త వారికి అవకాశం ఇవ్వాలి

ఇటీవల కాలంలో కొంత మంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామె గెలిచి దేశాన్ని , రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం. ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు. శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్ని స్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు. ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్ర్యపోరాటం నడిపి మన వాళ్ల ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరుపోతుంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే. రాజకీయ నాయకులు ఆలోచించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### పెట్రోల్ బంకుల మోసాలు

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసం చేస్తున్నాయి. పెట్రోల్‌లో నాఫ్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్లను అమర్చడం, పొడవైన పైపులద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులో ఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటి చర్యలతో వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలా చేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతినడమేకాక వాహనదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులనుకూడా కలిగిఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైనపర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవులవలెే ముఖ్యమైనదిగా పరిగణించాలి. వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈ భూమిపై ఉన్న ప్రతి జీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### విస్తరిస్తున్న వ్యాధులు

సికిల్ సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. సదరు వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్‌సెల్ డిసీజ్‌పై ప్రపంచ దేశాలన్నీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను ఆదేశించింది. అయినా మన దేశంలో నియంత్రణా చర్యలుశూన్యం. సికిల్‌సెల్ అనీమియా అనే జన్యుపరమైన వ్యాధిని కలిగిన వారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018లో కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్త్‌భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023నాటికి కూడా చేరుకోలేదు. రక్తాన్ని ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధులను నివారించడానికి కేంద్ర కుటుంబఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు అమలునురాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### పెండింగ్ డిఎలను ప్రకటించాలి

తెలంగాణ రాష్ట్రంలో జులై 2021 నుంచి చెల్లించాల్సిన ఒక విడత కరవు భత్యం 2.73 శాతాన్ని ఈ ఏడాది జనవరిలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదే చివరిసారిగా మంజూరు చేసిన కరవు భత్యం. కానీ ప్రభుత్వం జనవరి 2022లో 2.73శాతం, జులై2022లో 3.64శాతం, జనవరి 2,023లో 3.64 శాతంతో మొత్తం 10.01 శాతం డిఎను మంజూరు చేయాల్సి ఉండగా, పెండింగులో పెట్టారు. కేంద్రం మంజూరు చేసి నెలలు గడుస్తున్నా మూడు డిఏలు పెండింగ్‌లో పెట్టడం వల్ల ఉద్యోగవర్గాలు తీవ్రఆవేదనలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఎ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు, రవాణాఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగాచెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పుల పాలైఅవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు. పెరిగిన ధరలు కూడా ఇబ్బంది పెడుతున్నాయి.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హైకోర్టు తీర్పుతోనైనా కనువిప్పు కలగాలి!

***భారతదేశంలో పనిచేసే సివిల్ సర్వీసు ఉద్యోగులకు విధిగా రెండు భారతీయ భాషలను మూడేళ్ల కాలవ్యవధిలో నేర్చుకోవాలని నిబంధనలు విధించింది. ఆ నిబంధనల మేరకు బ్రౌన్ తెలుగు నేర్చుకోవడమేకాదు నిఘంటువును కూడా తయారు చేసి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. తాజాగా తెలంగాణ హైకోర్టు తెలుగులో వెలువరించిన తీర్పు తర్వాత అయినా పాలకులకు కనువిప్పు కలగాలి. ఆంగ్లమే కాదు మరోభాష నేర్చుకోవడంలో తప్పులేదు కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు కృషి జరగాలి. అంతేకాని సదస్సులు, ప్రపంచ మహాసభలంటూ కాలం వెళ్లబుచ్చితే చరిత్ర క్షమించదు.***

**దామెర్ల సాయిబాబ**

కుమారుని గుణం పెళ్లి తర్వాత, భర్త గుణం భార్య అనారోగ్యంలో, భార్యగుణం భర్త పేదరికంలో, పిల్లల గుణం వృద్ధాప్యంలో, అలాగే రాజకీయ నాయకుల గుణం అధికారంలో తెలుస్తుందంటారు. తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపుచించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగురాష్ట్రాల్లోనే తెలుగు భాషకు, జరిగిన, జరుగుతున్న అన్యాయం, అందువల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్న నేతలు మరొకపక్క తెలుగుభాష నిరాధరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. మొన్న ఆ మధ్య ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తెలుగుభాషకు గుర్తింపు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. తెలుగువారిని బెంగాల్‌లో భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ముఖ్యమంత్రి మమతాబెనర్జీ 2020లోనే ప్రకటించారు. ఇలా ప్రకటించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలున్నా తెలుగుభాషకు బెంగాల్‌లో గుర్తింపు ఇవ్వడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. తాజాగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మొట్టమొదటిసారిగా తెలుగు లోనే తీర్పు వెలువరించి చరిత్ర సృష్టించింది. తల్లి ఆస్తిలో వాటాకు సంబంధించి దాఖలైన అప్పీలుపై న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ నగేష్‌లతో కూడిన ధర్మాసనం నలభై నాలుగు పేజీల తీర్పును తెలుగులో వెలువరించింది. స్థానిక భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు తర్జుమా చేయిస్తున్నది. ఇప్పుడు తెలంగాణ హైకోర్టు తెలుగులో తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ పరిణామం. ఈ యేడాది ఫిబ్రవరిలో కేరళ హైకోర్టు దేశంలోనే మొదటిసారిగా స్థానిక భాష అయిన మలయాళంలో తీర్పు వెలువరించింది. తెలుగు రాష్ట్రాల్లో కింది కోర్టుల్లో ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో తప్ప తెలుగులో తీర్పు వెలువరించిన దాఖలాలు లేవు. కక్షిదారులు ప్రజల సౌలభ్యం కోసం తెలుగులో తీర్పును వెలువరించామని, తీర్పు చివరిలో ధర్మాసనం వ్యక్తం చేసింది. ఏదిఏమైనా తీర్పు తెలుగులో వెలువడడంపై భాషాభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా పాలకులు వ్యవహరిస్తున్న తీరుతో తెలుగుభాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాలి. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలి మాట్లాడుతుండగా 2011 నాటికి 8.30 శాతానికి చేరి దేశంలోనే రెండోస్థానాన్ని సుస్థిరం చేసుకున్నది. అప్పట్లో 7.19శాతం ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడోస్థానంలో ఉండేది. 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి తగ్గిపోవడంతో నాలుగోస్థానానికి చేరుకొన్నది. 2001లో 6.99 శాతంతో మరాఠీభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగి మూడోస్థానానికి ఎగబాకింది. ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు తగ్గుతున్నదేమోననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లు అయిన తెలుగురాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రంఅమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులిడవచ్చు. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్య భాషలను ద్వేషించమని చెప్పడం లేదు. మాతృభాషగా విశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్నది ఇదే. మమ్మీడాడీ చదువులు ప్రారంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తంచేసే పరిజ్ఞానంలేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి.

**ఒక్క మాట**

తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలను విధించారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా తెలుగుకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. అలాని ఏమీచేయడం లేదని చెప్పడం లేదు. తెలుగుభాషా భివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే ఉన్నారు. సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇక్కట్లకు గురవుతున్నారో పరిశీలిస్తే అర్థం అవుతుంది. అటు అభివృద్ధివైపు, ఇటు శాంతిభద్రతలపైన ప్రభావం పడుతున్నదంటే ఆశ్చర్యం కలగకతప్పదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు అకాడమీ చేసిన సర్వేలోవిస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. ఉమ్మడిరాష్ట్రంలో జరిగే ప్రతి వంద హత్యానేరాల్లో అప్పట్లో కేవలం ఏడెనిమిది శాతంకేసుల్లో శిక్షలుపడేవి. మిగిలిన తొంభై శాతానికిపైగా కేసుల్లో నేరస్తులు శిక్షలనుంచి తప్పించుకుంటున్నారు. అందుకు ప్రధాన కారణం అభియోగపత్రం (చార్జ్‌షీట్). దాన్ని పకడ్బందీగా దాఖలు చేయకపోవడమే కారణమనేది వెలుగుచూసింది. ఆ చార్జ్‌షీట్‌లో జరుగు తున్న పొరపాట్లకు కారణాల గూర్చి ఆంధ్రప్రదేశ్ పోలీసుఅకాడమీ అప్పట్లో సర్వే జరిపింది. దాదాపు నాలుగువేల ఐదువందలకు పైగా కిందిస్థాయి పోలీసు ఉద్యోగుల ను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది. రాష్ట్రంలో అప్పట్లో యేటా లక్షాయాభైవేల ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నాయి. ఆంగ్లభాష అంతగారాని టైపిస్టులతో ఈ అభియోగపత్రాలు తయారు చేయించేవారు. దీంతో కక్షిదారులు చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా చెప్పలేకపోయేవారు. బాధితులు చెప్తున్న విషయాలను ఆంగ్లంలోకి తర్జుమాచేయడంలో ముఖ్యాంశాలను ప్రస్తావించలేకపోతున్నారు. బాధితులు కూడా చాలావరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడక తప్పలేదు. ఇక దర్యాప్తుచేస్తున్న పోలీసు అధికారులు ఆధారపడుతున్న టైపిస్టులు కూడా హత్యకేసులకు ఒక నమూనా, అత్యాచారాలకుమరొక నమూనా, దొంగతనాలకు, దోపిడీలకు ఇంకోనమూనా ఇలా ఒక్కోతరహా నేరాలకు ఒక్కోనమూనా తయారు చేసుకొని కేసులు వచ్చినప్పుడు పేర్లుమార్చి మరికొన్ని మార్పులతో చార్జ్‌షీట్ తయారు చేసేవారే తప్పకేసులకు సంబంధించిన అన్నివాస్తవాలను పొందుపర్చలేకపోతున్నారు. కోర్టుముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాఉండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. ఫలితంగా ఎన్నోకేసులు వీగిపోతున్నాయి. ఇప్పుడు కంప్యూటర్లు రావడంతో మరింత సులువైంది. ఇదిఒక్క పోలీసుశాఖకు సంబంధించిన ఉదాహరణమాత్రమే. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఇలాంటి వైఫల్యాలు కోకొల్లలు. ఇక నిత్యంప్రజలతో కలిసిమెలిసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సి న జిల్లాకలెక్టర్లు, జిల్లాపోలీసు సూపరింటెండెంట్‌లాంటి కీలకపోస్టుల్లో తెలుగురాని వారితో భర్తీచేయడంకూడా కొత్త ఇబ్బందులు తెచ్చిపెడుతున్నది. ఫిర్యాదుదారులకు ఆంగ్లంరాదు. వారు తమ బాధను ఎలా వ్యక్తంచేస్తారు? తెలుగురాని అధికారులకు ఏం అర్థమవుతుంది? ఎలా పరిష్కరిస్తారు? అందుకే స్థానిక భాషకొంత వరకైనా వచ్చి ఉండాలనే నిబంధనను ఎంతో ఆలోచించి చట్టంలో రూపొందించారు. 1816 ఆగస్టు నాలుగున చార్లెస్‌ఫిలిప్ బ్రౌన్ మద్రాసులో అడుగిడినప్పుడు తెలుగుభాష అంటూ ఒకటి ఉందని ఆయనకు తెలియదు. స్థానిక సమస్యలు తెలుసుకొని వారితో మమేకం కావాలనుకుంటే వారిభాష నేర్చుకుంటేతప్ప అదిసాధ్యంకాదని ఆనాటి బ్రిటిష్‌ప్రభుత్వం గుర్తించింది. అందుకే భారతదేశంలో పనిచేసే సివిల్ సర్వీసు ఉద్యోగులకు విధిగా రెండు భారతీయ భాషలను మూడేళ్ల కాలవ్యవధిలో నేర్చుకోవాలని నిబంధనలు విధించింది. ఆ నిబంధనల మేరకుబ్రౌన్ తెలుగు నేర్చుకోవడమే కాదు నిఘంటువును కూడా తయారుచేసి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. తాజాగా తెలంగాణ హైకోర్టుతెలుగులో వెలువరించిన తీర్పుతర్వాత అయినా పాలకులకు కనువిప్పు కలగాలి. ఆంగ్లమేకాదు మరోభాష నేర్చుకోవడంలో తప్పులేదు కానీ తెలుగుకు అన్యాయం జరగకూడదు. త్రికరణశుద్ధిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలుకు కృషిజరగాలి. అంతే కాని సదస్సులు, ప్రపంచ మహాసభలంటూ కాలంవెళ్లబుచ్చితే చరిత్ర క్షమించదు.●

# కులాలవారీగా భూ కేటాయింపులెందుకు?

**పూసాల సత్యనారాయణ**

శ్రీ ఈ రోజుల్లో కులాలను బట్టి ఆర్థిక పరిస్థితిని అంచనా వేయలేం. ఆ రోజులకు కాలం చెల్లిపోయింది. అక్షరాస్యత పెరిగింది. ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయి. కులాల్లో చిచ్చుపెట్టే కులగణ విభజన ఎందుకు? మతాలలో నిప్పు రగిలించే దేవుని ప్రార్థనామందిరాలు, దేవాలయాలెందుకు? మనిషిలో మానవత్వం చూడాలి. కులమతాలు కాదు. సమాజంలో మానవీయ విలువలు చిగురించాలి. అప్పుడే సమసమాజస్థాపన అవుతుంది. అంబేద్కర్ ఆశయాలు, బుద్ధుడి బోధనలు, జ్యోతిరావు ఫూలే కన్న కలలు సఫలీకృతం అవుతాయి. మతాల కులాల ఆధారంగా రాజకీయాలు చేసి అధికార పగ్గాలు తమ చేతిలోకి తీసుకున్నప్పటికిని అవి కూలిపోయే పేకమేడలే అని గ్రహించాలి. కులాలవారీగా భూ కేటాయింపులు చేసిన ప్రభుత్వ వైఖరిని హైకోర్టు తప్పుపట్టడం విశేషం. కమ్మ, వెలమ, సంఘాలకు భూముల కేటాయించడంపై హైకోర్టు స్టే ఇచ్చింది. అంతేకాకుండా ఈ కేటాయింపులను కబ్జాగా పేర్కొనడం గమనించదగ్గ విషయం. అణగారిన వర్గాలకు భూములు కేటాయిస్తే ఎవరు కాదనలేరు కాని బలమైన కుల సంఘాలకు కేటాయింపులెందుకని హైకోర్టు ప్రశ్నించడం తెలంగాణ ప్రభుత్వ ఆగడాలకు కళ్లెం వేసినట్లే మరి. ఇంతకుముందు కేటాయించిన భూముల్లో కూడా ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ధర్మాసనం స్పష్టంచేసి మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇది ప్రభుత్వానికి చెంప దెబ్బ. చరిత్రాత్మకమైన నిర్ణయం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేది న్యాయవ్యవస్థ మాత్రమే. దళిత బంధు కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా ఏకంగా పది లక్షలు నగదు వారి బ్యాంకు ఖాతాల్లోకిపోవడం సమంజసమే అయినా ధనవంతులను మరింత ధనవంతులుగా చేస్తుందేమో అన్న సందేహానికి చోటు ఇస్తుంది. ఒక్కసారి ప్రభుత్వం దృష్టి పెట్టి పునరాలోచించాలి. ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ గ్రీన్‌సిటీ అవార్డు దక్కించుకున్నది. భవన నిర్మాణ డిజైన్‌లో అత్యున్నత ప్రమాణాలు పాటించి బ్రిటన్‌కు చెందిన గ్రీన్ ఆపిల్ సంస్థ అవార్డుకు అర్హత సంపాదించింది. ఇంతటి ఘనత పొందిన తెలంగాణ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల హృదయాల్లో శాశ్వత ముద్ర వేయాలి అంటే పాలకులు శాస్త్రీయ దృక్పథంతో పరిపాలన సాగించాలి. వైజ్ఞానిక పరిశోధనలకు నిధులు మంజూరు చేసి శాస్త్రవేత్తలను వెన్నుతట్టి ప్రోత్సహించాలి. అమెరికా, చైనా దేశాలకు దీటుగా అన్ని కోణాల్లో అభివృద్ధి చెందాలి. సంస్కృతి, సంప్రదాయాల పేరిట పండుగ పబ్బాల వేడుకలకు ప్రజాధనం కోట్లు కుమ్మరించి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి మూఢనమ్మకాలను పెంచి పోషించుతుందని ఆర్థికసంక్షోభం సృష్టించుకుని మానవతావాదులు వాపోతున్నారు. ఈ విషయం సులభంగా కొట్టి పారేయలేం. వైజ్ఞానిక స్పృహతో విద్యాధికులు మేధావులు తార్కిక దృష్టితో ఆలోచించి వాస్తవం తెలుసుకొని అంధకారం నుండి బయట పడాలి. మేధస్సును పూర్తి స్థాయిలో ఉపయోగించాలి. కాని గుడ్డిగా దేనిని నమ్మవద్దు. మతం మన కంటి మసక కావొద్దు. మారణహోమం సృష్టించి మానవీయ విలువలు నాశనం చేయవద్దు. అక్షరాస్యత ఉన్నవారు నిజాయితీగల సమర్థులైన నాయకుడికే ఓటు వేయాలి. నోటుకు మాత్రం అమ్ముడుపోవద్దు లేకుంటే గొర్రెల మందకు తోడేలు కావాలి అన్నట్లే పాలకులు ఉంటారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కులమతాల ప్రాతిపదికన కాకుండా ఆర్థిక స్థితిగతులను ఆధారంగా విధి విధానాలు తయారుచేయాలి. అక్షరాస్యత పెంచి ఉద్యోగావకాశాలు కల్పించి వారి కాళ్లపై వాళ్లే నిలబడేలా చేయాలి. కాని కూర్చోబెట్టి డబ్బులు ఇవ్వడం అనేది వారి సోమరిపోతు తనాన్ని పెంచి పోషించినట్లే అవుతుంది. ఇది నిర్మాణాత్మకమైన సంక్షేమ పథకం కానేకాదు ఘంటాపథంగా చెప్పవచ్చు. ఇది పాలకులు గమనించాలి. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం ప్రజల వద్ద నుండి వసూలు చేసినప్పుడు అది ప్రజల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలి. అది అందరికీ చెందాలి. పాలకులు వారి సొంత జేబు నుండి ఖర్చుపెట్టడం లేదుకదా! ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గమనించి కులాలమతాల వారీగా సంక్షేమ పథకాలు చేపట్టరాదు. ఓట్ల కొరకు తాయిలాలు ప్రకటించి బేష్ అనిపించుకుంటే అది రాజకీయమే అవుతుంది. ●

# ప్రభుత్వ వైద్యం మెరుగుపడేదెప్పుడు?

**డి.జె.మోహనరావు**

వైద్యో నారాయణ ఈ ఒక్కమాట చాలు వైద్యుని గొప్పతనం గురించి చెప్పడానికి. కార్ల్ జంగ్ చెప్పినట్లు మందులు రోగాలను నయం చేస్తాయి. కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేస్తారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన వైద్యులెందరినో అందించిన గడ్డ మనదేశం. దేశాన్ని రక్షించేవారు సైనికులైతే దేహాన్ని రక్షించేవారు వైద్యులు. వారి వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని, వారికి ఎన్ని బాధలు ఉన్నా బయటకు మాత్రం నవ్వుతూ రోగుల బాధలు విని వారి జబ్బుల నుండి ఉపశమనం కలిగించే వారు వైద్యులు. వారి ప్రాణాలను పణంగాపెట్టి వైద్యం చేస్తారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ కొవిడ్‌లో రోగి రక్తసంబంధీకులు కూడా దరిచేరని పరిస్థితుల్లో ప్రాణాలను పణంగాపెట్టి కొన్ని లక్షల మంది జీవితాలను కాపాడారు. ఈ క్రమంలో చాలా మంది వైద్యులు అసువులు బాశారు. ఇటువంటి వైద్యులను గౌరవించి కృతజ్ఞతను తెలిపే రోజే జాతీయ వైద్యుల దినోత్సవం. దీనిని 1991 నుండి ప్రతి సంవత్సరం జులై 1వ తేదీనాడు జరుపుకుంటారు. దీనికి కారణం ప్రసిద్ధ వైద్యుడు బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్‌చంద్రరాయ్ జన్మదినం జులై 1. ఆయన మరణం కూడా జులై కావడం గమనార్హం. 1882లో పాట్నాలో జులై 1న జన్మించారు. కోల్‌కతాలో వైద్యవిద్యను అభ్యసించి ఉన్నత చదువుల కోసం ఇంగ్లాండ్ వెళ్లారు. మనదేశం వచ్చిన తర్వాత వైద్యవృత్తిని చేపట్టారు. స్వాతంత్ర్యపోరాట సమయంలో గాంధీకి వ్యక్తిగత వైద్యుడిగా ఈయనే ఉన్నారు. మంచి వైద్యునిగా లాభాపేక్ష లేకుండా వైద్యాన్ని అందించారు. చిత్తరంజన్ కేన్సర్ ఆస్పత్రి, కమలానెహ్రూ మెమోరియల్ ఆసుపత్రి, జాదవ్‌పూర్‌లో టి.బి ఆస్పత్రి, అలాగే 1926లో మహిళలు, పిల్లల కోసం చిత్తరంజన్ సేవాసదన్ నెలకొల్పడంలో కీలకపాత్ర వహించారు. ఈయన సేవలకిగాను దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో గౌరవింపబడ్డారు. మానవ అభివృద్ధి సూచిక 2021-22 నివేదిక ప్రకారం 191 దేశాలలో 132వ స్థానంలో ఉంది. 2022 ఆర్థిక సర్వేలో ఆరోగ్య సంరక్షణపై భారతదేశ ప్రభుత్వ వ్యయం 2020-21లో 1.8శాతం, 2019-20లో 1.3 శాతం నుండి 2021-22లో జిడిపిలో 2.1 శాతంగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా, మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. వీళ్లలో 5.65 లక్షల ఆయుష్ వైద్యులు, 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారని జాతీయ వైద్య కమిషన్ నివేదించారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉన్నారని



తెలిపింది. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో 2019-21 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ ప్రకారం 15-49 సంవత్సరాల వయస్సు స్త్రీలలో 6.4 శాతం, పురుషులు 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు. దేశంలో కేన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6 లక్షల నుంచి 2025 నాటికి 15.7లక్షలకు పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045 నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మనదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9 మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశం. ఇంకా అదనంగా రక్తపోటు, అవయవాల జబ్బులు, మొదలైనవి అదనం. వీటికి కారణం క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, జంక్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వ్యాయామం లేకపోవడం, రాత్రులు ఆలస్యంగా నిద్రపోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేయడం వంటివి ఉన్నాయి. ముఖ్యంగా యువతలో నిత్యంపొగాకు, మద్యం సేవించే వారి సంఖ్యపెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతాయి. అంతేకాక వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశంఉంది. ఇంకా నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య కారణంగా గాలికాలుష్యం వలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యం వలన, శుద్ధి చేయని నీరు తాగడం వలన పొట్టకు సంబంధించిన వ్యాధులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంభించింది. కేరళలోని తిరువనంతపురంలో జరుగుతున్న జి-20 ఆరోగ్య రంగంపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ మొదటి సమావేశంలో అనేక విధాలుగా ప్రపంచ దేశాలు ఒకదానితో ఒకటి కలిసి పనిచేస్తున్న సమయంలో ఆరోగ్యసంక్షోభం ఏర్పడితే ఆర్థిక సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎదుర్కోవడానికి అనుసరించాల్సి న విధానం తప్పనిసరిగా ఆరోగ్య విధానంలో అంతర్భాగంగా ఉండాల్సి న అవసరం ఉంది అని, ఇంకా ఏదైనా ఆరోగ్యసంక్షోభం ఎదురైనప్పుడు సమష్టిగా, మనల్నిమనం కాపాడుకునేందుకు సిద్ధంగా ఉండాలి అని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సహాయ మంత్రి అన్నారు. ●

## బస్సుయాత్ర పూర్తి స్థాయిలో విజయవంతం

**నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త :** బస్సుయాత్ర పూర్తి స్థాయిలో విజయవంతమైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కొట్టా కిరణ్, రఫీ తదితరులతో కలిసి జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడారు. టిడిపి చేసిన అభివృద్ధిని సెల్ఫీ రూపంలో చూపిస్తే వైకాపా నాయకులు భయపడుతున్నారని తెలిపారు. ఎడ్యుకేషనల్ హబ్‌గా ఉన్న నరసరావుపేటను మాదక ద్రవ్యాల కేంద్రంగా మార్చారని విమర్శించారు. లబ్దిదారులు కానటువంటివారికి టిడ్కో ఇళ్ళు ఇస్తున్నారని విమర్శించారు. పురపాలక సంఘం నిధులు దారి మల్లుతున్నాయని తెలిపారు. నియోజకవర్గానికి వారు చేసింది ఏమిటో చెప్పాలన్నారు. అదే విధంగా ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో అక్రమ బిల్లులు మార్చారని ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారులు గుర్తించారని తెలిపారు. అదే విధంగా టిడిపి హయాంలో రూ.35 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. బస్సుయాత్ర అధికారపార్టీ ఓటమికి నాంది పలికిందని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు విమర్శించారు.

# విజయవాడ వార్త

## డయల్ యువర్ పోలీస్ కమీషనర్...కు 8 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, జూన్ 30, ప్రభాతవార్త**

ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా శుక్రవారం ప్రజల నుండి 8 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, స్థలం తగాదాలకు సంబంధించినవి ఉన్నాయి. ఆయా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని సిపి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



# క్యాన్సర్ రోగులకు ఆధునిక వైద్యసేవలు

- 8.23 లక్షల మంది రోగులకు దాదాపు రూ.1706 కోట్ల ఖర్చుతో వైద్యచికిత్సలు

-నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ (ఎన్‌సిజీ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటి వార్షిక సమావేశంలో మంత్రి రజనీ

- 2030 నాటికి పభుత్వ వైద్యశాలల్లో క్యాన్సర్‌సహా అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యం అందించాలనేదే సిఎం జగన్ లక్ష్యం





శుక్రవారం గుంటూరులోని నాట్కో క్యాన్సర్ కేర్ సెంటర్‌లో ఎన్‌సీజీ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటివార్షిక సమావేశానికి జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి రజని

**గుంటూరు, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో క్యాన్సర్ రోగులు ప్రతి ఒక్కరికీ నాణ్యమైన అత్యాధునిక వైద్య చికిత్సలు పూర్తి ఉచితంగా అందించిన వారిలో భరోసాను, ధైర్యాన్ని కల్పించే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యాశాఖ మంత్రి విడదల రజనీ అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ కేర్ సెంటర్‌లో నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ (ఎన్‌సిజీ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ మొదటి వార్షికం సందర్భంగా రెండురోజులపాటు జరిగే సమావేశాలను శుక్రవారంమంత్రి రజనీ, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సిఇఒ ఎంఎన్ హరేంద్రప్రసాద్, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, వైద్యవిద్యా డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎల్‌వీ నరసింహా, హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంతి శెట్టితో కలిసి ప్రారంభించారు. సమావేశంలో మంత్రి రజనీ మాట్లాడుతూ, ఎన్‌సిజీ చాప్టర్‌ప్రారంభించిన ఏడాది పూర్తిఅయ్యిందని, దీని ద్వారా ఏడాది కాలంగా క్యాన్సర్ రోగులకు ఎంతో విలువైన సేవలు అందించామన్నారు. మారుతున్న జీవనశైలి నేపథ్యంలో దురదృష్టవశాత్తూ రోజురోజుకీ క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతోందని , భవిష్యత్తులో మానవాళికి క్యాన్సర్ రోగం పెనుసవాలుగా మారనున్నదని అన్నారు. అత్యంత ఖర్చుతో కూడుకున్న క్యాన్సర్ వైద్యాన్ని ప్రజలకు పూర్తి ఉచితంగా అందించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

- వివరాలు మెయిన్‌లో -

## 'జగనన్న సురక్ష' శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

**మచిలీపట్నం, జూన్ 30, ప్రభాత వార్త :** జూలై 1వ తేదీన ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి జిల్లాలోని 38 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు ప్రారంభం కానున్నాయని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ కూడా ప్రభుత్వ పథకం లబ్ది పొందకుండా మిగిలిపోకూడదనే ఉద్ధేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని మొదలుపెడుతున్నట్లు ఆయన వెల్లడించారు. కొన్ని ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ పథకం లబ్ది పొందని ప్రజలు ఈ శిబిరాన్ని ఉపయోగించుకుని, వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి మండలం లేదా మున్సిపల్ అధికారిని కలిసి వారు జారీ చేసిన పత్రాలను లేదా సంబంధిత ఎండార్స్‌మెంట్‌లను తీసుకోవాలని, ఏదైనా ఇతర ఫిర్యాదుల కోసం జగనన్నకు చెబుదాం.. అనే డెస్క్‌ను సంప్రదించవచ్చని వివరించారు. మండల, మున్సిపల్ స్థాయి అధికారులు కలిసి పౌరులు శిబిరానికి రాక మునుపే అన్ని పత్రాలు అభ్యర్ధనలను అర్హత మేరకు ఆమోదించాలని, ఏ పౌరుడైన తన పేరు ఇది వరకే ముందస్తు కార్యక్రమంలో నమోదు చేసుకోకపోతే వారి అభ్యర్ధనలను కూడా ఆ రోజే తీసుకుని తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మండల లేదా మున్సిపల్ బృందం ద్వారా ఆమోదింపబడిన ధ్రువపత్రాలు అదేరోజు పౌరులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన ఈ కార్యక్రమంలో భాగంగా పేర్కొన్నారు.



## 'ప్యాకింగ్ మంచినీటి ప్రచారం'

**విజయవాడ, జూన్ 30, ప్రభాతవార్త :**

ఉత్తమమైంది ఎన్నుకుని ఎక్కువ కాకుండా బాధ్యతాయుతంగా తాగడం గురించి రాయల్ చాలెంజ్ ప్రచారం ప్రారంభించింది. సామాజిక నిమగ్నతతో హానికర వాడకాన్ని తగ్గించడానికి సరైన ఆలోచన ధోరణితో త్రాగడంపై వాహనం నడపడం మీద అవగాహనతో ఉండమని డియాగో ఇండియా వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ అండ్ పోర్ట్‌పోలియో హెడ్ రుచిరా జైట్లీ పేర్కొన్నారు.


## అర్హులందరికీ లబ్ధిచేకూర్చాల్సి బాధ్యత అందరిదీ

**పార్టీశ్రేణులకు విజయసాయిరెడ్డి టెలీకాన్ఫరెన్స్**

**-పార్టీక్షేత్రస్థాయి నిర్మాణం, 'జగనన్న సురక్ష'పై దిశానిర్దేశం**

**అమరావతి, జూన్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, కార్యక్రమాలకు అర్హత ఉండి ఏదైనా చిన్నచిన్న కారణాలతో ఆగిపోయిన వారికి లబ్దిచేకూర్చాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, వి.విజయసాయిరెడ్డి అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పార్టీ క్షేత్రస్థాయి నిర్మాణం,జగనన్న సురక్ష కార్యక్రమాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని అనా న్నరు. జగన్న సురక్ష కార్యక్రమలో భాగంగా జూలై 1 నుంచి మండల స్థాయి అధికారులు ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో పార్టీ నాయకులు క్రియాశీలకంగా ఉండటం, అలాగే ఈ శిబిరాల్లో పాల్గొనాలని అన్నారు.. అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి క్యాంపులో పార్టీకి కీలక నేతలు క్రియాశీలకంగా పాల్గొనేలా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు చూడాలని సూచించారు.. ఎమ్మెల్యేలు కూడా తమ నియోజకవర్గ పరిధిలోని సచివాలయాల్లో నిర్వహించే శిబిరాల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రజలందరినీ ఈ శిబిరాలకు ఆహ్వానించి సురక్ష కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలన్నారు..



- వివరాలు మెయిన్‌లో -

## నిర్ధేశించిన పన్నుల వసూళ్ళను గడువులోపు పూర్తి చేయాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 30, ప్రభాతవార్త** స్పందన, జగనన్నకు చెబుతాం ఫిర్యాదులు, నాడు-నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను యూజర్ ఛార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని, ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్ధేశించిన పన్నుల వసూళ్ళ లక్ష్యాలను గడువు లోపు పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్



దినకర్ పుండ్కర్ సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెంటిటీస్ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 4,5వ డివిజన్లలో నెల్లన్ మండేలా పార్కు, ఎల్ఐసి కాలని, అరుణ్‌నగర్, కమ్యూనిటీ హాల్, వార్డు సచివాలయాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంలో నేడు 4వ డివిజన్ నెల్సన్ మండేలా పార్కు, ఎల్ఐసి కాలనీ3 సమీపంలో నిర్వహించ నున్న జగనన్న సురక్ష కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికీ చేరవయ్యేలా ప్రతి సచివాలయం సెక్రటరీ కృషి చేయాలని ఆయన సూచించారు. ఆయా ప్రాంతాలలో పర్యటిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ప్రధాన, అంతర్గత రోడ్ల యందలి పారిశుధ్య నిర్వహణ విధానం, సైడ్ డ్రెయిన్స్ నందలి మురుగునీటి పారుదల విధానాన్ని పర్యవేక్షించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. ఆయా మేజర్ అవుట్‌పాల్ డ్రెయిన్స్‌లో సిల్ట్ తొలగింపు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి మురుగునీరు సక్రమంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సైడ్ డ్రెయిన్లలో మురుగునీటి పారుదలకు అవరోధకంగా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి డ్రెయిన్ల ద్వారా మురుగునీటి పారుదల సక్రమంలా జరిగేలా చూడాలన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్-3 ఎం.కృష్ణ, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి'

**ఎ కొండూరు, జూన్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం జగన్‌రెడ్డి ఏడుసార్లు కరెంటుచార్జీలు పెంచి పేదలపై ఆర్థిక భారం మోపి పేదల జీవనస్థితి చిన్నాభిన్నం చేశారని సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ విమర్శించారు. ఈ సందర్భంగా డేవిడ్ శుక్రవారం ఎ



కొండూరు మండలంలోని కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల ముందు జగన్‌రెడ్డి ప్రజలకు మోసపూర్తి వాగ్దానాలు చేసి అధికారం చేపట్టాక ప్రజల నడ్డి విడిచారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాగ్రహానికి గురికాకముందే పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు పంబి మోహన్‌రావు, బోడా రాములు, మేరుగు జయశ్రీ, జంగా యువరాజు, ఎం.సత్యనారాయణ (పెద్దబాబు), జె.ప్రభాకర్, పి.నిరోషా తదితరులు పాల్గొని తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎఇ నాగరాజుకు అందచేశారు.

## వ్యసనాలకు బానిసైన అంతర్‌జిల్లా నిందితుని అరెస్టు

**-80గ్రా.బంగారం, రూ70వేలు స్వాధీనం**

**పెదకాకాని, జూన్.30, ప్రభాతవార్త:** చెడు వ్యసనాలైనా పేకాట, జూదాలకు అలవాటుపడి తను చెయుకూలి పనుల వలన వచ్చే ఆదాయం సరిపోక ఆక్రమంగా సంపాదించాలని చెడు తలంపుతోదొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు గుంటూరుజిల్లాసిసిఎస్ ఇన్‌స్పెక్టర్లు బి.శ్రీనివాపరావు, వెంకన్నచౌదరి, పెదకాకాని సిఐ బండారు సురేష్‌బాబు తెలిపారు, శుక్రవారం పెదకాకానిపోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ రాంబాబు పల్నాడు జిల్లా, వినుకొండ మండలం గ్రామానికి(ప్రస్తుతం విజయవాడబాంబేకాలనీ)చెందినవాడని తెలిపారు, ఈనెల5,6తేదిలమధ్యతెల్లవారుజామున పెదకాకాని గౌడపాలెంనికి చెందిన అర్టీసీ డ్రైవర్ కారంకీహరిబాబుఇంటి తాళాలు పగలకొట్టి ఇంట్లోఉన్న బంగారం80గ్రాములు.70వేలు నగదు దొంగలించినట్లు తెలిపారు, హరిబాబు పిర్యాదు మేరకు ఇంటి ఎదురుగా ఉన్న సీసీకెమెరాల అధారంగా శుక్రవారం అరెస్టు చేసి అతనివద్ద నుండి బంగారం, నగదును స్వాదీనంచేసుకున్నట్లు తెలిపారు, ముద్దాయి గతంలో తెలంగాణ, అంధ్రరాష్ట్రాల్లో 100కేసుల్లో ముద్దాయిగా ఉండి జైలు జీవితం అనుభావించారని తెలిపారు, అదేవిధంగా ముద్దాయి ఎన్టీఆర్, కోనసీమ, గుంటూరు, ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాలలో 8చోట్ల దొంగతనాలు చేసి అంతర్‌జిల్లా నేరస్తుడిగా మారినట్లు తెలిపారు, దర్యాప్తు సహకరించిన ఎస్సై.వి.రాంబాబు, గుంటూరుసిసిఎస్‌బిబవ.గురవయ్య, మహమ్మద్‌రఫీ, జి.మల్లేశ్వరరావు, డి.దేవభిక్షం, పెదకాకాని సాబ్బంది ఎన్.శ్రీనివాసరావు, కే.బిక్షనాయక్, టి.శ్యామ్సన్, సిహెచ్.వెంకటేశ్వరరావు, వి.సధాకర్ పాల్గొన్నారు.

# ఇసుకాసురల చెరలో కృష్ణనది

**దారివేసి మరీ దోపిడి : మాజీమంత్రి 'ప్రత్తిపాటి'**

**చిలకలూరిపేట, జూన్30, ప్రభాతవార్త:** ఇసుకాసురుల చెరలో విమర్శించారు. కృష్ణనదికి ప్రమాదం పొంచిఉన్నా, యదేఛ్ఛగా ఇసుక దోపిడికి పాల్పడిందని ప్రత్తిపాటి విమర్శించారు. ఇష్టానుసారంగా

కృష్ణనది చిక్కుకుపోయిందని, వారి ఆగడాలకు అడ్డేలేకుండా పోతుందని, అధికారం అడ్డంపెట్టుకొని చెలరేగి నదిలో దారులు వేసి ఇసుకను దోపిడి చేస్తున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి తీపుల్లారావు ఆరోపించారు. పల్నాడు జిల్లాలో టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్యరథయాత్ర 5వరోజు కార్యక్రమంలో ప్రతి _పాటి పాల్గొన్నారు.

పీసపాడు-యర్రపాలెం గ్రామాల మధ్య గోదావరి-పెన్నా నదుల అనుసంధాన్ని పరిశీలించారు. వైసిపి ప్రభుత్వ నిర్లక్షంతో తుప్పుపడుతున్న నిర్మాణ సామా గ్రిని పరిశీలించి సెల్ఫీ ఛాలెంజ్ నిర్వహించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ఇసుకదోపిడికి కేరాఫ్ అడ్రస్‌గా పెదకూరపాడు మారిందన్నారు. కృష్ణనదిని ఇష్టారీతిన



నదుల అనుసంధానం కోసం తోలిన పైపులు తుప్పు పట్టినవాటిని సెల్ఫీద్వారా చూపుతున్న నాయకులు

నదులను కబళించి ఇసుకన తోడేస్తున్న ఈ తోడేళ్ల గుంపు వెనుక ఉన్నది ముఖ్యమంత్రి జగన్‌కాదా అని ప్రశ్నించారు. గంజాయి మత్తులో హత్యలు, హత్యాచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నాసిరకం మద్యం సరఫరా చేసి వైసిపి నాయకులు కోట్లాది రూపాయిలు గడిస్తున్నారని అన్నారు. పల్నాడు ప్రాంతంలో టిడిపి శ్రేణులపై అక్రమ కేసులు బనాయించి వేదిస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లతో బ్రహ్మరెడ్డి అనుచరుడు అన్వర్‌భాషాను ఆరెస్ట్ చేయడం అత్యంత దుర్మార్గమని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. అన్వర్‌భాషపై 307 సెక్షన్ హత్యాయత్నం కేసు ఎలా పెడతారని ఆయన ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించి ఆ సెక్షన్లకింద కేసుపెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల

తవ్వేసి ఇతర రాష్ట్రాలకు ఇసుక రవాణా చేస్తున్నారని ప్రత్తిపాటి దోపిడి జరుగుతుందని, ఇసుక రేవుల ద్వారా వైసిపి వేలకోట్ల ఎస్పీకూడా భాద్యులు అవుతారని ప్రత్తిపాటి వివరించారు.

## 'పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి'

**ఎ కొండూరు, జూన్ 30, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనకు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినవహి హరినాధ్ నాయకత్వంలో ఎన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేటలో శుక్రవారం నిరసన ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై (వినియోగదారులపై) ఆర్థిక భారం మోపడంతో పాటు, ట్రూఅప్ చార్జీలు పేరుతో యూజర్ చార్జీల పేరుతో వినియోగదారుల నడ్డి విరిచారని



అదాని, అంబాని లాంటి కార్పోరేట్ దిగ్గజాల సేవలో పరితపిస్తూ గృహ వినియోగదారులకు, వ్యవసాయ పంపుసెట్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే విధంగా కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారని హరినాధ్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాటం చెపుతారని హెచ్చరించారు. అఖిల భారత ప్రగతి శీల మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు టి.అరుణ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు భూతం మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలను ఇస్తున్న కోర్టు ట్రయిల్ మానిటరింగ్ విధానం

**-చిట్టిల పేరుతో ప్రజలను మోసం చేసిన కేసులో మహిళకుజైలు శిక్ష**

**బాపట్ల. జూన్30, ప్రభాతవార్త :** చిట్టిల పేరుతో ప్రజలను మోసం చేసిన కేసులో ముద్దాయి గరిక నాంచారమ్మకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5500 జరిమానాను గుంటూరు పిడిఎస్ కోర్టు న్యాయమూర్తి వైవిఎస్‌బిజి పార్ధసారధి విధించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీటిల పేరుతో తనను మోసం చేసిందని తనకు నగదు ఇవ్వకుండా ఇబ్బ ందులు గురిచేసిందని పిర్యాది దాసరి రామో ్మహన్ 2011 వసంవత్సరం నుంచి 2012 వరకు డబ్బులు కట్టించుకుని కట్టడం పూర్తి అయినా అమె డబ్బులు ఇవ్వకపోవడంతో విసుగుచెంది 2014 జులై 10వ తేదిన బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. పిర్యాదు ఇచ్చిన రిపోర్టు మేరకు అప్పటి ఇన్స్‌పెక్టర్ వై. రామారావు ఇండియన్ చిట్ ఫండ్స్ ప్రొటెక్షన్ మెంట్‌యాక్టు 1999 గా కేసు నమోదు చేసుకుని విచారణ జరిపి 60 మంది బాదితులు ఉన్నట్లు గుర్తించారన్నారు. గుంటూరు పిడిజె కోర్టు న్యాయమూర్తి 2022 ఏడాది సెప్టెంబర్ 1వ తేది నుంచి కేసు విచారణకు షెడ్యూల్ విడుదల చేయగా పట్టణ సిఐ పి కృష్ణయ్య తమ సిబ్బ ంది ద్వారా ఎప్పటి కప్పుడుట్రియల్ మానిటరింగ్ చేసుకుంటూ కోర్టు ఎదుట సకాలంలో సాక్షులను హాజరు పెట్టి వారు నిర్భయంగా సాక్ష్యం చెప్పె విధంగా తర్ఫిదు ఇచ్చారన్నారు. ఈ మేరకు కోర్టు ముద్దాయి నాంచారమ్మకు శిక్షను అమలు చేసిందన్నారు. చిట్టిల పేరుతో ప్రజలను మోసం చేసిన కేసులో ముద్దాయికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న బాపట్ల పట్టణ సిఐ పి. కృష్ణయ్యను, సిబ్బందిని, కోర్టు మానిటరింగ్ సిబ్బ ందిని కేసు విచారణ చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు.



## రానున్న రోజుల్లో రాజకీయాల్లో అంబటి ఉన్నత స్థానాలు అధిరోహించాలి

**పొన్నూరు. జూన్30, ప్రభాతవార్త :** రాజకీయాల్లో ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు రానున్న రోజుల్లో ఉన్నత స్దానాలు అధిరోహించాలని పొన్నూరు శాసన సభ్యులు కిరాలు రోశయ్య అన్నారు. మండల పరిదిలోని వెల్లలూరు గ్రామంలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రోశయ్యతో కలిసి క్రికెటర్ అంబటి రాయుడు శుక్రవారం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా కిలారు రోశయ్య మాట్లాడుతూ రాజకియాల్లో అంబటి రాయుడు ఉన్నత పధవులు అదిరోహించాలని భగవంతుడ్ని కోరుకుంటున్నానన్నారు. అనంతరం రాజ్యలక్ష్మి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, అలయ చైర్మన్ బండి రేనుకయ్య, కటారి వెంకట రమణ, వైఎస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, పెరవలి మస్తాన్, ఇక్కుర్తి అంకమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## "అల్లూరి జయహే" దేశభక్తి కార్యక్రమం

**తాడేపల్లి, జూన్ 30, ప్రభాతవార్త :** రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పెద్దవడ్లపూడి విజేత హైస్కూల్, విజే డిగ్రీ కళాశాల, కొత ్తపేటలోని నిర్మల జూనియర్ కాలేజీల



ఆవరణలో "అల్లూరి జయహే" అను దేశభక్తి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట పాస్ట్ ప్రెసిడెంట్, తోటకూర వెంకట నారాయణ విచ్చేసి జూలై 4న స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 126వ జన్మదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో 125వేదికలపై మన్నెం వీరుడు శ్రీ అల్లూరి గురించి ప్రసంగాలు ఇవ్వదలిచానని, గత పది నెలలుగా, ఈ ప్రసంగాలు కొనసాగుతున్నాయని, శుక్రవారం మంగళగిరిలో చేసిన 3ప్రసంగాలతో 118వేదికలపై, అల్లూరి సీతారామరాజు గురించి తెలియజెప్పానని అన్నారు. అలనాటి బ్రిటిష్ మీద ఆయన చేసినటువంటి పోరాటపటిమను కళ్ళకు కట్టినట్లుగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ ప్రసంగం వింటున్నంతసేపు రోమాలు నిక్కపొడుచుకున్నట్టుగా, పిల్లలందరూ దేశభక్తితో మమేకమై ఆధ్యంతం ప్రసంగాన్ని ఆలకించారు. దేశభక్తుల చరిత్ర తెలియజేసే కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో జరగాలని, మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం ఎంతమంది త్యాగధనులు ప్రాణాలర్పిస్తే వచ్చిందో ఆ విలువ తెలియజేయాలని క్లబ్ అధ్యక్షులు త్రిపురమల్లు సతీష్‌బాబు తెలిపారు. అనంతరం నిర్మల జూనియర్ కాలేజ్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ వీసం వెంకట ప్రసాద్, ఉపన్యాసకులు తోటకూర వెంకటనారాయణ ను సత్కరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపధకాలు

**చెరుకుపల్లి, జూన్ 30, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించటమే ధ్యేయంగా పనిచేస్తుందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లిలో శుక్రవారం ఆయన గడప గడపకు కార్యక్రమంలో భాగంగా విస్తృత పర్యటన చేశారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అహర్నిశలు కృషి



చేస్తున్నారని, రానున్న కాలంలో మరిన్ని సంక్షేమపధకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ పధకాలు అందుతున్నదీ లేనిదీ ఇంటింటికి తిరిగి లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ చెన్నకేశవనగర్‌లో కాలనీవాసులు, గ్రామంలోని వివిధ ప్రాంతాల వాసులు తమకు అంతర్గత రోడ్లులేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని త్వరితగతిన రోడ్లు వేయాలని మోపిదేవి దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో మోపిదేవి హరనాధ్‌బాబు, జడ్‌పిటిసి మర్రివాడ పావని ప్రసాద్, మాజీ ఎంపిపి చెన్ను కోటేశ్వరరావు, మండలపార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి, నాయకులు బండారు రామారావు, యెల్లెల రవికిరణ్, కామినేని కోటేశ్వరావు, ఎంఎస్ఆర్, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోరీకేసులో నిందితుల అరెస్టు

**తెనాలి, జూన్ 30, ప్రభాత వార్త :** మండలంలోని అంగలకుదురు గ్రామానికి చెందిన కొందమూది అఖిల్ అలియాస్ టోనీ, సోడాబుడి జాన్‌ఫాల్, కోపల్లె గ్రామానికి చెందిన మైనర్ బాలుడు ఈ ముగ్గురూ కలసి అంగలకుదురు జగనన్న కాలనీలో, కోపల్లె గ్రామంలోని బ్రహ్మంగారి గుడి వద్ద నీటిమోటారు, ద్విచక్ర వాహనాలు చోరి కేసులో పోలీసులకు పట్టుబడ్డారు. శుక్రవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు చోరి సొత్తును కూడా స్వాధీనం చేసుకుని అరెస్టు చేసిన అనంతరం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. జడ్జి సీతాదేవి 14రోజులు రిమాండ్ విధించినట్లు రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తెలిపారు.



# బాపట్ల జిల్లా వార్త

● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## టైక్వాండో చాంపియన్ షిప్ -2023లో 'స్టెమ్' విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, జూన్ 30, ప్రభాతవార్త :** జూన్ 23న డాక్టర్ కాకరాలస్ ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాద్‌లో జరిగిన సిబిఎస్ఈ తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రీజనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2023 పోటీల్లో గుంటూరు స్టెమ్ సూ ్కల్‌కు చెందిన విద్యార్థులు 7బంగారు పతకాలు, 4రజిత పతకాలు, 1కాంస్య పతకం సాధించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను స్టెమ్ స్కూల్ కరస్పాండెంట్ రెవ. ఫాదర్ భరత్‌రెడ్డి అభినందిస్తూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆసక్తిని గమనించి వారికి ఇష్టం ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఎం. అక్షర, ఎస్‌కె సనా, సిహెచ్ తనీష, సిహెచ్ బాజీ, బి. అభిరామ్, ఆర్ నిశాంత్, ఎస్‌కె అబ్దుల్ బంగార పతకాలు, బి. సంజనా, బి. నిశాంత్, డి, ఘని, ఈ గగన్‌రెడ్డి లు రజతపతకాలను, ఎస్‌కె అఖిల్ కాంస్య పతకాన్ని కైవశం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కరసా ్పండెంట్ రెవ. ఫాదర్ భతర్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు, కోచ్ కాశీ విశ్వనాధరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పెండ్డింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలి

**బాపట్ల. జూన్30, ప్రభాతవార్త :** నిర్దిష్ట సమయంలో చట్ట పరిదిలో స్పందన, జగనన్నకు చెబుదాం పిటిషన్లను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం వర్చువల్ విధానంలో జిల్లా పోలీస్ అధికారులకు స్పందన, జగనన్నకు చెబుదాం పిటిషన్‌ల గురించి పెడి ంగ్ కేసుల గురించి, దొంగతనం కేసులు, బీట్‌ల నిర్వహణ, సిసి కెమెరాల ఏర్పాటు గురించి సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నకు చెబుదాం పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదులను 24 గంటల ల ఒవు పరిశీలించి నిర్దిష్ట గడువులోపు చట్ట పరిదిలో పిర్యాదులను పరిష్కరించాలన్నారు. వచ్చిన పిటీషన్‌పై పో లీస్ అధికారి చేసిన దర్యాప్తు రిపోర్టును సబ్ ఇన్స్‌పెక్టర్ లేదా అపై స్థాయి అధికారులు పరిశీలించి తదుపరి జిల్లా పో లీస్ ప్రదాన కార్యాలయానికి పంపించాలన్నారు. పోర్టల్‌లో అప్లోడ్ చేసే సమయంలో పిటిషన్ దారుని విచారించి సమయంలో తీసిన ఫోటోను తప్పని సరిగా అప్లోడ్ చేయాలన్నారు.

**-నేరాలను కట్టడి చేయడానికి గస్తీ వ్యవస్థ పటిష్టంగా నిర్వహించాలి**
**-పిటిషన్లను పరిష్కరించటంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారిపై శాఖా పరమైన చర్యలు**
**-నిర్దిష్ట గడుపులోపు చట్ట పరిదిలో స్పందన, జగనన్నకు చెబుదాం పిటిషన్ల ను పరిష్కరించాలి**



ప్రాపర్టి నేరాల చేదనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కేసులను పరిష్కరించడానికి ప్రతి సర్కిల్ పరిదిలో క్రైమ్ పార్టీలు ఉన్నాయన్నారు. ప్రతి సబ్‌డివిజన్ పోలీస్ అదికారి ప్రాపర్టి కేసుల పై దృష్టి సారించి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. కేసు నమోదు అయిన వెంటనే జాప్యం వహించకుండా సంబందిత పోలీస్ అధికారి సాక్షులను విచారించి, సాక్షులను ఇచ్చిన వాంగూ ్మలం, ఇతర సాక్షాదారాల అదారంగా అ కేసులోని ముద్దాయిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. గత ఏడాదితో పోలిస్తే నేరాల సంఖ్య చాలా వరకు తగ్గిందన్నారు. సిసి కేమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాత్రి సమయాల్లో గసీ ్త పటిష్టంగా ఉంటే దొంగతనాలు, ఇతర నేరాలను చాలా వ రకు కట్టడి చేయవచ్చునన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎఎస్పీ పి. మహేష్, రేపల్లె డిఎస్పీ టి. మురళీ కృష్ణ, బాపట్లడిఎస్పీ వెంకటేశ్వర్లు, చీరాల డిఎస్పీ ఎన్ ప్రసాద్‌రావు, డిసిఆర్‌బి ఇన్ ్స పెక్టర్, బాల మురళీకృష్ణ, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు, స్టేషన్ ఎస్ హెచ్‌ఒలు కంప్యూటర్‌అ పరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కబేళాను మార్చేందుకు చర్యలు

**: మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్**



**తెనాలి, జూన్ 30, ప్రభాత వార్త :** పురపాలక సంఘ పరిధిలోని 16, 17, 18, 19వార్డుల ప్రజలకు అసౌకర్యంగా ఉన్న కబేళా కేంద్రాన్ని మరోక చోటికి మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులనుద్దేశించి పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కౌన్సిల్ హాలులో శుక్రవారం ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అజెండాలోని కొన్ని అంశాలపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. కొన్ని సమస్యలపై సభ్యులు అడిగి ప్రశ్నలకు అధికారులు సమాధానాలిచ్చారు. కౌన్సిల్ నుద్దేశించి ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ కౌన్సిల్ సాధారణ సమావేశంలో అజెండాలో పొందుపర్చిన 31అంశాలు ఆమోదం పొందినట్లు తెలిపారు. 16వ వార్డు పరిధిలో ఉన్న కబేళా కేంద్రం కారణంగా 17, 18, 19వార్డుల్లో ప్రజలకు కూడా అసౌకర్యంగా ఉండటంతో కబేళాను వేరే ప్రాంతానికి తరలించే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యార్థం రానున్న రోజుల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వైస్ ఛైర్మన్ 2 అత్తోట నాగవేణి, మున్సిపల్ కమీషనర్ ఎం. జస్వంతరావు, అసిస్టెంట్ కమీషనర్ అనూష, కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులు పి. త్రిమూర్తులు, పలు విభాగాల అధికారులు, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: 'అన్నాబత్తుని'

**తెనాలి, జూన్ 30, ప్రభాత వార్త :** గతంలో ప్రభుత్వాలు అధికారం దక్కించుకునేందుకు పథకాలు ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చాక వాటికి తిలోదకాలు ఇచ్చేవారని నేడు రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే



లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రజలకు మరింత చేరువుతున్నామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని నందివెలుగు గ్రామంలో శుక్రవారం 4వ రోజుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గ్రామంలోని ప్రధాన రహదారి కూడలి నుండి ప్రారంభించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దూళిపాళ పవన్‌కుమార్, ఎంపిటిసి 2 షేక్ సిలార్ జాని, తదితర వైసిపి నాయకులు గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు వెంట రాగా ప్రతి గడపకు వెళ్ళి ఈ ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుంచి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. మండల స్థాయి, గ్రామస్థాయి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలి

**ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్**

**తెనాలి, జూన్ 30, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా మెప్మా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా స్వయం, సహాయక సంఘాల అభ్యున్నతి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు కేటాయించి ఆ సంఘాలు ఉత్పత్తి చేసే వస్తూవులకు మార్కెటింగ్ అవకాశం కూడా కల్పించే దిశగా తీసుకున్న చర్యల్లో భాగంగా మెప్మా రాష్ట్ర మిషన్ డైరెక్టర్ వి. విజయలక్ష్మి ఆదేశాల మేరకు అర్బన్ ప్రాంతమైన తెనాలి పురపాలక సంఘ కార్యాలయ సమావేశంలో స్వయం సహాయక సంఘాల స్టాల్స్‌ను శుక్రవారం ఏర్పాటు చేయగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ ప్రారంభించారు. వరుసగా రెండు రోజులు స్టాల్స్ నిర్వహించే విధంగా ఆదేశాలు ఉన్న క్రమంలో, పట్టణ ప్రజలు స్వయం సహాయక సంఘాల స్టాల్స్‌లో లభించే వివిధ వస్తువులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ వివరించారు. వివిధ గ్రూపుల సభ్యులు పెద్ద ఎత్తున స్టాల్స్‌ను ఏర్పాటు చేయడంతో మార్కెట్ సెంటర్‌లో కోలాహల వాతావరణం నెలకొంది. పట్టణంలో ఉన్న గ్రూపు సభ్యులు తాము రూపొందించిన వస్తువుల ఉత్పత్తులతో స్టాల్స్‌ను నిర్వహించి అమ్మకాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఎంఎంలు వి. మాధవరావు, సిహెచ్ అరుణకుమారి, సిఓలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.



## గ్రామీణబాలికలకు సైకిళ్ళు పంపిణీ ముదావహం

**ఎంఇఓ మేకల లక్ష్మీనారాయణ**

**తెనాలి, జూన్ 30, ప్రభాత వార్త :** గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలతో పాటుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సైకిళ్ళు పంపిణీ చేయడం ముదావహమని మండల విద్యాశాఖాధికారి మేకల లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ఐతానగర్‌లోని ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ నందు 9, 10తరగతులు చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు లైన్స్‌క్లబ్ ఆఫ్ వైకుంఠపురం వారి సౌజన్యంతో శుక్రవారం సైకిళ్ళు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఇఓ మేకల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో పాటు అధనంగా విద్యార్దులకు నగదు ప్రోత్సాహం, సన్మానాలు, వీటితో




పాటుగా సైకిళ్ళు పంపిణీ, అవగాహన సదస్సుల క్లాసులు, అదనపు హంగులు ఏర్పాట్ల విషయంలో వార్డు కౌన్సిలర్ గడ్డేటి సురేంద్ర అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. వార్డు కౌన్సిలర్ సురేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముందుచూపుతో చేస్తున్న పనులు, పథకాలు జగనన్న విద్యా కానుక, గోరుముద్ద, అమ్మఒడి, పొందుతున్న తల్లిదండ్రులు వారి పిల్లల విద్యా వికాసం కోసం నాణ్యమైన విద్యను పొందే విదంగా తోడ్పాటు అందించే విషయంలో కొంత నాణ్యతా ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తేలప్రోలు, కఠెవరం, నేలపాడు ప్రాంతాల నుండి వచ్చే 23మంది విద్యార్థినులకు సైకిళ్ళు అందజేశారు. స్కూల్ హెచ్ఎం రాజకిషోరన, ప్రసాద్, హరనాధశర్మ, ప్రసూనాదేవి, బాలమ్మ, శ్రీను, వెంకట్, వాసు, విద్యా కమిటీ ఛైర్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అమలవుతున్న కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ**


**తెనాలి, జూన్ 30, ప్రభాత వార్త :** రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఇంటింటి ప్రచారం అవసరమని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి తగు ప్రాధాన్యం కల్పిస్తూ కరపత్రాలను రూపొందించడం జరిగిందని ఆ దిశగా ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో



బిజెపి సీనియర్ కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి కునిగిరి నీలకంఠ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను 140పైగా వినియోగించుకుంటూ కేంద్రం పేరు బయటకు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లను వేసుకోవడం తప్ప వేరే ప్రత్యేకంగా చేస్తున్న సంక్షేమం ఏమీ లేదన్నారు. నీలకంఠ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ కేంద్రం ఈ రాష్ట్రానికి ఏం చేసింది అనే అంశంపై కరపత్రాలను ముద్రించిందని ఆ కరపత్రాలను ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ఆ విషయాలు ప్రచారం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో 20మంది యువకులు నీలకంఠ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మంచాల రత్నరాజు, కొల్లిపర మండల అధ్యక్షులు మునగాల కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి కృష్ణకాంత్, ప్రశాంతి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, మైలా హరికృష్ణ, టి. అనంతాచార్యులు, గానకళావతి, బిట్రా కనకదుర్గ, మణికంఠ, ఆదిత్య, ప్రవీణ్, వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ వనంలో చెరగనిముద్ర 'ముళ్ళపూడి'

**గుంటూరు కల్చరల్, జూన్ 30, ప్రభాతవార్త :** తెలుగు సాహితీ వనంలో ఎన్నో సజీవపాత్రలు సృష్టించి ఓ చెరగని ముద్రగా నిల్చిన ముళ్ళపూడి వెంకటరమణ తెలుగువారి మదిలో ఎల్లప్పుడూ చిరస్మరణీయులేనని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో పలువురు హాస్య ప్రియులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు, హాస్యప్రియులు డాక్టర్ వి. వి. రామ్‌కుమార్, మెజిషియన్, బ్యాంక్ మేనేజర్ ఆర్. ఎల్. ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్. వెంకటేశ్వర్లు, ముళ్ళపూడి సినిమాల్లోని పాత్రలను విశ్లేషించారు. రాజశేఖర్, పోతురాజు, జి. ఎల్. నారాయణలు ముళ్ళపూడి సినిమాల్లోని పాటలను ఆలాపించారు.



# అటవీ అధికారులపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు

## డీఎస్పీ పల్లపురాజు




**గురజాల, జూన్ 30 ప్రభాతవార్త:** దాచేపల్లి మండలం బట్రుపాలెం, శంకరాపురం గ్రామాల్లో అటవీ శాఖాధికారులపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ పల్లపురాజు తెలిపారు. రంగురాళ్ల తవ్వకాళ్లపై సమాచారం అందడంతో రెండు రోజుల క్రితం అటవీ శాఖాధికారులు ఆయా ప్రాంతాలకు వెళ్లగా వారిపై దాడి జరిగినట్లు వివరించారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్ల పట్టణంలో టీడీపీ మైనార్టీ నేత అన్వర్‌బాషాను పరామర్శించేందుకు టీడీపీ నేతలు వెళ్లారని, వారు ప్రెస్‌మీట్ పెట్టేందుకు నిర్ణయించుకున్న ప్రదేశంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రెస్‌మీట్‌కు అనుమతించలేదని వివరించారు. కాగా అన్వర్‌బాషా గత నెలలో కారంపూడిలో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసులో నిందితునిగా ఉండడంతో అతడ్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. గురజాల సబ్ డివిజన్ పరిధిలో పోలీసు నిఘా పటిష్టం చేశామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని డీఎస్పీ పల్లపురాజు హెచ్చరించారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



**గురజాల, జూన్ 30 ప్రభాతవార్త:** కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి కొట్టారని మనస్థాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మాడుగులలో జరిగింది. గ్రామానికి చెందిన ముప్పరాజు బ్రహ్మయ్య (40) గురువారం తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పొలానికి వెళ్లి చూడగా బ్రహ్మయ్య మృతిచెంది ఉన్నాడు. విషయం తెలుసుకున్న గురజాల డీఎస్పీ పల్లపురాజు సంఘటనా ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కాగా డీఎస్పీ పల్లపురాజు శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో కేసు వివరాలను వెల్లడించారు. రంగురాళ్ల అమ్మకం విషయమై జరిగిన వివాదంలో బ్రహ్మయ్య మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని వెల్లడించారు. ఈ మృతి వెనుక నిందితులు ఎవరున్నారనే దానిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ చెప్పారు.

# సబ్సిడీపై రైతులకు బీపీటీ వరి విత్తనాలు పంపిణీ



**కారంపూడి, జూన్ 30 ప్రభాతవార్త:** మండలంలోని రైతులకు సబ్సిడీపై బీపీటీ 5208 రకం వరి విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖాధికారి బత్తుల యలమందారెడ్డి శుక్రవారం తెలిపారు. సీడ్ విలేజ్ ప్రోగ్రాం కింద రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన విత్తనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. చింతపల్లి వ్యవసాయ సహాయకులు జగదీష్ రైతులకు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో విత్తనాలు అందజేశారు. మండలంలోని రైతులు ఖరీఫ్ సీజన్లో విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రూ.9కోట్లు పంటల భీమా నగదు మంజూరు

**దుర్గి, జూన్ 30, ప్రభాతవార్త :**

పంటలభీమా నగదు మంజూరైన్నట్లు ఎంపిపి సునీతాసాయిశంకర్, వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి తెలిపారు. 2022 ఖరీఫ్ సీజన్‌కు వైయస్ఆర్ ఉచిత పంటల భీమా క్రింద కంది, పత్తి పంటలు సాగు చేసిన పదివేల మంది రైతులకు నష్టపరిహారంగా ఈ నగదు మంజూరయ్యాయన్నారు. రైతుల వారీ అర్హుల జాబితా ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల నందు జులై 3వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా క్రింద మంజూరైన నగదును ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం గత మూడు సంవత్సరాల నుంచి అందిస్తుందన్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డికి, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి దుర్గి మండలం రైతాంగం తరపున ఎంపిపి సునీతాశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఏవో శివ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# నారా ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం



**చిలకలూరిపేటటౌన్ , జూన్30, ప్రభాతవార్త:** పట్టణంలోని సుభాని నగర్‌కు చెందిన పఠాన్ కరిముల్లాకు శుక్రవారం ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ సభ్యులు రూ10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు షేక్ అబ్దుల్ మజీద్, గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, గంజిమోహన్, దగ్గుమల్లి కోటేశ్వరరావు, పండు శ్రీను, వసంత్, సురేష్, వెంకట్, భక్తవత్సలం పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 'ప్రత్తిపాటి' విస్తృత పర్యటన

**నాదెండ్ల, జూన్30, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో శుక్రవారం మాజీమంత్రి ప్రత్తిపాటి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. నాదెండ్ల మండలం మైనంపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త షేక్ జాన్ శుక్రవారం మృతిచెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి ప్రత్తిపాటి వెళ్ల జాన్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా చిలకలూరిపేట మండలం లోని పసుమర్రు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఉప్పుటూరి వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందారు. కాగా పసుమర్రు గ్రామంలో శుక్రవారం వెంకటేశ్వర్లు పెదకర్మ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిచారు. ఈ కార్యక్రమాలలో ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఓటర్ల జాబితాపై సమీక్ష

**చిలకలూరిపేట, జూన్30, ప్రభాతవార్త:**

తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు చిలకలూరిపేట



నియోజకవర్గానికి చెందిన అన్ని పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంనందు 3మండలాల తహసిల్దార్లు, డిప్యూటి తహసిల్దార్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని పలు సలహాలు, సూచనలు అందచేశారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2వ అన్న క్యాంటిన్ ప్రారంభం

**చిలకలూరిపేట, జూన్30, ప్రభాతవార్త:** సేవాభావంతో పేదల ఆకలి తీర్చేందుకు పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎర్పాటుచేసిన అన్న క్యాంటిన్‌కు విశేష ఆదరణ లభిస్తుండటంతో నరసరావుపేట సెంటర్



వద్ద మరో అన్న క్యాంటిన్ శుక్రవారం ప్రారంభించారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు సూచనల మేరకు మే 29వ తేదీన ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలి అన్న క్యాంటిన్‌ను ప్రారంభించారు. శుక్రవారం నుంచి ఎన్ఆర్‌టి సెంటర్ వద్ద మరో అన్న క్యాంటిన్‌ను ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రారంభించింది. ఈ క్యాంటిన్ ద్వారా రోజువారి కూలీలు, యాచకులు, ఇతర పేదలకు అన్న క్యాంటిన్‌లలో కడుపునిండా అన్నం పెడుతున్నారు. పట్టణంలోని గడియారస్థంభం సెంటర్, ఎన్ఆర్‌టి సెంటర్ల వద్ద 2 అన్న క్యాంటిన్‌ల ద్వారా శుక్రవారం 800మందికి పైగా భోజన వసతి కల్పించారు.

# ఆర్‌వియస్ హైస్కూల్‌లో టాయిలెట్ బ్లాక్ ప్రారంభం

**చిలకలూరిపేట, జూన్30, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరీక్లబ్ పండరీపురం రోటరీక్లబ్ అమెరికాకు చెందిన రోటరీ క్లబ్‌ఆఫ్ వేనెస్‌బోరో సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌వియస్‌సివియస్ హైస్కూల్‌లో, వేలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్మించిన బాలికల టాయిలెట్స్ బ్లాక్‌లను రోటరీ




సెంటినరీ గవర్నర్ జాష్టి రంగారావు శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ల అంజిరెడ్డి, హరిదాసుల శ్రీనివాసరావు, పండరీపురం రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి రాఘవయ్య, బి రంగానాయక్, రోటరి 3150 జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి, మాజీ గవర్నర్ అన్నె రత్నప్రభాకర్, డిజిఎస్‌సి కెఆర్‌కె ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ గల్లా సాంబశివరావు, రోటరీ డైరక్టర్లు తేళ్ల సుబ్బారావు, ఆళ్ల వేమనరెడ్డి, బి సుబ్రహ్మణ్యం, పఠాన్ ముక్తార్ అహ్మద్, కొల్లా సింగారావు, ఆర్‌విఎస్ హైస్కూల్ కమిటి కార్యదర్శి ఎంవివిఎస్ కుమార్, ఉపాధ్యక్షుడు ఘంటా జగన్నాధరావు, ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నారా ఫౌండేషన్ అన్న క్యాంటిన్ ప్రారంభం

**చిలకలూరిపేట, జూన్30, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉచిత అన్న క్యాంటిన్‌ను మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి దగ్గుమల్లి సాంబశివరావు శుక్రవారం ప్రారంభించారు. భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో ప్రారంభించిన ఈ అన్న క్యాంటిన్‌లో శుక్రవారం 300మందికి అన్నదానం చేశారు. వెన్నం వెంకటరామిరెడ్డి, ఎన్ పూర్ణయ్య, కె సదాశివరావు, పావులూరి శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్‌మజీద్, కాటా శ్రీధర్, పొన్నం రామాంజనేయులు, గొట్టిపాటి రామారావు, వాసు, సాయిబాబు, వసంత్, సురేష్, గంజిమోహన్, బి కోటేశ్వరరావు, కె సురేష్, గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, పి శివశంకర్, ఖాజావలి, పారా హరిబాబు, పోపూరి రాఘవయ్య, నాగబైరు శ్రీరామ్మూర్తి, సునీల్, భక్తవత్సలం, పండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# అన్వర్‌బాషా కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు

## టీడీపీ అధినేత చంద్రబాబు ఫోన్లో పరామర్శ

**మాచర్ల, జూన్ 30 ప్రభాతవార్త:** టీడీపీ మైనార్టీ నేత అన్వర్‌బాషా కుటుంబాన్ని శుక్రవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, పార్టీ మైనార్టీ రాష్ట్ర నేతలు పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఫోన్లో అన్వర్‌బాషా అమ్మమ్మ జాన్‌బీతో మాట్లాడారు. త్వరలోనే అన్వర్‌బాషాను బయటకు తీసుకొస్తామని, అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తాము ఎన్ని ఇబ్బందులైన పార్టీని విడిచిపెట్టమని, మీవెంటే ఉంటామని జాన్‌బీ ఫోన్లో చంద్రబాబుతో అన్నారు. అనంతరం జెండా చెట్టు వద్ద ప్రెస్‌మీట్ ఇచ్చేందుకు టీడీపీ నేతలు వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. జెండాచెట్టు వద్దకు వెళ్లేందుకు వీల్లేదని నిక్కచ్చిగా చెప్పారు. దీంతో టీడీపీ నేతలు రోడ్డుపైనే బైటాయించారు. కాగా వైసీపీ నేతలు జెండా చెట్టు వద్ద గుంపుగా ఏర్పడ్డారు. టీడీపీ నేతలను వేరు మార్గం గుండా పోలీసులు పంపించివేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. దీంతో పట్టణ వాసులు ఊపిరిపీల్చుకున్నారు.

**హంతకులకు రక్షణ కల్పిస్తూ అమాయకులను అరెస్ట్ చేస్తారా**
**టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి**

పార్టీ నేతలతో కలిసి రోడ్డుపై బైటాయించిన నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి విలేకరులతో మాట్లాడారు. నిందితులు, హంతకులకు రక్షణ కల్పిస్తూ అమాయకులను అరెస్ట్ చేస్తారా అంటూ



మండిపడ్డారు. 20 యేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు పిన్నెల్లి సోదరులు డర్టీ పిక్చర్ చూపించారన్నారు. అక్రమాలు, అరాచకాలతో లాభాలు దండుకొని బురదను అధికారులకు అంటిస్తున్నారన్నారు. అధికారులు ఆలోచించి నడుచుకోవాలన్నారు. తమ కార్యకర్తలు పార్టీ కోసం ప్రాణాలైన అర్పించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇన్‌చార్జి స్థాయి వ్యక్తిని భయపెట్టి ఏదో చేయాలనుకుంటున్నారని విమర్శించారు. మీలాంటి దుర్మార్గులు దురాగతాలకు పాల్పడతారని మా కార్యకర్తలు నాకు అండగా నిలుస్తున్నారన్నారు. ముస్లిం సోదరులు స్వయం కృషితో, అత్మాభిమానంతో కష్టం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. 20 యేళ్లలో మీరు చేయని అభివృద్ధిని రానున్న ఐదేళ్లలో మా ప్రభుత్వంలో చేసి చూపిస్తామన్నారు. బ్రహ్మారెడ్డి వెంట టీడీపీ మైనార్టీ నేతలు, మండల, నియోజకవర్గ నేతలు ఉన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలి

## - నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వరరావు

**అచ్చంపేట, జూన్ 30 ప్రభాతవార్త**

పెంచిన విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు పున్న కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో శుక్రవారం సిపిఐ,



సిపిఎం పిలుపులో భాగంగా విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాలపై విద్యుత్ ఛార్జీలు రోజు రోజుకు పెంచుకుంటూ పోతూ ప్రజలపై మోయలేని భారాన్ని ట్రూ ఆఫ్ పేరుతో విద్యుత్ ఛార్జీలు ప్రజల దగ్గర వసూలు చేయడం దుర్మార్గ చర్య అన్నారు. ఈనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆనాడు ప్రతిపక్షంగా ఉండగా పేదల పక్షాన మేమున్నామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక అనేక రకాలుకా కరెంట్ బిల్లులపై వసూలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి ఏ.మధుబాబు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, వెంకటనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రికోటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో శుక్రవారం హుండీ లెక్కింపులను నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి రూ.17,72,113లు వచ్చినట్లు ఆలయ ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలియజేశారు.. టిక్కెట్లు, ప్రసాదముల అమ్మకం ద్వారా రూ.7,76,750లు వచ్చాయన్నారు. గత ఏడాది కంటే రూ.5,55,608లు అదనంగా వచ్చినట్లు ఈవో తెలియజేశారు.

# 2న లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం

**నరసరావుపేట టౌన్, జూన్ 30 ప్రభాతవార్త :**

స్థానిక వినుకొండ రోడ్డులోని వివిఆర్ గ్రాండ్ నందు జూలై 2వతేదీన లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ (ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్) అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుందని, జిల్లాలోని లైసెన్స్ ఇంజనీర్స్ అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మసాని కమలాకరరెడ్డి తెలియజేశారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పురపాలకశాఖా పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర అధ్యక్షులు చేపూరు శ్రీనివాస్‌కుమార్, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొంటారన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు

**రొంపిచర్ల, జూన్ 30 ప్రభాతవార్త :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



ఆయన పిహెచ్‌సిలో రికార్డులను పరిశీలించారు. హాజరు పట్టికను చూశారు. డాక్టర్లను, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు జి.స్వాతి, సి.జె.ఎస్.రెడ్డిలు ఆరోగ్య కేంద్రానికి అవసరమైన సదుపాయాలను తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రొంపిచర్లలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన



**రొంపిచర్ల, జూన్ 30 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించారు. అనారోగ్యంతో మృతిచెందిన పార్టీ కార్యకర్తలకు ఆయన నివాళులర్పించారు. అదే విధంగా వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీకి వారు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఎల్లప్పుడు ఆ కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాలలో రెండవ రోజు క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త :**



స్థానిక ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్‌డే క్రికెట్ పోటీలు రెండవ రోజు కొనసాగాయి. రెండవ మ్యాచ్‌లో ప్రకాశం జిల్లా జట్టు 133 పరుగుల తేడాతో పశ్చిమగోదావరి జిల్లా జట్టుపై విజయం సాధించింది. ప్రకాశం జిల్లా జట్టు 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 360 పరుగులు చేసింది. ఈ జట్టులోని కె.సాత్విక్ 88 బంతుల్లో 124 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన పశ్చిమగోదావరి జిల్లా జట్టు 50 ఓవర్లలో 227 పరుగులు చేసింది. గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు పోటీలను పర్యవేక్షించారు.

# బిజెపి ప్రచార కార్యక్రమం

**నరసరావుపేట, జూన్ 30 ప్రభాతవార్త :**

ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలనపై శుక్రవారం బిజెపి నాయకులు




ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ, పార్టీ నాయకులు ఇత్తడి కిరణ్, కామినేని హనుమంతరావు, కోటేశ్వరరావు, హనుమంతరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. వ్యాపార వర్గాల వారిని కలిసి అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి షాపుకు స్టిక్కర్ అంటించి సుపరిపాలన గురించి వివరించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కారంపూడి, జూన్ 30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని 132బై33 సబ్‌స్టేషన్‌లో శనివారం కెపాసిటి బ్యాంకు పనులు చేసేందుకు కారంపూడి, నరమాలపాడు, గాదెవారిపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిస్తున్నట్లు ఏఈ సీహెచ్ కోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు

# ఆకట్టుకునే 70 అడుగుల పోస్టర్‌తో 'బేబీ' రిలీజ్ డేట్ అనౌన్స్

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్యలు నటించిన మూవీ బేబీ .. సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ సినిమానునిర్మిస్తున్నారు.. ఈ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఇప్పటికే సూపర్‌హిట్ అయిన సంగతి తెలిసిందే.. ఈసినిమా నుంచి మొదటి వీడియో గ్లిమ్స్ వచ్చిన దగ్గర నుంచి ఈ చిత్రంపై ప్రేక్షకులందరికీ ఆసక్తి కల్గించింది.. ఆ తర్వాత వచ్చిన ప్రతిసాంగ్



తెలుగు సినీ ప్రియులను బాగా ఆకట్టుకుంటూ వచ్చింది. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంఇ.. జూలై 14న విడుదల కానుంది.. ఇదే విషయాన్ని ఐమాక్స్ వద్ద దాదాపు 70 అడుగుల విడుదల తేదీ పోస్టరతో ప్రకటించారు. ఈచిత్రం టీజర్, సాంగ్స్ లాగానే కొత్త పోస్టర్ డిఫరెంట్‌గా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది.. కార్యక్రమంలో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్యతోపాటు చిత్ర దర్శకుడు సాయి రాజేష్, సినిమా నిర్మాత ఎస్‌కెఎన్, కోప్రొడ్యూసర్ ధీరజ్ హాజరయ్యారు.. ఇంటెన్స్ లవ్‌స్టోరీతో అందరినీ నచ్చేఅంశాలతో జూలై 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకురాబోతోంది.

# 'రుద్రంగి' లాంటి సినిమాలు అరుదుగా వస్తాయి: బాలకృష్ణ

సినిమాల్లో విలన్ పాత్రలు, క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలతో సెకండ్ ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టి కెరీర్‌లో బాగానే ముందుకు దూసుకు పోతున్న జగపతిబాబు ఇపుడు మళ్లీ హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. రుద్రంగి అనే సినిమాతో జగపతిబాబు త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబో తున్నారు.. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. మమత మోహన్‌దాస్ , విమలారామన్ ఈసినిమాలో హీరోయిన్లుగానటిస్తున్నారు. జూలై7న సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి ప్రముఖ హీరో నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజర య్యారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. తనకు, రస్మయి గారికి రాజకీయాలు తెలియవు అని, కానీ మా నాన్నగారి ఇన్‌స్పిరేంషన్‌తో వచ్చామన్నారు.. రుద్రంగి లాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయన్నారు. మా నాన్నగారు అలాంటి సినిమాలు చాలా చేశారన్నారు.. ఇపుడు జగపతిబాబు అలాంటి సినిమా చేస్తూ ఉండటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఏదైనా పాత్ర చేసేట పుడు అందులో నటించటం కంటే జీవించటం గొప్ప అన్నారు.. అలాంటి నటుడే జగపతిబాబు అన్నారు.. సినిమా ఇండస్ట్రీ సర్వై వల్ కోసమే మేం ఇంకా పని చేస్తు న్నామని అన్నారు. మమతా మోహన్‌దాస్ ఒక వీర వనిత అన్నారు. క్యాన్సర్ హాస్పిటల్ చైర్మ న్‌గా నాకు తెలుసు అన్నారు.. వాళ్లు ఎంత క్షోభ పడతారు అని కానీ, ఆమె చాలా ధైర్యంగా ఉండే ఎందరిక ఇన్‌స్పిరేషన్‌గా నిలిచా రన్నారు. ఈచిత్రం హిట్




అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జగపతి బాబు మాట్లాడుతూ, బాలకృష్ణగారి లెజెండ్ సినిమానే నాకు మళ్లీ ప్రాణంపోసిం దన్నారు. ఇక హీరోగా మళ్లీ నామూడవ ఇన్నింగ్స్‌కు కూడ బాలయ్యగారు నన్ను సపోర్ట్ చేస్తా రని అనుకుంటు న్నానని అన్నారు. సినిమా కథ అన్నీబావున్నా యని,కానీ బడ్జెట్‌కి నేను సరిపోను అని చెబుతూ వచ్చానని అన్నారు.. కానీ డైరెక్టర్, నిర్మాత చాలా నమ్మకంతో చేశార న్నారు.. ఈసినిమాతో మళ్లీ తనకు మంచి గుర్తింపు వస్తుందని అనుకుంటున్నానని అన్నారు. తెలంగాణ సినిమా అని, అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. ఆశిష్ గాంధీ, చిత్ర హీరోయిన్ గాహ్నవి, దివి, చరిష్మా, మమత మోహన్ దాస్,దర్శకుడు అజయ్ సామ్రాట్, చిత్ర నిర్మాత రస్మయి తదితరులు మాట్లాడారు.

# అల్లరి నరేష్ ఎన్62 మూవీ ముచ్చట్లు

హీరో అల్లరి నరేష్ వెరైటీ సబ్జెక్టు లను ఎంచుకుంటున్నారు. తాజా గా ఆయన 62వ ప్రాజెక్టును అఫీషి యల్‌గా అనౌన్స్‌చేశారు. ఎన్62 చిత్రానికి సుబ్బు మంగదేవి దర్శ కత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించనున్నారు. నరేష్ పుట్టినరోజు సందర్భంగా యూనిట్ స్టైల్ కాన్సెప్ట్ వీడియో ద్వారా చేసినఅనౌన్స్‌మెంట్ ఆకట్టుకుంది.. దర్శకుడు, అల్లరి నరేష్‌కి ఫోన్‌చేసికథ చెప్పటాఇనకి మాస్ బార్‌ను సెలెక్ట్



చేసుకుంటాడు.. లవ్, ఎమోషన్, యాక్షన్, డ్రామా అంశాలతో కూడిన కథ నరేష్‌ని మెప్పించిన తర్వాత సినిమాకు పనిచేసే సాంకేతిక నిపుణులను పరిచయం చేశారు. ఈ కథ చాలాయూనిక్‌గా ఉంటుంది. ఇందులో నరేష్ డిఫరెంట్ పాత్రలో కన్పించనున్నారు.. ఈచిత్రానికి సీతారామం ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తు న్నారు. దర్శకుడు సుబ్బు స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు..హీరో భావోద్వేగ ప్రయా ణంలో సాగే కథ 1990 నేపథ్యంలో ఉంటుంది.సెప్టెంబర్ చివరి నుంచి షూట్‌ను ప్రారంభిం చనున్నారు.




# రికార్డుల వేటలో బాలీవుడ్ బాద్షా!
## అధికమొత్తంలో 'జవాన్' మ్యూజిక్ రైట్స్


బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'జవాన్'.. బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 7న ఈచిత్రం రిలీజ్‌కాబోతోంది.. ఈ సినిమా మ్యూజిక్ రైట్స్‌ను రూ.36 కోట్లకు ప్రముఖ సంస్థ టిసిరీస్ సొంతం చేసుకోవటం టాక్ ఆఫ్ ఆది మూవీ ఇండస్ట్రీగా మారింది.. జవాన్ సినిమా మ్యూజిక్ రైట్స్ సొంత చేసుకోవ టానికి చాలా మంది పోటీపడ్డారు.. అయితే టిసిరీస్ సంస్థ రూ.36 కోట్ల భారీమొత్తాన్ని చెల్లించి హక్కులను



సొంతం చేసుకోవటం విశేషం.. జవాన్ చిత్రం మ్యూజిక్ రైట్స్ కోసం రూ.36 కోట్లు రావటం, సరికొత్త రికార్డు.. దీంతో షారూక్‌ఖాన్ మరోసారి తన స్టార్‌పవర్‌ను ప్రూవ్ చేసుకున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్‌మీడియా వేదికగా 'మెగా ఎక్స్‌క్లూజివ్, జవాన్ సినిమా మ్యూజిక్ రైట్స్‌ను రూ.36 కోట్లకు టిసిరీస్ సొంతం చేసుకుంది. ఇది ఆల్ టైమ్ రికార్డు.. మరోసారి షారూక్ ఖాన్ తన ఆధిపత్యాన్ని చూపించారు.' ..అని తెలియజేశారు. పఠాన్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత షారూక్‌ఖాన్ చేస్తున్న సినిమా కావటంతో జవాన్ మూవీపై భారీగా అంచనాలున్నాయి.. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఇంత భారీ మొత్తానికి మ్యూజిక్ రైట్స్ అమ్ముడుపోవటం మరోసారి సినీ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారింది.

# 'సాక్షి' మూవీ రిలీజ్ డేట్ పోస్టర్

సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ నుంచి మరో హీరో శరణ్‌కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన హీరోగా పరిచయం కాబోతున్న చిత్రం 'సాక్షి'.. శివ కేశనకుర్తి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాను ఆర్‌యు రెడ్డి అండ్ బేబీ లాలిత్య సమర్పణలో రూపొందిస్తు న్నారు.. శ్రీ వెన్నెల క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.3గా మునగాల సుధాకర్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నా రు. ఇదివరకు విడుదల చేసిన సినిమా పోస్టర్, హీరో ఫస్ట్ లుక్ పోస్టర్, విలన్‌గా నటించిన



నాగబాబు పాత్రకు సంబంధించిన పోస్టర్ సినిమా టీజర్‌లకు సోషల్‌మీడియాలో మంచి స్పందన వచ్చింది.. తాజాగా రిలీజ్ డేట్‌పోస్టర్‌ను మాస్ డైరెక్టర్ వివి వినాయక్ విడుదల చేశారు.విజయనిర్మల గారి ఫ్యామిలీ నుంచి శరణ్ హీరోగా వస్తున్నాడని, ఈ సినిమాను సుధాకర్‌రెడ్డి నిర్మిస్తున్నారని అన్నారు. దీనికి వెనుక ఉండి ఆర్‌యురెడ్డి ఎంతగానో సపోర్ట్‌చేస్తున్నారని అన్నారు. ఈమూవీతో శరణ్‌కు మంచి పేరు రావాలని, కొత్త దర్శకుడిగా పరిచయం కాబోతునన శివకు ఈసినిమా హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆర్ యురెడ్డి, నిర్మాత సుధాకర్‌రెడ్డి, హీరో శరణ్, దర్శకుడు శివ మాట్లాడారు. ఈచిత్రంలో హీరోయిన్‌గా జాన్వీర్‌కౌర్ నటిస్తోంది.. నాగబాబు మెయిన్ విలన్‌పాత్రలో కన్పించనున్నారు.

# నా కెరీర్‌లో హయ్యస్ట్ ఓపెనింగ్స్ మూవీ 'స్పై': నిఖిల్

యంగ్ హీరో నిఖిల్ కథానాయకుడిగా ప్రేక్షకులకు మందుకు వచ్చిన చిత్రం స్పై... ప్రముఖ ఎడిటర గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రాజశేఖరరెడి భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది.. తాజాగా విడుదలైన ఈచిత్రంప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్‌హిట్ టాక్ తెచ్చుకుంది. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరోనిఖిల్ మాట్లాడుతూ, ఈచిత్రానికి వరల్డ్‌వైడ్ యునానిమస్‌గా అద్భుతమైన స్పందన



వస్తోందన్నారు. నా కెరీర్‌లో హయ్యస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయన్నారు. సినిమాను ఇంతగా ఆదరించిన ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. నా కెరీర్‌ని మరో మెట్టుపైకి ఎక్కిస్తూ ఓపెనింగ్ కలెక్షన్లు ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అనానరు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముమ్మందు మరిన్నిచిత్రాలు ఇస్తానని ప్రామిస్ చేస్తున్నానని అన్నారు. దర్శకుడు ఈసినిమాను చాలా కొత్తగా ప్రజెంట్ చేశారన్నారు. అందరూ మంచి చిత్రంగా అభినందిస్తున్నారని అన్నారు. శ్రీచరణ్ సంగీతం బాగుందన్నారు. ప్రేక్షకులకు మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో చరణ్‌తేజ్, గ్యారీ బిహెచ్, ఐశ్వర్యమీనన్ తదితరులు మాట్లాడారు.

# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' ఫస్ట్‌లుక్

నేషనల్ అవార్డు విన్నర్, సూపర్‌స్టార్ ధనుష్ భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్' 1930–40 నేపథ్యం లోప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం సత్యజ్యోతి ఫిలింస్ పతాకంపై టిజి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగ రాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. తాజాగా మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. ఫస్ట్‌లుక్‌లో మొదటి



ప్రపంచ యుద్ధం సమ యంలో ఉపయోగించిన లూయిస్‌మెషిన్ గన్‌ని చేతిలో పట్టు కుని యుద్ధభూమిలో కన్పించారు ధనుష్.. పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో ఇంటెన్స్‌లుక్‌లో ఆయన లుక్ టెర్రిఫిక్‌గా ఉంది.. ఈచిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, సందీప్ కిషన్, ప్రియాంక అరుళ్‌మోహన్, నివేదితా సతీశ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తు న్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది..

# 'సిద్ధార్థ్‌రాయ్' టీంకు సుకుమార్ అభినందన

'సిద్ధార్థ్ రాయ్' చిత్రం టాక్ ఆఫ్‌ది టౌన్‌గా హెడ్‌లైన్స్‌లో నిలిచింది. పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు దీపక్ సరోజ్ హీరోగాపరిచయం అవుతున్న చిత్రమిది.. వి.యశస్వీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా స్టార్ డైరెకటర్ సుకుమార్ సిద్ధార్థ్‌రాయ్ టీంను అభినందించారు.. దీపక్ సరోజ్, దర్శకుడు వి.యశస్విని పుష్ప2 సెట్స్‌కి ఆహ్వానించిన సుకుమార్ తన బెస్ట్ విషెస్ అందించారు టీజర్ తనకి చాలా నచ్చిందన్నారు. కంటెంట్ యూనిక్‌గా ఉందని ప్రశంసించారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్‌నెం1గా జయ అడపాక, ప్రదీప్ పూడి , సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మించారు.. రథన్ సంగీతం అందిస్తున్నారు.



# మోడీని మెచ్చుకున్న పుతిన్

## గ్రేట్ ఫ్రెండ్ అంటూ ప్రశంసించిన రష్యా అధ్యక్షుడు



**మాస్కో, జూన్30:** భారత ప్రధాని నరేంద్రమోడీ విధానాలను రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మేకిన్ ఇండియా విధానాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్‌లో ఈ ఇనిషియేటివ్ సత్ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. భారత్‌లోని మన స్నేహితులు, రష్యాకు గొప్ప స్నేహితుడు అయిన ప్రధాని మోడీ కొన్ని సంవత్సరాల క్రితం మేకిన్ ఇండియాను తీసుకువచ్చారు. భారత ఆర్థిక వ్యవస్థలో ఇప్పుడు దీని ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మనం కాకపోయినా మన స్నేహితుడు చేసిందైనా సత్ఫలితాలిస్తుంటే అనుకరించడం తప్పేమీకాదు అని పుతిన్ ప్రశంసించారు. మాస్కోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ మాట అన్నారు. దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్లను ప్రోత్సహించేందుకు ఏర్పాట్లు చేసిన కార్యక్రమంలో ఆయన భారత్‌ను ఉదహరించారు. గతంలో భారత్‌లో రష్యా అంబాసిడర్ డెనిస్ అలిపోవ్ ఇరుదేశాల సంబంధాల గురించి మాట్లాడారు. రష్యా, భారత్ మధ్య ఉన్న వ్యూహాత్మకభాగస్వామ్యం మరింత బలోపేతమవుతుందని వెల్లడించారు. ప్రతిరోజు రష్యా గురించి అంతర్జాతీయ స్థాయిలో అవాస్తవాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు దేశాల మధ్య బంధాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ నిజం ఏమిటంటే రెండు దేశాల మధ్య బంధం మరింత బలోపేతం అవుతూనే ఉంది అని వ్యాఖ్యానించారు.

# వారి వేదన చూసి హృదయం చలించింది



## మణిపూర్ బిష్ణుపుర్‌లో బాధితులను పరామర్శించిన రాహుల్‌గాంధీ

**ఇంఫాల్, జూన్30:** హింసాత్మక ఘటనలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానికంగా పర్యటిస్తోన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం బిష్ణుపుర్‌లోని రెండు పునరావాస శిబిరాలను సందర్శించారు. అక్కడ తలదాచుకుంటోన్న బాధితులను పరామర్శించారు. వారి ఆవేదనతో తన హృదయం చలించిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిస్థాపన అత్యవసరమని పేర్కొంటూ ఈ దిశగా అందరి ప్రయత్నాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మణిపుర్ హింసాకాండ కారణంగా ఆత్మీయులను, ఆస్తులను కోల్పోయిన వారి వేదన హృదయవిదారకంగా ఉంది. ప్రతి ఒక్కరి ముఖం సాయం కోసం అర్థిస్తున్నట్లు కనిపిస్తోంది. శాంతిస్థాపనే ఇప్పుడు రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన విషయం. ప్రజల జీవితాలు, జీవనోపాధికిభద్రత కల్పించడం అత్యవసరం. ఈ దిశగా మన ప్రయత్నాలన్నీ ఏకం కావాలి అని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మణిపుర్‌సమగ్రత సమన్వయ కమిటీ యునైటెడ్ నాగా కన్సిల, ఎస్టీ డిమాండ్ కమిటీ తదితర పౌర సంఘాల సభ్యులతో భేటీ అయ్యారు.

ఇదిలా ఉండగా రాహుల్‌గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్న విషయం తెలిసిందే. ఘర్షణలకు కేంద్ర బిందువైన చురాచంద్‌పుర జిల్లాకు బయల్దేరిన ఆయన్ను మార్గమధ్యంలో పోలీసులు నిలువరించారు. దీంతో ఆయన రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్‌లో చురాచంద్‌పురకు చేరుకున్నారు. అక్కడి పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న వారిని పరామర్శించారు. నేడు బిష్ణుపుర్‌లో పర్యటిస్తున్నారు. మరోవైపు రాహుల్ మణిపుర్ పర్యటనపై బిజెపి నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇదిలా ఉంటే రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్‌నేతలు రాష్ట్ర గవర్నర్ అనసూయ ఉయికీని కలిసి చర్చలుజరిపారు. రాష్ట్రంలో శాంతిభద్రలపరిస్థితిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, శాంతిసామరస్య వాతావరణం నెలకొల్పేందుకు రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించడంపై అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మ విమర్శలు గుప్పించారు. విలేకరులతో మాట్లాడిన ఆయన రాహుల్‌గాంధీ మీడియా ద్వారా ప్రచారం పొందే ఉద్దేశంతోనే రాష్ట్రపర్యటనకు సిద్ధమయ్యారని ఆరోపించారు. రాష్ట్రానికి కావాల్సింది శాంతియుతమైన వాతావరణమే తప్ప రాజకీయ నాయకుల ప్రచారం కాదని దుయ్యబట్టారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ నేత రాష్ట్రానికి వెళ్లి ఆందోళనలకు ఆజ్యం పోస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్న రాహుల్ ప్రయత్నాలు ఫలించవని అన్నారు. రాజకీయ నాయకులెవరూ పర్యటన పేరుతో పరిస్థితులను తీవ్రతరం చేయకూడదని ఇలాంటివి దేశ భద్రతకు భంగం కలిగిస్తాయన్నారు. చుర్‌చంద్‌పుర్‌లోని సహాయ శిబిరాల్లో ఉన్న బాధితులను పరామర్శించేందుకు బయలుదేరిన రాహుల్‌కాన్వాయ్‌ని పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఆందోళనలు జరుగుతున్న సమయంలో రోడ్డుపై కాన్వాయ్‌లో వెళ్లడం కాంగ్రెస్ నేత భద్రతకు మంచిదికాదని హెలికాప్టర్ ద్వారా చుర్‌చంద్‌పర్‌కు చేరుకోవాలని సూచించారు. అయినా రాహుల్ మొండిగా రోడ్డుమార్గంలోనే ప్రయాణించారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

### నేటి నుంచి వారం పాటు

## యోగీ సర్కార్ 'వన్ ట్యాప్-వన్ ట్రీ క్యాంపెయిన్'



**లక్నో, జూన్ 30:** ఉత్తరప్రదేశ్‌లో అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం యోగి ఆదిత్యనాథ్ సర్కార్ చర్యలు చేపడుతోంది. భారీ ఎత్తున సాగుతున్న అభివృద్ధి కారణంగా పర్యావరణానికి ఎలాంటి నష్టం లేకుండా అంతే భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతోంది. నేటి నుంచి వారం రోజుల పాటు రాష్ట్రంలో కోట్లాది మొక్కలు నాటే వన్ ట్యాప్-వన్ ట్రీ ప్రచారాన్ని యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించబోతున్నారు. ఉత్తర ప్రదేశ్ లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం జులై 1 నుంచి రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 'ఒక కుళాయి-ఒక చెట్టు' ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఈ ద్విముఖ ప్రచారం గ్రీన్ కవర్‌ను విస్తరించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఏకకాలంలో కుళాయి నీటిని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. జులై మొదటివారంలో గ్రామీణ ప్రాంతాల్లో ఐదు లక్షలకుపైగా మొక్కలు నాటాలని, సురక్షిత మంచినీటిని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జులై 1 నుంచి 7వ తేదీల మధ్య జలసమితులు, ఇతర సంస్థలచే భారీస్థాయిలో ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించాలని యుపి ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా, బ్లాక్, గ్రామ పంచాయతీ స్థాయిలలో ప్లాంటేషన్ డ్రైవ్‌లను నిర్వహించే పనిని జల సమితులకు, ఇతర సంస్థలకు అప్పగించారు. సంస్థల సభ్యులు పర్యావరణ ఆధారిత కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే పర్యావరణం, నీటిని పొదుపు చేయడం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తారు. జలసమితులు కలుసిత నీటి వల్ల వచ్చే వ్యాధులు, నివారణ పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాయని, అలాగే వర్షపునీటిని సంరక్షించే పద్ధతులపై అవగాహన కల్పిస్తాయని ప్రభుత్వం ప్రకటించింది. జల్-శక్తి మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం వర్ష మానంపై శ్రద్ధ చూపుతుందన్నారు.

### 30 గంటల్లో 200 మిల్లీమీటర్ల వర్షపాతం

## భారీ వర్షాలకు తొమ్మిది మంది మృతి

### ఎనిమిది జిల్లాల్లో విధ్వంసం, తొమ్మిది జిల్లాలకు మళ్లీ హెచ్చరిక



**అహ్మదాబాద్,జూన్ 30:** భారీ వర్షాలు గుజరాత్‌లోనిఅనేక ప్రాంతాలను జలమయం చేసాయి. 200 మిల్లీమీటర్లమేర కురిసిన వర్షాలు గడచిన 30 గంటల్లో ఆ ప్రాంతాలప్రజలను అతలాకుతలంచేసాయి. వర్షాలకారణంగా వివిధ ప్రాంతాల్లో గడచిన రెండురోజుల్లో తొమ్మిది మంది చనిపోయారు. భారత వాతావరణశాఖ భవిష్యత్తు అంచనాలను పేర్కొంటూ శని, ఆది,సోమవారాల్లోకూడా వర్షాలుంటాయని ప్రకటించింది. జునాగఢ్, జామ్‌నగర్, మోర్బి, కచ్, సూరత్, తాపి జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా సాధారణ జనజీవితం దుర్భరం అయింది. అనేక నగరాలు,పట్టణాల్లోకూడా లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం అనేక ప్రాంతాల్లో రోడ్లు కట్ అయ్యాయి. భారీ వర్షాలతో రోడ్లు కోతకు గురయ్యాయి. రాకపోకలకు వీలులేనివిధంగా మారాయి. మొత్తం 37 తాలుకాలు 100 మిల్లీమీటర్లకుపైబడిన వర్షపాతం నమోదయింది. తాపి జిల్లాలోని వ్యారా తాలూకాలో 299 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. వ్యారా తర్వాత జునాగఢ్ సిటీలో 298, తాపిజిల్లాలోని వాలడ్ తాలూకాలో 288, మహువా సూరత్‌లో 256, జామ్‌నగర్‌సిటీలో 236, సూరత్‌లోని బార్డోలిలో 223 మిల్లీమీటర్లు, జునాగఢ్‌లోని మేందర్దాలో 207 మిల్లీమీటర్లు, తాపిజిల్లాలోని దోల్వాన్ ప్రాంతంలో 206 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్రంలో 15 తాలూకాల్లో 40 మిల్లీమీటర్లకుపైబడిన వర్షం నమోదుఅయింది.ఒక్క శుక్రవారం రోజే ఉదయం ఆరునుంచి రాత్రి 12 గంటల్లోపు భారీ వర్షం ప్రజలను కుదిపేసింది. జామ్‌నగర్‌జిల్లాలోని జామ్‌నగర్ తాలూకాలో 177 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. దీనితో జామన్‌నగర్ సిటీలో పెద్ద ఎత్తున వర్షపునీరు నిలిచిపోయింది. గాంధీనగర్, ఖేడా, అహ్మదాబాద్, ఆనంద్, వదోదర, భారుచ్, సూరత్, నవ్‌సారి, వసల్డ్ జిల్లాలో శనివారంనుంచి భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అదే తీరు ఆది,సోమవారాల్లోకూడా ఉంటుందని తేల్చింది. గడచిన రెండుఒజుల్లో తొమ్మిది మందిచనిపోయారు. పంచమహల్ జిల్లాలో నలుగురుచిన్నారులు మృతిచెందారు. ఆనంద్‌ప్రాంతంలో ఇద్దరుచనిపోయారు. వీరితోపాటు జామ్‌నగర్, అర్వాల్లి జిల్లాల్లో ఇద్దరు వర్షపునీటిలో కొట్టుకునిపోయారు. అమ్రేలిజిల్లాలోని లాఠి తాలూకాలో మరో మహిళ వర్షపునీటిలో కొట్టుకొనిపోయింది.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లోనే ఉమ్మడి పౌరస్మృతి బిల్లు



**న్యూఢిల్లీ,జూన్ 30:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనేఉమ్మడి పౌరస్మృతి బిల్లును ప్రవేశపెట్టేందుకు ఎన్‌డిఎప్రభుత్వం సిద్ధంచేస్తోంది. ఇందుకోసం ఏర్పాటయిన పార్లమెంటరీ స్థాయీ సంఘం వచ్చేనెల మూడు గంటలకు సమావేశం అవుతోంది. లాకమిషన్ ప్రతినిదులు, న్యాయశాఖ ప్రతినిధులను హాజరయి తమ సిఫారసులను వెల్లడించాలనికోరింది. అలాగే స్థాయీ సంఘంలోని లీగల్‌ప్యానెల్ వారి అభిప్రాయాలను తీసుకుంటుంది. వివిధ వర్గాలకు చెందిన నిపుణులు అందించిన అభిప్రాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటుంది. ఇప్పటికిప్పుడు లాకమిషన్ తన నివేదికను అందచేసింది. ఈనెల 14వ తేదీనే లాకమిషన్ ఇందుకు సంబంధించి 56వేలకుపైగా వివిధ సిఫారసులు, అభిప్రాయాలు అందినట్లు కమిషన్ ఛైర్మన్ తెలిపారు. అయితే అనేక ముస్లిం సంఘాలు, అఖిలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా ఉమ్మడిపౌరస్మృతిని వ్యతిరేకిస్తూ ముసాయిదాలను రూపొందించాయి. ఈ ముసాయిదాలను కూడా లాకమిషన్, స్థాయీ సంఘాలకు రెండుమూడురోజుల్లోనే అందచేస్తుంది. అఖిలభారతీయ సంత్ సమితి కూడా తన ముసాయిదాను అందచేస్తోంది. ఈ సంఘం ఉమ్మడి పౌరస్మృతికి సానుకూలంగా స్పందించింది. ఈ బిల్లు అమలు ప్రాధాన్యత ఎంతో అవసరమని, తక్షణమే అమలుకావాల్సిన అవసరం ఉందని స్పష్టంచేసింది. ముస్లిం పర్సనల్ లాబోర్డు ప్రతినిధి నియాజ్ ఫరూఖీ మాట్లాడుతూ ఉమ్మడిపౌరస్మృతిని ఎంతమాత్రం అమలుచేయకూడదని, అంతకుముందు 21వ లాకమిషన్ నివేదికనుకూడా పరిగణనలోనికి తీసుకోవాలని స్థాయీ సంఘానికి నివేదించారు. 140 కోట్ల జనాభాలో అందరినీ కవర్‌చేయలేదని, తగినంత వ్యవధిని కూడా ఇవ్వలేదని అన్నారు. ఎఐఎంపిఎల్‌బి వివిధ సంస్థలతో సుదీర్ఘంగా చర్చించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వివి ప్రతిపక్ష పార్టీలను కూడా సంప్రదించామని, మా డిమాండ్లను వారివద్దప్రస్తావించామన్నారు. పార్లమెంటులోప్రవేశపెడితే తీవ్రంగా వ్యతిరేకిస్తామని చెప్పారు.ప్రజాఫిర్యాదులు, న్యాయశాఖ,న్యాయం విభాగాలపై నియమించిన పార్లమెంటరీ స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా బీహార్ మాజీ డిప్యూటి సిఎం సుశీల్‌మోడీ వ్యవహరిస్తున్నారు. 30 మందిఎంపిలు ఈ కమిటీలో విభిన్నపార్టీలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. యుసిసిపై చర్చకు వీరందరికీ ఆహ్వానాలు పంపించి విధిగా హాజరుకావాలనికూడా స్థాయీ సంఘం ఛైర్మన్‌హోదాలో లేఖలురాసారు. బిఎస్‌పి ఎంపి మాలూక్‌నాగర్ తాను హాజరవుతానని చెప్పారు. బిఎస్‌పి వ్యతిరేకించడంలేదని స్పష్టంచేసారు. కమిటీ చీఫ్ సుశీల్‌మోడీ మాట్లాడుతూ సమావేశానికి ముందు మాట్లాడటం సహేతుకం కాదని అన్నారు. మూడునాలుగురోజుల్లోనే

ఈ బిల్లుపై వివిధ వర్గాల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని ఒక తుది అభిప్రాయానికి రాగలమని అన్నారు. అన్నింటినీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లోనే పొందుపరుస్తామని మోడి చెప్పారు.

## సిఎం రాజీనామాపై మణిపూర్‌లో హైడ్రామా

### రాజీనామాకు సిద్ధమై, వెనక్కి తగ్గిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్



**ఇంఫాల్, జూన్30:** జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉద్రిక్త పరిస్థితులకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్‌సింగ్ రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ నిర్ణయాన్ని మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకించడంతో చివరి నిమిషంలో ఆయన మనసు మార్చుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను రాజీనామా చేయడంలేదని బీరేన్‌సింగ్ ట్విటర్‌లో వెల్లడించారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ రాజీనామా చేయనున్నట్లు ఈ ఉదయం నుంచి వార్తలు వచ్చాయి. మధ్యాహ్నం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ అనసూయ ఉకియ్‌తో భేటీ కానున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చాయి. ఈ వార్తలు బయటకు రాగానే సిఎం నివాసానికి మహిళా మద్దతుదారులు పోటెత్తారు. ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని నినాదాలు చేశారు. తాము సిఎంను వెళ్లనివ్వబోమంటూ మానవహారంలా ఏర్పడ్డారు. ఈ క్రమంలోనే మధ్యాహ్నం ఇంఫాల్‌లోని తన నివాసం నుంచి కాన్వాయ్‌లో బయటకు వచ్చిన సిఎం బీరేన్‌సింగ్ మద్దతుదారులకు అభివాదం చేశారు. అయితే కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా మహిళలు ఆయనను అడ్డుకున్నారు. దీంతో ఆయన తిరిగి తన నివాసం లోపలికి వెళ్లిపోయారు. ప్రజల నుంచి వస్తున్న మద్దతు చూసి ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఈ క్రమంలోనే చించేసిన రాజీనామా పత్రాలు కనిపించడం గమనార్హం. వీటిని మహిళా మద్దతుదారులు చించినట్లు కొన్ని వీడియోలు బయటికొచ్చాయి. సిఎం చేతుల్లోని రాజీనామా లేఖను లాక్కుని వారు చించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇంఫాల్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. రిజర్వేషన్‌ల విషయంలో మైతేయ్, కుకీల మధ్య వైరం మొదలైంది. ఈక్రమంలోనే మే 3వ తేదీన జరిగిన గిరిజన సంఘాభావ ర్యాలీ హింసాత్మకంగా మారడం ఘర్షణలకు బీజం వేసింది. అప్పటి నుంచి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. నేతల ఇళ్లకు నిప్పంటించడం, మూకదాడులకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయి. దాదాపు 50 రోజులకు పైగా కొనసాగుతున్న అల్లర్లలో దాదాపు 120 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వేల మంది సైన్యం, ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. పరిస్థితులు అదుపులోకి తెచ్చేందుకు ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధించారు. అయినా ఇప్పటికీ పలు చోట్ల అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన కేంద్రం ఉద్రిక్తతలను చల్లార్చేందుకు పలు కమిటీలు ఏర్పాటు చేసింది. మరోవైపు రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులకు ప్రభుత్వ వైఫల్యమే కారణమనే విమర్శలు వ్యక్తమవుతూన్నాయి. దీంతో బీరేన్‌సింగ్ రాజీనామా చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో అధిష్టానం ఆయనను వైదొలగాలని సూచించినట్లు వార్తలు వచ్చాయి.

## కేంద్రం 27వ విడత ఎన్నికల బాండ్ల జారీ

### ఎస్‌బిఐ శాఖల్లో జులై 3నుంచి 12వరకూ ఇష్యూ

**న్యూఢిల్లీ,జూన్ 30:** కేంద్ర ప్రభుత్వం శుక్రవారం 27వ విడత ఎన్నికల బాండ్ల జారీకి ఆమోదం తెలిపింది. వచ్చేనెల 3వ తేదీనుంచి ఈ బాండ్లు జారీ అవుతాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ, మిజోరామ్‌లలో ఎన్నికలు జరగనున్నందున అందుకు అనుగుణంగానే ఈ ఎన్నికల బాండ్లు జారీచేసేందుకునిర్ణయించింది. రాజకీయ పార్టీలకు నగదురూపంలో కాకుండా బాండ్లరూపంలో విరాళాలు ఇచ్చేందుకు వీలుగా ప్రత్యామ్నాయ మార్గం కింద ఎలక్టోరల్ బాండ్లను ఎన్‌డిఎప్రభుత్వం అమలుకు తెచ్చినసంగతి తెలిసిందే. భారతీయ స్టేట్‌బ్యాంకు ఇందుకు సంబంధించి బాండ్లను జారీచేస్తుంది. జులై 3నుంచి 12వ తేదీవరకూ 29 అధీకృత శాఖల్లో ఈ ఎన్నికల బాండ్లు అమలులో ఉంటాయి. మొదటిసారిగా 2018 మార్చి 1నుంచి 10వరకూ జారీ అయ్యాయి. బెంగళూరు, లక్నో, సిమ్లా, డెహ్రాడూన్, కోల్‌కత్తా, గువాహతి, చెన్నై, పాట్నా, న్యూఢిల్లీ, చండీఘర్, శ్రీనగర్, గాంధీనగర్, భోపాల్, రాయ్‌పూర్, ముంబయి ఎస్‌బిఐ శాఖల్లో వీటిని జారీచేస్తారు. దేశంలో ఈ బాండ్ల జారీకి ఒకే ఒక్క బ్యాంకుగా భారతీయ స్టేట్‌బ్యాంకునిలిచింది. జారీచేసిన తేదీనుంచి 15రోజుల్లోపు వాటిని నగదురూపంలోకి మార్చుకోవాలి లేదా బ్యాంకుల్లో సంబంధిత పార్టీ ఖాతాకు జమచేసుకోవాల్సి ఉంటుంది. గడువు మగిసిన తర్వాత బాండ్లు డిపాజిట్‌చేసినా ఎలాంటి చెల్లింపులు ఉండవు.

భారతీయ పౌరులు,ల లేదా వారి సంస్థలు, భారత్‌లోస్థాపించిన వ్యవస్థలు ఈ బాండ్లను కొనుగోలుచేసేందుకు అర్హులని కేంద్రం ప్రకటించింది. రిజిస్టరు అయిన రాజకీయ పార్టీలు గడచిన లోక్‌సభ ఎన్నికలు, లేదా అసెంబ్లీ ఎన్నికల్లో ఒకటిశాతంకు తక్కువకాకుండా ఓట్లను సాధించినట్లయితే ఆ పార్టీలు మాత్రమే ఎన్నికల బాండ్లరూపంలో నిధులు స్వీకరించేందుకు అర్హత కలిగి ఉంటాయని ఎన్నికల సంఘం ప్రకటించింది.

## మంత్రి డిస్మిస్ ఉత్తర్వులు ప్రస్తుతానికి పెండింగ్

### అటార్నిజనరల్‌ను సంప్రదించిన గవర్నర్ కార్యాలయం

**చెన్నై, జూన్ 30:** తమిళనాడులో అరెస్టు అయిన అబ్కారీశాఖ మంత్రి సెంథిల్‌బాలాజీని మంత్రివర్గంనుంచి డిస్మిస్‌చేసిన ఉత్తర్వులను ప్రస్తుతానికి గవర్నర్ కార్యాలయం పెండింగ్‌లో ఉంచింది. తమిళనాట రాజకీయాల్లోనే మొదటిసారిగా ముఖ్యమంత్రిని ఎంతమాత్రం సంప్రదించకుండా గవర్నర్ ఒక మంత్రిని డిస్మిస్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని తాము సుప్రీంకోర్టుకువెళతామని తమిళనాడుముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. రాజ్యాంగంలో గవర్నర్‌కు ముఖ్యమంత్రిని సంప్రదించకుండా ఉత్తర్వులు ఏకపక్షంగా జారీచేసే అధికారాలు ఎక్కడా లేవనిగవర్నర్ ఉత్తర్వులను సవాల్‌చేస్తామని ప్రకటించారు. అలాగే సెంథిల్ బాలాజీ ప్రస్తుతంక్రిమినల్ కేసుల్లో ఉన్నారని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్‌కేసులు నమోదుచేసినందున మంత్రిపదవిలో కొనసాగేందుకు అనర్హుడని పేర్కొంటూ బాలాజీని మంత్రివర్గంనుంచి డిస్మస్‌చేస్తు గవర్నర్ ఆర్‌ఎస్ రవి ఉత్తర్వులు జారీచేసారు. అయితే భారీ ఎత్తున నిరసన ఎదుర్కొన్న గవర్నర్ తర్వాత అటార్నిజనరల్‌ను కూడా సంప్రదించడం, న్యాయకోవిదుల సలహామేరకు ప్రస్తుతం ఆ ఉత్తర్వులను అమలుకాకుండా అలాగే ఉంచుతున్నట్లు గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతానికి మంత్రివర్గంలో బాలాజీ కొనసాగుతున్నట్లే భావిస్తామని వెల్లడించింది. అయితే తమిళనాడు ప్రభుత్వం మాత్రం వాస్తవ ఉత్తర్వులను బేఖాతరుచేస్తామని, అంతేకాకుండా సుప్రీంకోర్టులో సవాల్‌చేస్తామని ప్రకటించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ గవర్నర్‌కు మంత్రిని డిస్మిస్‌చేసే అధికారాలు లేవని, తాము న్యాయపరంగా సవాల్ చేస్తామన్నారు. డిఎంకె నేత ఎ శరవణన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని తక్కువచేసి చూస్తున్నారని విమర్శిస్తూ రాష్ట్ర గవర్నర్‌కు రాజ్యాంగమే ఒక బైబిల్, గీత, ఖురాన్ వంటిదని అటువంటిది రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మంత్రిని ఎలా డిస్మిస్‌చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆయన రాజకీయ మాస్టర్లనుప్రసన్నంచేసుకునేందుకే ఉత్తర్వులు జారీచేసారని, ఆయన ఉత్తర్వులు చెత్తబుట్టలోకే వెళతాయని డిఎంకెనేత ఎద్దేవాచేసారు.



## అల్లర్లతో అట్టుడికిపోతున్న ఫ్రాన్స్

### 875 మంది అరెస్టు, 249 పోలీసులకు గాయాలు

**పారిస్,జూన్ 30:** పారిస్‌లో చెలరేగిన అల్లర్లలో ఇప్పటివరకూ 875 మందిని అరెస్టుచేసారు. నిరసనకారులు పోలీసులతో అనేక నగరాల్లో ఘర్షణలకు దిగారు. పాఠశాలలు, షాపులు, బ్యాంకులను దగ్ధంచేస్తూ భారీ విధ్వంసం సృష్టించారు. వీరిలో అత్యధికులు 14 నుంచి 18 ఏళ్లలోపువారే. రాత్రికిరాత్రే రెచ్చిపోవడంతో అందరినీ ఫ్రాన్స్‌పోలీసులు అరెస్టులుచేసారు. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకూ 249 మందిపోలీసులు కూడా గాయపడినట్లు తేలింది. అధ్యక్షుడు బ్రెస్సెల్స్ ట్రిప్‌లో ఉన్నప్పటికీ కుదించుకుని వెంటనే ఫ్రాన్స్‌కు తిరిగివచ్చారు. పోలీసులు ఒక టీనేజర్‌ను కాల్చివేసారన్న ఒక్కసంఘటనతోనే ఫ్రాన్స్ అల్లర్లతో అట్టుడికిపోయింది. అంతర్గతవ్యవహారాలమంత్రి గెరాల్డ్ డార్మనిన్ మాట్లాడుతూ 40వేల మంది అధికారులు ఎలైట్ రైడ్, జిఐజిఎన్‌యూనిట్లను రంగంలోకి దించామని, అశాంతిని కట్టడిచేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలనికోరినట్లు తెలిపారు. అయితే నిరసనకారులు మున్సిపల్ భవనాలు, టౌన్‌హాళ్లు, లైబ్రరీలు వంటి వాటిని మార్సెల్లీలో భారీ ఎత్తున దగ్ధంచేసినట్లు పోలీసులు గుర్తించారు. రానున్న రోజుల్లో పట్టణప్రాంతాల్లో ఈ హింస మరింతగా కొనసాగేటట్లు కనిపిస్తోంది. ప్రభుత్వ చిహ్నాలు, పోలీసులపైనే వీరి దమనకాండను కొనసాగించాలని ఆందోళనకారులు టార్గెట్‌గాపెట్టుకున్నారు.

17 ఏళ్ల నాహెల్ అనేయువకుడిని నాన్‌టెర్రెలో పోలీసులు కాల్చిచంపారన్న ఆరోపణలతో ఈ అల్లర్లుప్రారంభం అయ్యాయి. అప్పటికే సుదీర్ఘకాలంగా పోలీసులు హింసపై అందుతున్న ఫిర్యాదులకు తోడు ఒక్కసారిగా వర్ణవివక్ష ఆందోళనలు పెరిగిపోయాయి. పోలీస్ శాఖలోకూడా వర్ణవివక్ష ఎక్కువ ఉందన్న ఆరోపణలున్నాయి. హత్యకు గురయిన నాహెల్ తల్లి మౌనియా మాట్లాడుతూ తాను పోలీసులను నిందించలేనని, తన కుమారుడిని పొట్టనపెట్టుకున వ్యక్తినే తాను శపిస్తానని చెప్పింది. 38 ఏళ్ల అధికారి ఇందుకు బాధ్యుడని ఆమె వెల్లడించింది. అకారణంగా తన కుమారుడిని అదుపులోకి తీసుకుని హింసించారని, ఒకవిధంగా చెప్పాలంటే మానవ వధను నిర్వహించారని ఆమె ఆరోపించింది.

## టైటాన్ పేలిపోయి పదిరోజులైనా కాలేదు

### టైటానిక్ శకలాలు చూసొద్దాం రండి అంటూ యాడ్ ఇచ్చిన ఓషన్ గేట్!

**వాషింగ్టన్, జూన్ 30:** మునిగిపోయిన టైటానిక్ ఓడను చూసేందుకు వెళ్లి సముద్ర గర్భంలో టైటాన్ మినీ జలాంతర్గామి పేలిపోయిన విషయం విదితమే. ఈ ఘటన జరిగి 10 రోజులైనా కాలేదు, ఇంకా శకలాల వెలికితీత, దర్యాప్తు కొనసాగుతోంది. ఇంతలోనే మళ్లీ టైటానిక్ శకలాలు చూసొద్దాం రండి' అంటూ ఓషన్ గేట్ సంస్థ ప్రకటన ఇచ్చింది. వచ్చే యేడాది రెండు ట్రిప్‌లు నిర్వహిస్తున్నామని ఓషన్‌గేట్ తమ వెబ్‌సైట్‌లో యాడ్ ఇచ్చింది. ఓషన్ గేట్ వెబ్‌సైట్ ప్రకారం, 2024 జూన్ 12వ తేదీ నుంచి జూన్ 20 మధ్య, అలాగే జూన్ 21 నుంచి జూన్ 29 మధ్య రెండు ట్రిప్పులు ప్లాన్ చేసినట్లు ఓషన్‌గేట్ కంపెనీ ఆ ప్రకటనల్లో పేర్కొంది. టిక్కెట్ ధరను 2,50,000డాలర్లుగా ప్రకటించింది. అయితే అది టైటాన్‌లోనా? ఇంకో సబ్‌మెర్సిబుల్‌లోనా? అనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. పైగా సబ్ పైలట్ పొజిషన్ కోసం కూడా యాడ్ ఇచ్చింది. అమెరికాకు చెందిన టూరిజం కంపెనీ ఓషన్‌గేట్..ఇటీవల టైటానిక్ ఓడ దగ్గరికి కొందరిని తీసుకెళ్లింది. అయితే సముద్రంలో జరిగిన ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. కంపెనీ సిఇఒ స్టాక్‌టన్ రష్ కూడా దుర్మరణం పాలయ్యారు. కానీ అనూహ్యంగా కంపెనీ మళ్లీ టైటానిక్ టూర్‌ను నిర్వహించేందుకు రెడీ కావడంతో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇక టైటాన్ మినీ జలాంతర్గామి శకలాలను సముద్ర గర్భం నుంచి ఒడ్డుకు చేర్చినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్ దళాలు వెల్లడించాయి.



## యుద్ధభూమిలో తాపీగా శాండ్‌విచ్‌తో యువకుడి మజా!

**పారిస్, జూన్30:** పోలీసుల కాల్పుల్లో 17 యేళ్ల యువకుడి మరణం ఫ్రాన్స్ మొత్తాన్ని కల్లోలం చేస్తోంది. దాదాపు రెండు రోజులుగా దేశం మొత్తం ఆందోళనలు మిన్నంటాయి. పారిస్ శివార్లలో డిఫెన్స్ డిస్ట్రిక్ట్ వద్ద నాంటెర్రె అనే ప్రదేశంలో నిన్న నిరసనకారుల, పోలీసుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ సమయంలో ఆందోళనకారులు అక్కడే ఉన్న సామగ్రికి నిప్పు పెట్టి భద్రతా దళాలపైకి గాజుసీసాలు, రాళ్ల వంటివి విసిరారు. అదే సమయంలో భద్రతా దళాలు కూడా ఓ భవనం వద్దకు చేరి ఆందోళనకారులను అదుపు చేసే యత్నాలు చేశాయి. ఈ గొడవ జరుగుతున్న ప్రదేశం మధ్యలో రోడ్డుపై ఉన్న ఓ గట్టుపై కూర్చొని ఓ వ్యక్తి తాపీగా శాండ్‌విచ్ ఆరగిస్తున్నాడు. ఘర్షణలో గాయపడతాననే భయం అతడిలో ఏ మాత్రం లేదు. అతడికి కొన్ని అడుగుల దూరంలోనే ఆందోళనకారులు నిప్పుపెట్టారు. ఈ తతంగం మొత్తాన్ని సమీప భవనంపై నుంచి ఓ వ్యక్తి చిత్రీకరించి ఆన్‌లైన్‌లో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది. పోలీసు కాల్పుల్లో నహేల్ అనే అల్జీరియా యువకుడి మరణం తర్వాత తలెత్తిన అల్లర్లుకొనసాగుతున్నాయి. ఘటన జరిగిన నాటి రాత్రి పారిస్ శివారు ప్రాంతాల్లోనే చోటుచేసుకున్న ఈ అల్లర్లు దేశమంతా పాకాయి. పలు భవనాలు, వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఆందోళనల్లో పాల్గొన్న వారిలో యువతే ఎక్కువగా ఉన్నారు. దీంతో పారిస్ శివారులోని క్లామర్ట్ పట్టణంలో కర్ఫ్యూ విధించారు. మరోవైపు యువకుడిపై కాల్పులు జరిపిన పోలీసు అధికారి ప్రాసిక్యూషన్ ప్రారంభమైంది. అతడిపై హత్యాభియోగాలు నమోదయ్యాయి. ఆందోళనకారులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో పాఠశాలలకు, పోలీస్ స్టేషన్లకు, టౌన్‌హాల్స్‌కు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. దాదాపు 100 ప్రభుత్వ భవనాలకు నష్టం వాటిల్లింది.



## ఇంటర్నెట్ బంద్ రూ.15,590 కోట్ల నష్టం!

**ఇంఫాల్, జూన్ 30:** ఇటీవల మణిపూర్, పంజాబ్‌లో అల్లర్ల కారణంగా కొద్దిరోజులు ఇంటర్నెట్ బంద్ చేయడం వల్ల భారత ఆర్థికవ్యవస్థకు 2023 ప్రథమార్థంలో దాదాపు రూ.15,590 కోట్లు నష్టం వాటిల్లిందని ఒక నివేదిక తెలిపింది. అలాగే దాదాపు రూ.968 కోట్ల విదేశీ పెట్టుబడులను కోల్పోవడంతో పాటు, 21వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోయారని ఇంటర్నెట్ సొసైటీ అభివృద్ధి చేసిన నెట్‌లాస్ నివేదిక పేర్కొంది. తరుచూ ఇలా ఇంటర్నెట్ బంద్ చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సొసైటీ తెలిపింది. ఇక ప్రాంతంలో అల్లర్లు, గొడవల సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి అవుతుందని భావించి ప్రభుత్వాలు కొద్దికాలం పాటు ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తాయి. దీంతో ఇంటర్నెట్ లేని కాలంలో నిరుద్యోగిత పెరిగి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కోల్పోయి, వ్యాపారులకు, కస్టమర్లకు మధ్య కమ్యూనికేషన్ తగ్గి ఆర్థిక నష్టాలు పెరుగుతాయని నివేదిక తెలిపింది. దేశ ఆర్థిక వ్యవస్థ, పౌర సమాజం, ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలపై అవి కలిగించే నష్టాన్ని బట్టి ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను అముల చేయకుండా చూడాలని సంస్థ ప్రభుత్వాలను కోరింది. ఇంటర్నెట్ సొసైటీ అనేది ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ బంద్ కారణంగా సంభవించే ఆర్థిక పరిణామాలను అంచనా వేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా భారత్ పదే పదే ఇంటర్నెట్ షట్‌డౌన్‌లను చేయడం ద్వారా తన స్వంత ఆర్థిక పురోగతిని అడ్డుకునే ప్రమాదం ఉందని సొసైటీ పేర్కొంది.

# ఎమ్మెల్యే ధర్మశ్రీకి గడప గడపకు చుక్కెదురు

## - ప్రభుత్వ విప్ కరణంను అడ్డుకున్న గిరిజనులు
## - రోడ్డు మీదే బైఠాయించిన గిరిజన మహిళల నిరసన

**విశాఖపట్నం, జూన్ 30, ప్రభాతవార్త** తమ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాల్ని అడ్డుకోవాలంటూ గిరిజన మహిళలు ఆందోళనకు దిగారు. రోడ్డుపైనే బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో వోడవరం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పేరిట రోలుగుంట మండలం రత్నంపేట ఎస్సీ కాలనీ వెళ్లే నేపథ్యంలో కరణం ధర్మశ్రీని అడ్డుకున్నారు. తమ ప్రాంతంలో గిరిజనేతరులకు సాగు పట్టాలిచ్చారని తహసీల్దార్ వెంకటేశ్వరరావు రియల్టర్లతో కుమ్మక్కై పోయారని ఆరోపించారు. అధికారులకు ఆధారాలతో సహా విన్నవించినా ఫలితం లేదంటూ ప్లకార్డులు పట్టుకుని నినదించారు. దీంతో ధర్మశ్రీ అక్కడి అధికారులను పిలిచి వివరణ కోరారు. అయినా బాధితులు వినకపోవడంతో తక్షణమే తాను జిల్లా జాయింట్ కలెక్టర్ తో విచారణ జరిపిస్తానని హామీ ఇవ్వడంతో దళిత గిరిజన మహిళలు, నేతలు శాంతించారు. రోలుగుంట మండలం ససనలపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 2 నుంచి 6 వరకు 8లలో కూడా 50మంది దళిత గిరిజనుల ఇతర పేదలు 28ఎకరాల్లో నాలుగు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారు. జీడీ , చెరుకు నీలగిరి పంటలు వేసి జీవనం సాగిస్తున్నారు. ఈ భూములపైనే వారంతా ప్రధానం గా ఆధారపడి బతుకుతున్నారు. గత సెప్టెంబర్ లో ప్రారంభమైన జగనన్న భూ సర్వే ద్వారా తమకు ఆనందంగా జరుగుతుందని అంతా భావించారు. తమకు సాగు పత్రాలివ్వాలంటూ సర్వేపట్నం గ్రామానికి గతేడాది నుంచి అడుగుతూ వస్తున్నారు. అయినా ఎలాంటి విచారణ జరపలేదు సర్వేలో నిర్ధారించినా నిబంధనల్ని మాత్రం అమలు చేయలేదు. 9 (2), 10 (1) నోటీసులు కూడా జారీ చేయలేదు ఇంత జరుగుతున్నా ఇక్కడ అధికారులు కనీసం గ్రామ సభ కూడా పెట్టలేదని ఇదిలా ఉంటే సాగులో ఉన్న వారికి కాకుండా గిరిజనేతరులైన భగవాన్ మైధిలి వల్లాకొండ హిమాలత తదితరులకు మాత్రం నిబంధనలకు విరుద్ధంగా తహసీల్దారు పత్రాలిచ్చారు. వెబ్ ల్యాండ్ ద్వారా తెలుసుకున్న గిరిజనులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదు తక్షణమే జాయింట్ కలెక్టర్ విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేశారు. రియల్టర్లతో కుమ్మక్కయిన తహసీల్దార్ కె వెంకటేశ్వరరావుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నీట్ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్‌తోపాటు ఎపి స్టేట్ 1వ ర్యాంక్ కూడా శ్రీచైతన్యదే



B VARUN CHAKRAVARTHI HT No: 1205120175, 1st Rank
V HARSHIL SAI HT No: 1205190286, 3rd Rank
K YASASRI HT No: 1205070271, 4th Rank
K PRANATHI REDDY HT No: 1205100411, 5th Rank
POTNURU ASHISH HT No: 1205150312, 7th Rank
B RAGHUVEER HT No: 1205030808, 9th Rank
V VINAYA SIMHA REDD HT No: 1205230198, 10th Rank

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** మొన్న విడుదలైన నీట్-2023 ఫలితాల్లో 720కి 720 మార్కులతో ఆలిండియా 1వ ర్యాంక్‌ను బి వరుణ్ చక్రవర్తి సాధించి చరిత్ర సృష్టించిన శ్రీచైతన్య నేడు విడుదలైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ర్యాంకుల్లోనూ శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని ఆధిక్యంతో దూసుకెళ్లింది. శ్రీచైతన్య విద్యార్థులే స్టేట్ 1వ ర్యాంక్ బి వరుణ్ చక్రవర్తి, 3వ ర్యాంక్ వి హర్షిల్ సాయి, 4వ ర్యాంక్ కె యశశ్రీ, 5వ ర్యాంక్ కె ప్రణతిరెడ్డి, 7వ ర్యాంక్ పి ఆశిష్, 9వ ర్యాంక్ బి రఘువీర్, 10వ ర్యాంక్ వివి వినయ సింహారెడ్డితో 10 లోపు 7, టాప్ 100లోపు 66 ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సారి రాష్ట్ర, జాతీయ మెడికల్ కాలేజీల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, నిరంతరం శ్రమించే దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో అందించిన శిక్షణ వల్ల మా లాంగ్‌టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులను సాధించారని, అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

# ఎర్రన్న విద్యా సంకల్పంకు విశేష స్పందన

**శ్రీకాకుళం, జూన్ 30 ప్రభాతవార్త** ఎంపీ రామ్మోహన్‌నాయుడు నిర్వహిస్తున్న ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. ఇప్పటికే దాదాపు 9000కు పైగా రిజిస్ట్రేషన్లు పూర్తయ్యి జూలై 2వ తేదీనపరీక్ష నిర్వహించడానికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతన్నాయి. ఈ సందర్భంగా ఎంపి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం విద్యల నిలయంగా మార్చడమే నాన్న ఎర్రన్నాయుడు ప్రగాఢ కోరిక. అందుకు అనుగుణంగా ఆయన ఆశయ సాధన కోసం నేను ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాను. గత నాలుగేళ్లుగా ఎంతో మంది నిరుద్యోగులు పరీక్షల కోసం ఎదురు చూస్తూ మారిన సిలబస్‌కు అనుగుణంగా పుస్తకాలను కొనలేకపోతున్నారని గ్రహించి నాన్న ఆశయ సాధన కొరకు, శ్రీకాకుళం నిరుద్యోగ యువతకు నా వంతు సహాయం అందించాలని ఈ కార్యక్రమాన్ని సంకల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఆచరణలో పెట్టాలంటే నిష్ణాతులు మరియు విద్యావంతులు కావాలని మదిలో తట్టగానే విద్యావ్యవస్థలో ఎంతో అనుభవం కలిగిన తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్రుల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎకానమీ ప్రొఫెసర్ వేపాడ చిరంజీవిరావుకు చెప్పడం జరిగింది. ఆయన తన అనుభవాన్ని మొత్తం ఉపయోగించి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అంతే కాకుండా ఆయన సిలబస్ నుంచి క్వశ్చన్ పేపర్ తయారీ వరకు ఈ కార్యక్రమం కోసం ఎంతో శ్రమించి ఆయన తన వంతు సహాయం చేశారని తెలిపారు. కోటబొమ్మాళిలో జూన్ 10వ తేదీన మొదలు పెట్టిన ఈ కార్యక్రమానికి దాదాపు మొదటి దశలో 5000కు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని అన్నారు. ఐతే ఇంకా ఎంతో మంది యువతీ యువకుల కోరిక మేరకు రిజిస్ట్రేషన్ గడువును 25వతేదీ వరు పొడిగించడం జరిగింది. కేవలం చివరి 5 రోజుల్లో దాదాపు 4000 మందికి పైగా రిజిస్ట్రేషన్లు పూర్తి కావడం ప్రజల ఆశేష స్పందనకు తార్కాణమని ఆయన అన్నారు. శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో ప్రతి నియోజకవర్గంలో మొదటి మూడు స్థానాలు సాధించిన యువతకు ఒక్కొక్కరికి 10వేలు స్కాలర్‌షిప్ మరియు మొదటి 100 స్థానాలు సాధించిన యువతకు ఉచితంగా పుస్తకాల సెట్‌ను ఈ పరీక్ష ద్వారా ఎంపీ రామ్మోహన్‌నాయుడు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా డీఎస్సీ, గ్రూప్ 1 మరియు 2, పోలీస్ పరీక్షలకు సన్నాహం అవుతున్న నిరుద్యోగ యువత పాల్గొననున్నారు. ఈ పరీక్ష జూలై 2 తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రీకాకుళంలోని గురజాడ కళాశాల, ఎస్ఆర్ కళాశాల, శివాని ఇంజనీరింగ్ కళాశాల, వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. టెక్కలిలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మరియు పలాసలో శ్రీ గురుకుల పాఠశాల, శ్రీ గురుకుల జూనియర్ కాలేజ్, విద్యావాహిని కళాశాల, మదర్‌థెరిసా పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు.



# నాటా సభలకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,జూన్ 30 ప్రభాతవార్త** నార్త్ అమెరికన్ తెలుగు ఆసోసియేషన్ మూడు రోజుల పాటు నిర్వహించే సదస్సులకు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరు కానున్నారు.ఈ మేరకు ఆయన శుక్రవారం వేకువ జామున చెన్నై విమానాశ్రయం నుంచి బయలుదేరారు.అమెరికాలో స్థిర పడ్డ బారతీయులు మూడు రోజుల పాటు సభలను నిర్వహించటం ఆ సభలకు భారత దేశం నుంచి ముఖ్యంగా తెలుగురాష్ట్రాల నుంచి ప్రతి ఏటా ఆహ్వానించి ఆత్మీయ సమావేశాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గతంలో కూడా శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నాటా సభలకు హాజరయ్యారు.కెనడా పరిసరాల్లో సుమారు 15వేల మంది భారతీయులు నాటా సభలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. సభలు డల్లాస్‌లో నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే సమావేశాలకు తెలుగురాష్ట్రాల నుంచి బారీ ఎత్తున ప్రతినిధులను ఆహ్వానించారు. ఇక్కడ నిర్వహించే సోషల్‌మీడియా సమావేశంలో కూడా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొననున్నట్లు తెలిసింది.జూలై 2 వరకు ఇక్కడ మహాసభలు జరగనున్నాయి. రాష్ట్రంలో నాలుగేళ్ళలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రగతిని, సాధించిన విజయాలను, సామాజిక సేవలను,

నిరుపేదలకు అందిస్తున్న పథకాలను వివరించనున్నట్లు తెలిసింది.ఇక రాష్ట్ర పరిస్తితిని వివరించి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుకు ఆహ్వానించనున్నట్లు సమాచారం. శ్రీకాళహస్తి ఎంఎల్ఏయే కాకుండా సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడుకూడా హాజరు కానున్నట్లు తెలిసింది.శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి పథం లో నడుపుతున్న బియ్యపుమదుసూధనరెడ్డి శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రాశస్త్యాన్ని ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల గురించి కూడా అక్కడి భారతీయులకు వివరించనున్నారు.

# జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 30, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెడుతున్న జగనన్న సురక్ష పథకం రాష్ట్రప్రజలకు అద్భుత వరమని, 11 రకాల సేవలను ఉచితంగా అందించటం ఇంతకు ముందెన్నడూ ఎవ్వరూ పూనుకోని చారిత్రాత్మక నిర్ణయమని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ మల్లేశ్వరరావు తదితర నాయకులతో కలిసి శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలను చేరువచేస్తూ ప్రజాపరిపాలన జరుగుతోందన్నారు. ప్రజలు ఇంతకు ముందు తమకు అవసరమైన ఏ ధృవీకరణ పత్రాల కోసం ఇబ్బందులు పడ్డారో వాటిని పరిష్కరించేందుకు యూజర్ ఛార్జీలు కూడా లేకుండా ఉచితంగా అందించబూనటం హర్షనీయ నిర్ణయమన్నారు. కుల, ఆదాయ, జనన-మరణ, కొత్త రేషన్ కార్డు, హౌస్‌హోల్డ్ స్ప్లిట్టింగ్, మొబైల్ నెంబర్-పట్టాదారు పాసుబుక్ ఆధార్ సీడింగ్ ఇన్ ల్యాండ్ రికార్డుల వంటి పదకొండు సేవలను జూలై 1వ తేదీ నుండి ప్రజలు ఉచితంగా పొందవచ్చునన్నారు. గతంలో టిడిపి పరిపాలనలోని లోపాల వలన ప్రజలు రోడ్లెక్కి ఆందోళనలు చేయవలసి వచ్చేదని, నేడు నాలుగేండ్ల జగన్మోహనరెడ్డి పరిపాలనలో ఏ ఒక్క రోజు కూడా ప్రజలు రోడ్లెక్కిన దాఖలాల్లేవన్నారు. అనంతరం జగనన్న సురక్ష నియోజకవర్గ షెడ్యూల్ బ్రోచర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కమిషనర్ మల్లేశ్వరరావు, నాయకులు బాజీ, ఆవాల భవానీప్రసాదు, లాహోరి బద్దూనాయక్, కొలగాని రాము, తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్, కాటగాని నరసింహారావు, షేక్ ఖాదర్‌బాబు, మంగు చైతన్యశర్మ, కన్నమాల శామ్యూల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష పథకం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

# అర్జున తపస్సుకు తరలి వచ్చిన భక్త జనం





**శ్రీకాళహస్తి, జూన్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జునతపస్సును కన్నులపండువగా నిర్వహించారు. పట్టణంలో 12 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో అర్జున తపస్సు నుంచి జనం కార్యక్రమాలుగా మారాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆలయం వద్ద ఆదివారం అగ్నిగుండం ప్రవేశించే భక్తులు కంకణాలు ధరిస్తున్నారు.దాంతో పట్టణంలో ఎటు చూసినా పసుపుమయంగా మారింది. జయరామారావు కోనేరు వద్ద అప్పడే పసుపు బట్టలు ధరించి స్నానమాచరిస్తున్న భక్తుల సందడి చోటు చేసుకుంది.అయితే కోనేరులో నీరు లేకపోవటంతో దేవస్థానం ప్రత్యామ్నాయంగా ట్యాంకర్లకు కుళాయిలు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆలయం మైదానంలో నిర్వహించిన అర్జున తపస్సు ఉత్సవానికి తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్త జనం తరలివచ్చారు.అంతేకాక పట్టణానికి చెందిన వారుకూడా తరలి రావటంతో తిరునాళ్ళ సందడి చోటు చేసుకుంది. అర్జున తపస్సు సందర్బంగా చల్లే నిమ్మకాయల కోసం భక్తులు ప్రతి ఏడాది తిప్పల పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కూడా నిమ్మకాయల కోసం తిప్పలు పడ్డారు. తోసులాడుకున్నారు.ఉదయం ఆలయం నుంచి అర్చకులు వైష్ణవ కోనేరు నుంచి కలశాన్ని తీసుకొచ్చారు. ముందు పోతు రాజు వెళుతుంటే పంబ వాయిద్యాలు,మేళ తాళాలతో ఈ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం అర్జునుడు పట్టణంలో ఊరేగింపు జరిపారు. భారత పఠనంలో శుక్రవారం అర్జున తపస్సు ప్రధానాంశంగా వచ్చింది. ఈ అంశాన్ని భారతాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో ఏర్పాట్లు చేశారు.ధర్మరాజుల ఆలయ ఆవరణలో అర్జున తపస్సు కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు అర్జునుని విగ్రహాన్ని చక్కగా అలంకరించి అర్జున తపస్సు వద్దకు తీసుకువచ్చారు. శివార్జునుల పోరాటాన్ని చక్కగా రంగస్థల కళాకారులు ప్రదర్శించారు. అరుజ్జని పూర్వజన్మ వృత్తాంతాన్ని భక్తులకు అర్థమయ్యేరీతిలో ప్రదర్శించారు. శివార్జునుల పోరాటాన్ని ప్రదర్శించిన తరువాత అర్జునుడు తపస్సు కోసం తాటిమానుపై ఎక్కటం అక్కడ శివయ్య కోసం తపస్సు చేయటం జరిగింది. అక్కడ అర్జునుడు తపస్సు చేసిన నిమ్మకాయల్ని భక్తుల మీదకు విసరటం జరిగింది. వీటి కోసం భక్తులు తిప్పలు పడ్డారు.కొందరు గొడుగుల్ని పట్టారు. విభూదితో కలిపిన ఈ నిమ్మకాయల్ని తింటే దీర్ఘకాలంగా సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కల్గుతుందని నమ్మకం ఉంది. గతంలో వీటిని బ్లాక్‌లో కూడా విక్రయించే వారు. మారుతున్న కాలానుగుణంగా జనంలో మార్పు వచ్చింది. ఈ ఉత్సవాన్ని ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ఎఇఓ లోకేష్‌రెడ్డి, వెంకటస్వామి,దుర్గా ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఉత్సవాల్ని విజయవంతం చేయటానికి ముందుగానే ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ పర్యవేక్షణలో సమావేశం నిర్వహించి సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలని తీర్మానించారు. ఆలయ ఇఇ నూకారత్నం, డివైయస్‌పి భీమారావు, సిఐ మల్లికార్జున్,సూపరింటెండెంట్‌లు, టెంపుల్ ఇన్స్పెక్టర్, ఎఇఇలు హాజరై సమీక్షించారు. ఇఓ సూచనల మేరకు ఉత్సవాల ఏర్పాట్లను చక్కగా ఏర్పాట్లు చేపట్టారు. అర్జున తపస్సు సంఘటనల్ని రంగస్థల కళాకారులు ప్రదర్శించారు.



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష, పాలకపక్ష సభ్యుల వాదాలను వారిస్తున్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర


# మున్సిపాల్టీలో సమస్యల పరిష్కారం ఎప్పుడు జరిగేను !?

## అధికారులను ప్రశ్నించిన పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్లు

**జగ్గయ్యపేట, జూన్ 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీలో ఇంజనీరింగ్, విద్యుత్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగాల్లోని సమస్యల పరిష్కరించటంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని పాలక ప్రతిపక్షాల కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగింది. అధికార వైఎస్ఆర్‌సిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రతిపక్షం విమర్శలు, ఆరోపణలతోపాటు పలు విభాగాల సిబ్బందిపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేశారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పారిశుద్ధ్య విభాగ సిబ్బంది పనితీరులను తప్పుపట్టారు. డ్రైనేజీ వ్యవస్థ అధ్వాహ్నంగా ఉన్నదని, పారిశుద్ధ్య సమస్యలు ఎప్పటికి పరిష్కారం అవుతాయని ప్రభాకర్ మండిపడ్డారు. అసలు సిబ్బంది ఏమి చేస్తున్నారంటూ తీవ్ర స్వరంతో కౌన్సిలర్లు కొలగాని రాము, వట్టెం మనోహర్ ప్రశ్నించారు. కాల్వల్లో పూడికతీశారు, ఈకుప్పలను తరలించటం మరిచారంటూ టిడిపి కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ఆరోపించారు. చెరువు సుందరీకరణ పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారన్నారు. బ్లీచింగ్ పౌడిని ఐదునెలల నుండి ఉపయోగించటం లేదని 31వ వార్డు కౌన్సిలర్ జి వెంకట్రామయ్య ఆరోపించారు. హైవే ఆర్టీసిబస్టాండ్ అంశాన్ని కౌన్సిలర్ వెంకట్ ప్రస్తావించారు. స్కూల్ పిల్లల్లా అధికారులు ప్రవర్తిస్తున్నారని, డిఎంఎ, సిడిఎంఎ కలెక్టర్లకు ఫిర్యాదు చేయవలసి వస్తుందని, లక్షల్లో జీతాలు తీసుకుంటున్న సిబ్బంది తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని సభలో హెచ్చరిస్తూ విధులు సరిగ్గా నిర్వర్తించని వాలంటీర్లను తొలగించండి అంటూ చైర్మన్ రాఘవేంద్ర అధికారులను ఆదేశించారు. 30వ వార్డులో ఎస్‌సి, ఎస్‌టిలతో గుడిశలు వేయిస్తామని కౌన్సిలర్ పి రోశయ్య, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని 12వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు విషయంలో శానిటరీ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్ వట్టెం మనోహర్ ఆరోపించారు. కాగా సబసాగుతుండగానే అధికార పార్టీ కౌన్సిలర్లు వెళ్ళిపోవటంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.

# రచ్చబండలో మత్స్యకారుల సమస్యలను తెలుసుకుంటున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**చిల్లకూరు, జూన్ 30 ప్రభాతవార్త** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం యువగళం యాత్రలో 142వ రోజు గూడూరు ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు కొండేపాటి గంగాప్రసాద్, కానంకి నానాజీల సహకారంతో వరగలి గ్రామం నుంచి 2వ రోజు యువగళం యాత్ర ప్రారంభమైంది. ముందుగా గూడూరు నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి మాత్రమే తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే పదవులు వుంటాయన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తలను, ఓటర్లను కలుపుకుని ముందుకుపోవాలని వారు తెలిపారు. అనంతరం యువగళం యాత్ర వరగలి నుండి ప్రారంభమైంది. అనంతరం వరగలి గ్రామంలో మత్స్యకారులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వారి సమస్యలైన పక్కా గృహాలు, ఇంటి నివేశిత పట్టాలు కావాలని ఎంతో మంది యువత మోటరు డ్రైవింగ్ నేర్చుకుని ఇంటి వద్దే వున్నారని చెప్పడంతో ఈ సమస్యలన్నింటిని టిడిపి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి రౌడీ పాలన అందిస్తున్నారన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేలు కూడా వారు అడుగు జాడల్లో నడుస్తున్నారన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన రాజ్యామేలుతున్నదని అన్నారు. తెలుగు దేశం పార్టీ హయాంలో 200 రూపాయిలు పెంచన్‌ను 2 వేలు రూపాయిలు చేయడం జరిగిందని, మహిళలకు, బిసిలకు ప్రత్యేక చట్టం తీసుకువస్తున్నారన్నారు. ఆర్టిసిలో పెంచిన చార్జీలను తగ్గిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాకా ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది చదివితే అంత మందికి ప్రభుత్వం తరపున 15 వేల రూపాయిలు సంవత్సరానికి అందిస్తామన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి ఐదు లక్షల రూపాయిలు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని సత్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకే చంద్రబాబు నాయుడు ముఖ్య లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. మత్స్యకార కుటుంబాలను అన్నీ విధాల ఆదుకుంటామని వారు తెలిపారు. యువగళం యాత్ర వరగలి గ్రామంలో మూగ శంకరయ్య, మేకల వెంకటకృష్ణయ్యలు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో స్వాగతం పలికారు. వరగలి నుంచి గుమ్మళ్లదిబ్బ, తమ్మినపట్నం గ్రామం వరకు బాణాసంచాలు, మంగళవాయిద్యాలు, బ్యాండు మేళాలతో యువత సహాయంతో ఉత్సాహంగా కొనసాగింది. రాత్రి 8 గంటలకు సర్వేపల్లి నియోజకవర్గంలోకి నారా లోకేష్ అడుగు పెట్టడం జరిగింది. గూడూరు నియోజకవర్గంలో యువగళం యాత్ర ప్రారంభం అయినప్పటి నుండి అహర్నిశలు కృషి చేసిన మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్‌తో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నందుకు లోకేష్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో 2024లో తెలుగు దేశం పార్టీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మితో పాటు నాయకులు పనబాక కృష్ణయ్య, నెలవల సుబ్రమణ్యం, కొరగొండ్ల రామకృష్ణ, నరసింహ యాదవ్, తాళ్లపాక అనురాధ, గుండాల లీలావతి, మట్టం శ్రావణి, సన్నారెడ్డి వెంకటరమణా రెడ్డి, యదనపర్తి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం ఐదు మండలాల్లో పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశులు రెడ్డి, మద్దాలి సర్వోత్తమ రెడ్డి, గణపతి కిషోర్ నాయుడు, పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర నాయుడు, తెలుగు దేశం పార్టీ నాయకులు చెంబేటి విజయభాస్కర్ రెడ్డి, దాసరి శైలజ, మేకల కుమార్, మునిశేఖర్ గౌడ, యువత పాల్గొన్నారు.



# ప్రభుత్వ సేవ ప్రతి ఒక్కరికి కచ్చితంగా అందాలి

## - వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**విజయవాడ,జూన్30,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పథకాలకు,సేవలు అర్హత ఉండి ఏదైనా చిన్న,చిన్న కారణాల చేత అందకుండా మిగిలిపోయిన వారికి లబ్ది చేకూర్చాల్సిన బాధ్యత



అందరిపై ఉందని వైకాంగ్రెస్‌పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు.ఎమ్మెల్యేలు. అసెంబ్లీ సమన్వకర్తలు, నియోజకవర్గాల పరిశీలకులతో ఎంపీ విజయసాయిరెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రాస్ రూట్ లెవల్ నుంచి ప్రతి సమస్య పరిష్కారం ఆవాలన్నారు.సురక్షణ కార్యక్రమంపైన,క్షేత్రస్థాయిలో కమిటీల నిర్మాణంపై అన్ని స్థాయిల బాధ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు.జగన్న సురక్ష కార్యమ్రాన్ని జూలై1 నుంచి మండల స్యాయిలో అధికారులు ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో పార్టీ నాయకులు క్రియాశీలకంగా పాల్గొనాలని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి క్యాంపులో పార్టీ కీలక నేతలు యాక్టివ్‌గా పాల్గొనాలన్నారు.ఎంఎల్‌ఏలు, నియోజవర్గాల కోఆర్డినేటర్లు తమ,తమ నియోజకవర్గాల పరిధిలో సచివాలయాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. జగనన్న సురక్ష క్యాంపు ఆరంభానికి ముందు మీడియాకు ఎంఎల్‌ఏలు వివరించాలన్నారు,.అనుబంధ విభాగాల పటిష్టత్తోనే పార్టీ బలోపేతం అవుతుందన్నారు.ఈ కమిటీ ఆయా అంశాలపై ప్రతిపాదనలను జూలై3వ తేది లోపు పంపించాలన్నారు.ఇప్పటికే 18 జిల్లాల నుంచి ప్రతిపాదనలు చేరాయన్నారు.

# నేటి నుండి శాకంబరి ఉత్సవాలు

## దుర్గమ్మకు మామిడి పిందెల హారం బహూకరణ



ఎండోమెంట్ కమీషనర్‌ను స్వాగతిస్తున్న ఆలయ ఈవో, వైదిక సిబ్బంది, అధికారులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 30, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాఢ మాస శాకాంబరి ఉత్సవాలు జూలై 1,2,3 తేదీల్లో నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జులై 1 శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాదన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 2 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాస పవిత్ర సారె సమర్పించుటకు శుక్రవారం పెనుగ్రంచిప్రోలు నుండి సిహెచ్ సూర్యకుమారి బృందం 80 మంది, ఉండవల్లి నుండి నాగరాజు బృందం 50 మంది, విజయవాడ నుండి నాగలక్ష్మి బృందం 50మంది, ఎంవి లక్ష్మి బృందం 50మంది, శ్రీశ్రీశ్రీ గురువమ్మ పేరంటాళ్ళ వారి బృందం 50 మంది మొత్తం 1000 మందిపైగా భక్తులు అమ్మవారికి సారె సమర్పించుకున్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన అమ్మవారి అలంకారార్థం 62 గ్రాముల బంగారు మామిడి పిందెల హారమును తాడేపల్లికి చెందిన విన్ద్యావర్షిని, సాయి సహస్ర'లు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర దేవదాయ కమీషనర్ మరియు సెక్రటరీ ఎస్.సత్యనారాయణ రాగా ఆలయ అధికారులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయమర్యాదలతో స్వాగతించి, అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు.

# కుటుంబ మహిళలపై సామాజిక మాధ్యమాల్లో బాధాకరమైన పోస్టింగులు పెడుతున్నారు

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్‌మీడియా పోస్టింగ్‌లు, ట్రోలింగ్‌లపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని ఏపీ మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ వ్యాఖ్యానించారు. ఈ మీడియా నిబంధనల్లో సంస్కరణలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాపై న్యాయ, పోలీస్ వ్యవస్థలో సమీక్షలు జరగాలన్నారు. రాజకీయ నేతలను కించ పరచడానికి వాళ్ళ ఇళ్ళలోని మహిళలపై పోస్టింగ్‌లు పెట్టడం సరికాదన్నారు. ఈ ట్రోలింగులకు బాధ్యతలను అరెస్ట్ చేయవద్దను న్యాయస్థానాలు కొన్ని చట్టాలను అనుసరించి చెబుతున్నాయనా న్నరు. దీంతో జుగుప్సాకర పోస్టింగులు పెరుగుతున్నాయన్నారు. ఎవ్వరి మీదైన ఈ పోస్టింగులు సరికాదన్నారు, విజయవాడ జూలై5న విజయవాడలో సోషల్ మీడియాపై సెమినార్ జరుగుతుందన్నారు. శుక్రవారం సచివాలయంలోని పబ్లిసిటి సెల్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలపై పైశాచికత్వానికి పరాకాష్టగా సోషల్ మీడియాలో పోస్టింగులు ట్రోల్ చేయడం రాతి యుగంలో కుడా లేని హీనత్వాన్ని తలపిస్తున్నాయన్నారు. ప్రధానంగా సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు వారి కుటుంబ సభ్యులకు చెందిన మహిళలపై అసభ్యకరమైన పదజాలంతో పాటు అశ్లీల చిత్రాలు, వివాహేతర సంబంధాలు వంటి కట్టు కథలను పోస్టింగ్‌లు సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం ఎంతో జుగుప్సాకరమైన విషయం అన్నారు. యుకెలో ఉంటున్నటు వంటి ఒక మహిళ రా ష్ట్రంలో అత్యున్నత స్ధానంలో ఉన్న వారి కుటుంబ మహిళలపై సామాజిక మాధ్యమాల్లో ఎంతో బాధకరమైన పోస్టింగులు పెడుతున్నారన్నారు. అటువంటి వారిని ప్రతిపక్షాలు వారు సమర్ధించడం అనేది ద్వంద నీతికి నిదర్శనమన్నారు. ఇటువంటి సందేశాలు ఇవ్వడం ద్వారా వారు సమాజానికి ఎటువంటి సంకేతాలు ఇస్తున్నారనే విషయాన్ని ఆలోచించాల్సి వుందన్నారు. సోషల్ మీడియాలో పోస్టుకు పోస్టు పెట్టడం సమంజసం కాదన్నారు. రాజకీయ నేతలను కించపరచడానికి వాళ్ళ ఇళ్ళలోని మహిళలపై పోస్టింగ్‌లు పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో రెండు వైపుల ఈ తరహా ధోరణులు జుగప్సాకరంగా మారిన పరిస్ధితులున్నాయి. శ్వేతా చౌదరి అనే మహిళ స్వాతిరెడ్డి అనే ముసుగు వేసుకుని అశ్లీలకరంగా మాట్లాడితే చంద్రబాబు ప్రోత్సహిస్తారా అన్నారు. చివరి స్వాతిరెడ్డిపై కుడా సోషల్ మీడియా బాధితురాలూ మారిందన్నారు. సోషల్ మీడియా పోస్టింగులపై పోలీసలు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారనే విషయంపై చర్చ జరగాలన్నారు. ఒక పోస్టింగ్‌పై చర్యలుంటే దీనికి కట్టడి పడుతుందేమో అన్నారు. వ్యక్తిత్వ హసనం అనేది హత్యానేరంతో సమానం అన్నారు. యువతులు, మహిళలపై యాసిడ్ దాడులును ఎలా చూస్తున్నామో, సోషల్ మీడియాలో మహిళలపై ట్రోలింగులు చూడాల్సి వస్తుందన్నారు. ఈ విషయంలో న్యాయస్ధానాలు లోతుగా ఆలోచన చేయాలని అభ్యర్ధించారు. మహిళలపై సోషల్ మీడియాలో వచ్చే ట్రోలింగ్‌లపై తమ కమీషన్‌పై వచ్చిన ఫిర్యాదుల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు, సైబర్ క్రైం వారికి వెంటనే పంపిస్తున్నామన్నారు.




# భద్రాద్రి జిల్లాలో పోడు సంబురం

- శతాబ్ద సమస్యను దశాబ్దంలోనే పరిష్కరించిన ఘనుడు కెసిఆర్
- పోడు పట్టాల పంపిణీలో మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జూన్ 30, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ సుగుణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అర్హులైన పోడు రైతులకు భూమి హక్కు పట్టాలను వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ... పోడు పట్టాలు పొందిన రైతులు నేడు అన్నదాతలు అయ్యారని అన్నారు. ఎన్నోయేళ్ల నాటి సమస్య పరిష్కారంతో పోడు రైతులు రైతులయ్యారని, పోడు గోడుకు నేటి నుంచి వీడ్కోలని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 4లక్షల 6 వేల పట్టాలు ఇస్తుంటే ఒక్క భద్రాద్రి జిల్లాలోనే 1,51,195 ఎకరాలకు హక్కు పత్రాలు ఇస్తున్నట్లు చెప్పారు. పట్టాతో నేటి ప్రభుత్వం ద్వారా పదిరకాల సేవలు పొందడానికి అర్హులయ్యారని అన్నారు. కొత్తగూడెంలో 4,541 మందికి 15,311.27 ఎకరాలు, భద్రాచలంలో 6,515 మందికి 16,211.02 ఎకరాలు, ఇల్లెందులో 12,347 మందికి 36,588.37 ఎకరాలు, పినపాకలో 9,418 మందికి 52,438.39 ఎకరాలు, అశ్వారావుపేటలో 9,418 మందికి 28.817.15 ఎకరాలు, వైరాలో 1,812 మందికి 4826.40 ఎకరాలు, జిల్లాలో మొత్తం 50,595 మందికి పోడు రైతులకు 1,51,195 ఎకరాలు పంపిణీ చేశారు. కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం అని, పోడు భూముల పట్టాలు పంపిణీ ప్రక్రియ నేడు పండుగ వాతావరణంలో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పట్టాలు అందుకోవడం వల్ల మీకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ధరణిలో మీ పేరు ఎక్కడం, మీకు పాస్‌బుక్ రావడం, ఎకరాకు రూ.10 వేలు రైతులబంధు డబ్బులు పడటం, ఉచిత విద్యుత్, ఏ కారణంతోనైనా రైతు చనిపోయినా రైతుబీమా కింద రూ.5 లక్షలు, అటవీ అధికారుల వేధింపులు ఉండవన్నారు. గిరిజనుల సంక్షేమం హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో 50 కోట్లతో గిరిజన, బంజారా భవనాలను నిర్మించడం జరిగిందని అన్నారు. 22 మహిళా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలకు నేడు పోడు పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గిరిజనులకు ఎంతో విలువైన భూములు పట్టాలు ఇచ్చి యజమానులను చేస్తున్నామన్నారు. గిరిజన ప్రజలతో తనకు సన్నిహితం ఉందని, నేను ఈ ప్రాంత వాసినేనని చెప్పారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ... పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. యేళ్లనాటి సమస్యను పరిష్కారం చేసిన మంచిరోజని సమస్యను పరిష్కరించినందుకు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చ నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్, జిల్లాకలెక్టర్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్

# నేటి నుంచి టి-డయాగ్నొస్టిక్ కేంద్రాల్లో 134 టెస్టులు


- కొత్తగా 8 జిల్లాల్లో పాథాలజీ.. 16 జిల్లాల్లో రేడియాలజీ హబ్‌ల ఏర్పాటు
- నేడు రంగారెడ్డి జిల్లాలో ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టీ- డయాగ్నస్టిక్స్ సేవలు మరింత విస్తరించనున్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ- డయాగ్నస్టిక్స్ ద్వారా ఉచితంగా 57 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పరీక్షల సంఖ్యను 134కు పెంచారు. దీంతోపాటు కొత్తగా 8 జిల్లాల్లో పథాలజీ ల్యాబ్‌లు, 16 జిల్లాల్లో రేడియాలజీ ల్యాబులు సిద్ధమయ్యాయి. వీటిని నేడు(శనివారం) వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లోని జిల్లా దవఖానా నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. కొత్తగా అందుబాటులోకి రానున్న టెస్టుల్లో ప్రైవేటు ల్యాబ్‌ల్లో రూ. 500 నుంచి రూ. 10వేల వరకు ఖరీదు చేసే పరీక్షలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ దవఖానాలపై నమ్మకంతో వచ్చే రోగులకు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా పరీక్షలు జరగాలన్నా సీఎం కేసీఆర్ రూపకల్పన చేసిన సంగతి తెలిసిందే. 2018 జనవరి నుంచి ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పీహెచ్‌సీ నుంచి అన్ని స్థాయిల దవఖానాల్లో ఉచిత పరీక్షలు ప్రారంభం అయ్యాయి. 57 రకాల పథాలజీ(రక్త, మూత్ర) పరీక్షలతోపాటు ఎక్స్‌రే, యూసీజీ, ఈసీజీ, 2డీ, ఈకో, మామోగ్రామ్ వంటి రేడియోలజీ పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి.

# సంస్కృతీ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

- త్రిదండి దేవనాథ రామానుజ జీయర్‌స్వామి

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జూన్ 30, ప్రభాతవార్త :** ఆచార నియమాలు, విలువలతో పాటు సంస్కృత సాంప్రదాయాలను నేటి తరంతోపాటు భవిష్యత్ తరాల వారికి అందించే విదంగ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాధ రామానుజ జీయర్ స్వామి ఆకాంక్షించారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం, సత్సంప్రాధాయ పరిరక్షణ సభ ట్రస్ట్, ఉభయ వేదాంత పండిత పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్‌బినగర్‌లో శుక్రవారం సాయంత్రం ఉభయ వేదాంత పండిత సభలు శ్రీ వైష్ణవ సేవా సదనంలో ప్రారంభమయ్యాయి. ఈ సభలకు జీయర్‌స్వామి హాజరై మాట్లాడుతూ ప్రతి మానవుడు తన జీవిత కాలంలో మూడు రుణాలను తప్పక తీర్చుకోవాలని, అందులో దైవ రుణం, పితృ ఋణం, గురువు రుణం ఉండాలని అన్నారు. నేటి ఆధునిక యుగంలో చిన్న నాటి నుండే మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాల్సిన భాధ్యత అందరిపైన ఉందన్నారు. మహనీయులను స్మరించుకుంటూ ఇలాంటి పండిత సభలు ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పండితులను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ. కార్యక్రమంలో డాక్టర్ కందాడై రామానుజచార్యస్వామి, సముద్రాల శటకోపాచార్య స్వామి, డాక్టర్ టికే చూడామణి, జగన్మోహనచార్యస్వామి, దాస శేషు, శ్రీ వైష్ణవ సేవ సంఘం ఆద్యక్షులు ఎస్‌టి. చారి, ప్రధాన కార్యదర్శి మోహన్, యాదగిరిచార్యులు, ఇంఛార్జి భాష్యం యదుమోహన్ తదితరులు పాల్గొన్నారు.


పండితులను సన్మానిస్తున్న జీయర్‌స్వామి

# ఖమ్మం సభ కోసం కోఆర్డినేషన్ కమిటీ నియామకం

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూలై 2వ తేదిన తెలంగాణ జన జర్జన పేరుతో ఖమ్మంలో భారీ ఎత్తున బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ రానున్నారు. ఈ నేపథ్యంలో కో ఆర్డినేషన్ చేసుకునేందుకు కమిటీని నియమించినట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా మహేష్‌కుమార్‌గౌడ్, కో కోఆర్డినేటర్‌లుగా పోదెం వీరయ్య, దుర్గాప్రసాద్, మొబిలైజేషన్ కో ఆర్డినేటర్లుగా సురేష్‌కుమార్ షట్కార్, మల్లురవి, కొత్వాల్, అదేవిధంగా 15 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సభ్యులను నియమించారు. సత్తుపల్లి- సీతక్క, ఖమ్మం టౌన్- సిరిసిల్ల రాజయ్య, రావి శ్రీనివాస్, మధిర డా. సిహెచ్. వంశీకృష్ణ, ఇల్లందు విజయరామారావు, పాలకుర్తి బండారు శోభారాని, సూర్యాపేట రాజేందర్‌రెడ్డి, వైరా నదికంటి శ్రీధర్, మహబుబాబాద్ శ్రీహరి ముదిరాజ్, భద్రాచలం గంద్ర సత్యనారాయణరావు, పాలేరు సుభాష్‌రెడ్డి, కొత్తగూడెం శ్రీనివాస్, అశ్వారావుపేట రాంరెడ్డి, పినపాక శంకర్, డోర్నకల్ అభిలాష్‌రావు, ములుగు రఘువీర్‌రెడ్డిలను నియమించారు.

# విద్యుత్ భద్రతలో రాజీ పడొద్దు

## భద్రతా ప్రమాణాలు పెంచడం ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే ఈ వారోత్సవాలు : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార :** విద్యుత్ భద్రతా ప్రమాణాలు పెంచడం, విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల యొక్క ముఖ్య లక్ష్యమని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తాజ్ హోటల్‌లో డైరెక్టరేట్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ డిపార్ట్మెంట్ యొక్క డైరెక్టర్ ఎలక్ట్రికల్ సేఫ్టీ, సిఈఐజి విజయ లక్ష్మి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల థీమ్‌గా విద్యుత్ భద్రత విషయంలో రాజీ పడవద్దు తెలివిగా ఉండండి అనే నినాదంతో విద్యుత్ భద్రత విషయంలో రాజీ పడకుండా అవగాహన కలిగి జాగ్రత్తలు పాటించాలని ప్రజలలో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ సంస్థలలో పని చేసే సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తులు విద్యుత్ పనులు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని పనిచేయాలని అన్నారు. ఏపి పవర్ యుటిలిటీస్, సాధారణ ప్రజల కోసం ఎస్పిడిసిఎల్ మాజీ సిఎండి పి. గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ అందించడం ఈ కమిటీల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో సురక్షితమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సబ్ స్టేషన్‌కు ఒక సలహా కమిటీని నియమించడం జరుగుతుందన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు గడప గడపకు మన ప్రభుత్వంలో విద్యుత్ శాఖకు సంబంధించిన అర్జీలు పరిష్కరించడానికి ఈ సలహా కమిటీలు పని చేస్తాయని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనం, విద్యుత్ సామర్థ్యం పెంపు ప్రధాన లక్ష్యాలుగా సిఈఐజి ఆన్‌లైన్ విధానం సైల్ డిస్పోజల్‌కు మన ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. విశాఖపట్టణం - చెన్నై కారిడార్లలో భాగంగా శ్రీకాళహస్తి, తిరుపతి, ఏర్పేడు పరిసర ప్రాంతాలతో పాటు చిత్తూరు సౌత్ క్లస్టర్‌లలో పెద్ద ఎత్తున్న పరిశ్రమలు రానున్నాయని, విశాఖపట్టణం చెన్నై కారిడార్లలో కొప్పర్తిలో వైఎస్ఆర్ జగనన్న హెవీ ఇండస్ట్రియల్ హబ్ వల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి జరగనున్నదని అన్నారు. అనంతరం కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ రెగ్యులేషన్స్, సేఫ్టీ అండ్ ఎలక్ట్రిక్ సప్లై రెగ్యులేషన్స్ సంబంధిత కొత్త నియమ నిబంధనల పుస్తకాలను మంత్రి ఆవిష్కరించారు. గతంలో ఉన్న రెగ్యులేషన్స్ స్థానంలో ఈ కొత్త నియమ నిబంధనలు అమలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్పి డిసిఎల్‌సిఎండి సంతోష రావు, ఏపీ ఎస్పిడిసిఎల్ డైరెక్టర్స్ సుబ్బరాజు, ఏపీఎస్పీడిసిఎల్ ఉమెన్ డైరెక్టర్ శశికళా, శివప్రసాద్ రెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ తిరుపతి కృష్ణారెడ్డి, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. చంద్రశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ శాఖ వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి

# జాతీయ స్థాయి రెఫరల్ ఆసుపత్రిగా బర్డ్

## ప్రపంచ స్థాయి వసతులతో పేదలకు ఉచిత సేవలు

## ఇలాంటి సమ్మిట్లతో నూతన వైద్యులకు ఎంతో ఉపయోగం

### ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ జాతీయ సమ్మిట్ ప్రారంభ సభలో టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి

**తిరుపతి టౌన్, జూన్ 30, ప్రభాతవార్త** ప్రపంచ స్థాయి వసతులతో అభివృద్ధి చేసిన బర్డ్ ఆసుపత్రి దేశంలోని అనేక క్లిష్టమైన సర్జరీలకు రెఫరల్ ఆసుపత్రిగా తయారైందని టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో శుక్రవారం ఆయన బర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ స్థాయి ఆర్థో ప్లాస్టీ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలో ఇలాంటి సమ్మిట్‌లు అరుదుగా జరగుతాయని, అందులో కూడా 10 నుండి 12 దాకా మాత్రమే లైవ్ సర్జరీలు చేస్తారని చెప్పారు. బర్డ్ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న సమ్మిట్‌లోనే 22 లైవ్ సర్జరీలు నిర్వహించడం గర్వకారణమని ధర్మారెడ్డి చెప్పారు. దేశంలో పేరొందిన టాప్ 20 ఆర్థో సర్జన్లు ఇక్కడికి వచ్చి సర్జరీలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది సర్జన్లు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి సమ్మిట్‌లు సర్జరీల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగ పడతామని ఆయన తెలిపారు. బర్డ్‌లో క్లిష్టమైన, అరుదైన ఆపరేషన్‌లే కాకుండా సెరిబ్రల్ పాల్సీతో పాటు ఇతర క్లిష్టమైన ఆపరేషన్లు కూడా పేదలకు ఉచితంగా చేస్తున్నామని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది వైద్య నిపుణులు బర్డ్‌కు వచ్చి పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారని ఆయన వివరించారు. సమ్మిట్‌లో పాల్గొన్న సర్జన్లు కూడా బర్డ్‌లో పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇలా ఉచిత సేవ చేయడానికి ముందుకొచ్చే డాక్టర్లకు వసతి, రవాణా, భోజనం, తిరుమల స్వామి వారి దర్శనం ఉచితంగా కల్పిస్తామని ఈవో చెప్పారు. సమ్మిట్‌ను చక్కగా నిర్వహిస్తున్న బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డప్ప రెడ్డి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ బృందాన్ని ఈవో ప్రత్యేకంగా అభినందించారు. హిప్ రీప్లేస్‌మెంట్ నిపుణులు, హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రి హెచ్‌ఓడి డాక్టర్ కృష్ణ కిరణ్ మాట్లాడుతూ ప్రపంచ పటంలో బర్డ్ ఆసుపత్రి చోటు సంపాదించే రోజు రాబోతోందని చెప్పారు. కొత్త సర్జన్లు ఇక్కడ కొచ్చి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. స్విట్జర్లాండ్ దేశానికి చెందిన ప్రముఖ ఆర్థోసర్జన్ డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మాన్‌హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీలో నూతన పరిజ్ఞానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమ్మిట్ కొత్త సర్జన్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆర్థోపెడిక్స్ విభాగాధిపతి డాక్టర్ రాజేష్ మల్హోత్రా మాట్లాడుతూ కీళ్ల మార్పిడి, మోకాలి మార్పిడికి సంబంధించి దేశవ్యాప్తంగా నిపుణులుగా ఉన్న వైద్యులను ఒక వేదిక పైకి తీసుకొచ్చి పేద రోగులకు క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇంతటి బృహత్తర బాధ్యతను తీసుకున్న బర్డ్ ఆసుపత్రి దేశంలోనే ప్రముఖ ఆసుపత్రిగా అభివృద్ధి చెందుతుందన్నారు. నిపుణులైన సీనియర్ సర్జన్లు శస్త్రచికిత్సలు చేస్తూ యువ వైద్యులకు సందేహాలను నివృత్తి చేయడం సంతోషకరమన్నారు. ఇలాంటి అవకాశం చాలా అరుదుగా లభిస్తుందన్నారు. ఈ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు బర్డ్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. కాగా మొదటి రోజు స్విట్జర్లాండ్‌లోని సీరమ్ టెక్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మ్యాన్, కోల్‌కత్తా అపోలోకు చెందిన డాక్టర్ బిడి ముఖర్జి, సికింద్రాబాద్‌లోని కిమ్స్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కృష్ణ, బెంగళూరులోని ఎస్టర్ వైద్యులు డాక్టర్ జెవి శ్రీనివాస్, కోయంబత్తూర్‌లోని గంగ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, హైదరాబాదులోని కేర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ రాజేష్ మల్హోత్రా సదస్సులోఉపన్యసించారు. జేఈవో సదాభార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర, బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి, మెరిల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ వివేక్, తిరుపతి ఆర్థో పెడిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పూర్ణ చంద్రరావు, సహ అధ్యక్షులు డాక్టర్ విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి

# 4న అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు వేడుకలు

## హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్ర మంలో భాగంగా గతేడాది జులై 4న ప్రారంభమైన అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలను జులై 4న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు దిక్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు పేరిచర్ల నాగ రాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతేడాది భీమవరంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహా ఆవిష్కరణతో సంవత్సరంపాటు ఉత్సవాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈవేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, గవర్నర్ భీష్మ భూషణ్ హరిచందర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి హాజరై అల్లూరికి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగిందన్నారు.

తర్వాత దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించామని ఈనెల 4న ముగింపు వేడులకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈవేడుకలకు ముఖ్యఅతిధిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ,తెలంగాణ సిఎం కెసిఆర్, గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని క్షత్రియులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నడిపెల్లి నానిరాజు, కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు సత్యనారాయణ రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో 14 అగ్రిహబ్‌ల లైసెన్సుల రద్దు

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్న 14 అగ్రి హబ్‌ల లైసెన్సులను రద్దు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ శాఖ అధికవర్గాల వివరా ప్రకారం ఖరీఫ్ పంటల నాట్లు ఇంకా పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు. వర్షం కురుస్తున్న సమయంలో రద్దీని తట్టుకునేందుకు రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను కొనుగోలు చేస్తున్నారు. అయితే కొన్ని అగ్రి హబ్‌లలో అనుమతి లేని, నాసిరకం విత్తనాలను విక్రయిస్తున్నారు. ఈ విత్తనాల్లో మొలకెత్తే రేటు సందేహాస్పదంగా ఉండడంతో రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో వాటిలో విక్రయిస్తున్న విత్తనాలను పరీక్షలకు పంపగా అవి నాసిరకంగాను, అనుమతి లేనివిగాను తేలింది. అలాగే నాసిరకం ఎరువులు విక్రయిస్తున్న మరో తొమ్మిది అగ్రి హబ్‌లపై వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎరువులతో పాటు, మరికొన్ని కేంద్రాల్లో నాణ్యత లేని పురుగుమందులను కూడా అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం, మొలకెత్తే రేటు తక్కువ ఉన్న విత్తనాలు, నాసిరకం ఎరువులు, పురుగుమందులను విక్రయిస్తున్న 14 అగ్రిహబ్‌ల లైసెన్సులను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# కుటుంబాన్ని వదులుకునే వారే బిజెపికి ఓటు వేయండి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** కుటుంబాన్ని వదులకునే వారే బిజెపికి ఓటు వేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి. నిరంజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బండి సంజయ్ మాటలు వింటుంటే ఆయన మైండ్ బ్లాంక్ అయినట్లు అనిపిస్తుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఫెవికాల్ బంధం, కాంగ్రెస్ కిరాణ దుకాణం అంటున్నారన్నారు. అసలు ఆయన మెదడు పనిచేయడం లేదన్నారు. కాంగ్రెస్ కిరాణ దుకానం అయితే కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేర్చుకున్న బిజెపికి వారికి ఏమి చెల్లించిందని ప్రశ్నించారు. మీరు చేరికల గురించి చిల్లర మాటలను మాట్లాడవద్దన్నారు.

# దళిత నేతలపై ఎందుకు వివక్ష?

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త:** నిన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న, నేడు ఉద్యమకారుడు సాయిచంద్ దళిత నేతలపై అదే కక్ష, అదే వివక్ష చూపు తున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దళిత నేతలపై అదేవివక్ష చూపుతున్నారని, అధికార లాంచనాలతో అంత్య క్రియలకు ఈ బిడ్డలు అర్హులు కాదా అంటూ ప్రశ్నించారు. ఏపి ప్రముఖులకు, ఆఖరికి నిజాం వారసుడి అంత్య క్రియలకు ఇచ్చిన గౌరవం తెలంగాణ కోసం బతుకులను ధారపోసిన ఈ దళితనేతలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

# రెండో టెస్టులో ఇంగ్లండ్ 325 పరుగులకు ఆలౌట్




## యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియాదే పైచేయి

**లండన్:** యాషెస్ సిరీస్‌లోభాగంగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండోటెస్టులో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్‌స్కోరు 278/4స్కోరుతో మూడోరోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ మరో 47 పరుగులు మాత్రమే జతచేసి మిగతా ఆరువికెట్లను కోల్పోయింది. దీనితో ఆసీస్‌కు 91 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించినట్లయింది. ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో బెన్‌డకెట్ 98 పరుగులుచేసి రెండు పరుగుల తేడాతోసెంచరీ మిస్ అయ్యాడు. హ్యారీ బ్రూక్ 50, జాక్‌క్రాలీ 48, ఓలిపోప్ 42 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్‌స్టార్క్ మూడు వికెట్లుతీస్తే ట్రావిస్‌హెడ్ హాజిల్‌వుడ్ చెరొక రెండు వికెట్లు తీసారు. పాట్ కమిన్స్, నాథన్‌లియోన్, కామెరాన్ గ్రీన్ తలోవికెట్ సాధించారు.

రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఆస్ట్రేలియా లంచ్ విరామానికి ఆరు ఓవర్లలో వికెట్ నష్టపో కుండా 12 పరుగులుచేసింది. ఆసీస్‌ప్రధాన స్పిన్నర్ నాథన్ లియోన్ సేవలను కోల్పోయినా ట్రావిస్ హెడ్‌సహా పేస్‌బౌలర్లు ఇంగ్లండ్‌ను ఆలౌట్‌చేయడంలో కీలకంగా వ్యవహరించారు. మూడోరోజు ఆటముగిసేసరికి ఆస్ట్రేలియా 176 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.




## విదేశీ ఆటగాళ్లకు పంజాబ్‌కింగ్స్ గుడ్‌బై

**మొహాలి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో పంజాబ్‌కింగ్‌స దారుణంగా విఫలం కావడంతో వచ్చే సీజన్‌కోసం ఇప్పటినుంచే ప్రక్షాళన ప్రారంభించింది. 14 మ్యాచ్‌లో ఆరుమాత్రమేగెలిచిన పంజాబ్ కనీసం ప్లేఆఫ్స్ చేరకుండానే ఇంటికి చేరింది. కెప్టెన్‌శిఖర్‌ధావన్ గాయంతో కొన్ని మ్యాచ్లకు దూరం కావడం స్టార్ బ్యాటర్ల వైఫల్యం పంజాబ్‌కింగ్స్‌ను దెబ్బతీసింది. 16 ఏళ్లుగా ఆడుతున్న పంజాబ్ ఒకే ఒక్కసారి ఫైనల్‌కు చేరింది. తర్వాతపేరు మార్చినా కొత్తకోచ్‌లను తెచ్చినా కెప్టెన్లను మార్చినా ఫలితం రాలేదు. రానున్న ఐపిఎల్ సీజన్‌కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నది. జట్టు వర్గాల కథనం ప్రకారం వచ్చేసీజన్ మినీ వేలంలో 18.5 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసిన శామ్‌కరన్‌ను వదులుకునేందుకు సిద్ధం అవుతోంది. ఆతనితోపాటు నాథన్ ఎల్లిస్, మాథ్యూషార్ట్ వంటి విదేశీ ఆటగాళ్లను వదిలేయాలని చూస్తోంది. డిసెంబరులో ఐపిఎల్ 2024 మినీవేలం జరగనుండగా జట్టుకుభారంగా మారిన ఆట గాళ్లను పంజాబ్‌సిద్ధంచేసింది. భారీ ధరకు కొనుగోలుచేసిన శామ్‌కరన్ దారుణంగా విఫలం అయ్యాడు. ధావన్ స్థానంలో జట్టును నడిపించడంలోకూడా శామ్‌కరణ్ తడబడ్డాడు. మాథ్యూషార్ట్ ఆరుమ్యాచ్‌లకు 117 పరుగులేచేసి విఫలం కాగా నాథన్ ఎల్లిస్ 10 మ్యాచ్‌ల్లో 13 వికెట్లే తీసాడు. ఈ వైఫల్యం నేపథ్యంలో ఈ ముగ్గురు ఆటగాళ్లను వదులుకునేందుకు పంజాబ్‌సిద్ధం అవుతోంది.

# ఔను.. పది వేలమందితో శృంగారం నిజమే..!

## ఫ్రాన్స్ ఫుట్‌బాల్ ఆటగాడు బెంజమిన్ మెండీ



**పారిస్:** ఫ్రెంచ్ ఫుట్‌బాల్‌ప్లేయర్ బెంజమిన్ మెండీ కేసులో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 24 ఏళ్ల యువతిని సెయింట్ ఆడ్రూలోని తన మాన్షన్‌లోని లాకర్‌రూమ్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు రావడంతో మెండీని అదుపులోకితీసుకుని కేసునమోదుచేసారు. ఈకేసు అప్పటినుంచి పలుదఫాలుగా చెస్టర్‌టౌన్‌కోర్టులో విచారణకు వస్తూనే ఉంది. ఈకేసు విచారణలో బాధితురాలు బెంజమిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను రికార్డుచేసిన టేప్‌ను కోర్టుకు అందించింది. ఆ టేప్‌లో బెంజిమిన్ బాధితురాలితో ఇదేమీ కొత్తకాదు నేను పదివేలమంది మహిళలతో శృంగారంచేసానని చెప్పాడు. ఇదే విషయమై జడ్జి బెంజమిన్‌ను ప్రశ్నించాడు. బాధితురాలిపై లైంగికచర్య నిజమేనని, 29 ఏళ్ల మహిళ నాపై దాడిచేసేందుకు యత్నిస్తే ఆమెపై కూడా లైంగిక దాడిచేసానని అన్నాడు. తాను పదివేలమంది మహిళలతో శృంగారంచేసినట్లు మేజిస్ట్రేట్ ముందుకూడా అంగీకరించాడు. నిజానిజాలు తేల్చేందుకు ఆరుగురు మహిళలు, ఆరుగురు పురుషులతో ఏర్పాటయిన జ్యూరీని వీలైనంత సత్వరమే నివేదిక ఇవ్వాలని ఇవిచారణ జడ్జి ఆదేశించారు. 2017నుంచి 2019వరకూ ఫ్రాన్స్ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అంతేకాకుండా 2018లో ఫిఫా వరల్డ్‌కప్ గెలిచిన ఫ్రాన్స్ జట్టులో ఆతడు సభ్యుడిగా ఉన్నాడని అన్నాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్

# భారత్ కబడ్డీ జట్టుదే




**న్యూఢిల్లీ:** ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2023 టైటిల్‌ను భారత్ సాధించింది దక్షిణ కొరియాలోని బుసాన్ వేదికగా శుక్రవారం ఇరాన్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ 42-32 తేడాతో ఓడించింది. భారత్‌కు ఆసియా కప్ టైటిల్ రావడం ఇది ఎనిమిదోసారి. జూన్ 27న ప్రారంభం అయిన టోర్నీలో మూడురోజులపాటు ఆరుమ్యాచ్‌లు జరిగాయి. టాప్2లో నిలిచిన భారత్ ఇరాన్‌లు ఫైనల్‌లో పోటీపడ్డాయి.

భారత్ కెప్టెన్ పవన్ షెహ్రావత్ 10 పాయింట్లతో సత్తాచాటాడు. ఇక ఈ మ్యాచ్ తొలి ఐదునిమిషాలు వెనకబడిన టీమిండియా తర్వాత సత్తాచూపించింది. పదోనిమిషంలో పవన్ ఇనాందార్ సక్సెస్‌ఫుల్‌రైడ్‌లతో మ్యాచ్‌భారత్‌వైపు మళ్లింది. అప్పటినుంచి టీమిండియా చెలరేగిపోయింది. ఫస్టాఫ్ ముగిసేసరికే భారత్ 23-11 ఆధిక్యంతో ఉంది. తర్వాత పోరు హోరాహోరీగా సాగింది. ఒదశలో పాయింట్లు 38-31కి చేరాయి. అయితే మళ్లీ భారత్ పుంజుకుని 43-32 తేడాతో మ్యాచ్‌ను కైవసంచేసుకుని ఆసియన్ ఛాంపియన్ షిప్ టైటిల్‌నుదక్కించుకుంది. ఇకభారత కబడ్డీ జట్టుకు తదుపరి ఆసియాగేమ్స్ కీలకంగా ఉంది. సెప్టెంబరు 23నుంచి చైనాలోని హాంగ్‌జవు వేదికగా ఆసియా గేమ్స్ స్పోర్ట్స్ ఈవెంట్ జరగనుంది.




## సొంతగడ్డపై సిరీస్‌కు విండీస్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** సొంతగడ్డపై టీమిండియాతో రెండుటెస్టుల సిరీస్‌కోసం ఆడే జట్టును క్రికెట్ వెస్టిండీస్‌బోర్డు ప్రకటించింది వెటరన్ బ్యాటర్ క్రెగ్ బ్రాత్‌వైట్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసిన విండీస్‌బోర్డు మొత్తంయువ ఆటగాళ్లకే అవకాశం కల్పించింది. జులై 9నాటికి తొలిటెస్టు జరిగే డొమినికాకు విండీస్‌జట్టు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం వెస్టిండీస్ ఐసిసి వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో ఆడుతుండటంతో సీనియర్ ఆటగాళ్లంతా ఈ టెస్ట్ సిరీస్‌కు దూరం అయ్యారు. జాసన్ హోల్డర్ అల్జారీ జోసెఫ్, కేల్ మేయర్స్ స్థానంలో కొత్త ఆటగాళ్లు కావెమ్ హోడ్గే, ఆలిక్ అతానాజ్, జైయిర్ మెక్ ఆలిస్టర్‌లు ఛాన్స్ అందుకున్నారు. అయితే వెస్టిండీస్‌పర్యటన ఏమాత్రం మేలుచేయదని, వ్యక్తిగత ప్రదర్శనలు, సెంచరీలుచేయడం మినహా ఈ పర్యటన ఎందుకూ పనికిరాదన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. సీనియర్లకు బదులు యువకులను పంపించి టీమిండియా వన్డేప్రపంచకప్‌పై ఫోకస్‌పెంచాలని సునీల్ గవాస్కర్ వంటివారు సూచించారు. కాగా వెస్టిండీస్ టీమ్‌లో కెప్టెన్‌గా క్రెగ్ బ్రాత్‌వైట్, ఆలిక్ అతానాజ్, బ్లాక్‌వుడ్, బోనెర్, టాగెనరైన్, చంద్రపాల్, రహకీమ్‌చంద్రపాల్, జాషువా సిల్వా, గాబ్రియల్, కావెమ్ హోడ్గే అకీమ్ జోర్డాన్, జైయర్, కిర్క్ మెకెన్జీ, మిండ్లే, ఆండర్సన్ ఫిలిప్ రీఫెర్ కీమర్‌రోచ్, జయదేవ్ సీల్స్ వారికన్ తదితరులు ఉంటారని వెల్లడించింది.

## పాక్ యువ స్నూకర్ ప్లేయర్ ఆత్మహత్య

**ఇస్లామాబాద్:** మానసిక ఒత్తిడికి లోనయిన పాకిస్తాన్ యువ స్నూకర్ ప్లేయర్ మజీద్ ఆలీ(28) ఆత్మహత్యచేసుకుని మృతిచెందాడు. పాక్‌లోని పంజాబ్‌లోని తన స్వస్థలం సాముంద్రిలో బలవన్మరణానికి పాల్పడినట్లు ఆతడి కుటుంబసభ్యులు వెల్లడించారు. ప్రొఫెషనల్ స్నూకర్‌గా మారినప్పటినుంచే ఆతడు మానసికంగా ఇబ్బంది పడ్డాడని మజీద్ ఆలీ సోదరుడు ఉమర్ తెలిపారు. ఆతడు ఇలాచేస్తాడని ఊహించలేదని మాకుటుంబానికి ఇదొక భయంకరమైన విషాదంగా చెప్పాడు.

# నేటి నుంచే అమల్లోకి కొత్త రూల్స్

**ముంబై, జూన్ 30:** జులై నెల మొదటి తారీఖు నుంచి అనేక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ముందుగా ప్రతీ నెల మాదిరిగా దేశంలోని చమురు కంపెనీలు నెల ప్రారంభం రోజున ఎల్‌పిజిగ్యాస్ సిలిండర్ల ధరలను ప్రకటించనున్నాయి. గత నెలలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ల ధరను కంపెనీలు రూ.83.50 మేర తగ్గించగా, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పులు లేకుండా స్థిరంగా కొనసాగించాయి. అలాగే సిఎన్‌సి-పిఎన్‌జి ధరల్లో మార్పులు ఉండవచ్చని తెలుస్తోంది. జులై 2023లో బ్యాంకు సెలవుల జాబితాను ఇప్పటికే ఆర్‌బిఐ విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాల్లోని బ్యాంకులు మొత్తంగా 15 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. స్థానిక పండుగలకు అనుగుణంగా సెలవుల్లో కొన్ని మార్పులు ఉంటాయి. అందువల్ల బ్యాంకుకు సంబంధించి ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవడం మంచిది. ఈ నెలలో ముఖ్యంగా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల్సిన పని ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్. ఎందుకంటే ఇందుకోసం జులై 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఇప్పటి వరకు ఐటిఆర్ దాఖలు చేయకపోతే దానిని గడువులోగా పూర్తి చేయండి. విఫలమైన పక్షంలో పెనాల్టీతో పన్నును చెల్లించాల్సి ఉంటుంది. నేటి నుంచి దేశంలో నాణ్యతలేని పాదరక్షల తయారీ, విక్రయాలను కేంద్రప్రభుత్వం నిషేధించింది. ఈ క్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసిఒ) అమలు చేయాలని పాదరక్షల యూనిట్లను ప్రభుత్వం ఆదేశించింది. దీని కింద పాదరక్షల కంపెనీలకు క్యూసిఒ తప్పనిసరి చేయబడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా తాజా మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇకపై కంపెనీలు ఈ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చెప్పులు, బూట్లు వంటివి తయారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం 27 పాదరక్షల ఉత్పత్తులను క్యూసిఒ పరిధిలో ప్రవేశపెట్టారు.




# బాహుబలిగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు..

**ముంబై, జూన్ 30:** భారతదేశంలో దిగ్గజ బ్యాంకుగా కొనసాగుతున్న ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు. హెచ్‌డిఎఫ్‌సి-హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కలయికతో ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద బ్యాంకుగా అవతరిస్తోంది. విలీనం పూర్తైన తర్వాత స్వదేశీ కంపెనీ మొట్ట మొదటిసారిగా ప్రపంచంలోని అత్యంత విలువైన బ్యాంకుల్లో ర్యాంక్‌ను పొందుతుంది. అమెరికా, చైనాలకు చెందిన బ్యాంకుల సరసన నిలిచి కొత్త చరిత్ర సృష్టించింది. 172 బిలియన్ డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌తో జెపి మోర్గాన్, కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా, బ్యాంకు ఆఫ్ అమెరికా తర్వాత నిలిచింది. హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్ప్‌ను తాజా చర్యతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ తనలో విలీనం చేసుకుంటోంది. ఇది అధికారికంగా జులై 1, 2023 అంటే నేటి నుంచే అమల్లోకి వస్తోంది. అంటే నేటి నుంచి రెండూ కలిపి ఒక్కటే కంపెనీగా కొనసాగను న్నాయి. రెండు కంపెనీలు కలిసిన తర్వాత ఏర్పడే కొత్త హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంటిటీకి దాదాపు కోటి 20 లక్షల మంది కస్టమర్లు ఉండనున్నారు. ఇది మొత్తం జర్మనీ జనాభా కంటే ఎక్కువని తెలుస్తోంది. దీంతో బ్రాంచ్




నెట్‌వర్క్ సంఖ్య 8,300కి, ఉద్యోగుల సంఖ్య 1,77,000 కంటే ఎక్కువకు చేరుకోనుంది. ప్రస్తుతం విలీనం వల్ల బ్యాంకు కస్టమర్ల సంఖ్య పెరగవచ్చని తెలుస్తోంది. ఈ కలయిక సమీప భవిష్యత్తులో బ్యాంకు స్టాక్ పెరుగుదలకు దారితీయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాబోయే నాలుగేళ్లలో శాఖలను రెట్టింపు చేయడం ద్వారా 18-20 శాతం వృద్ధిని సాధించాలని ప్రైవేట్ బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. హెచ్‌డిఎఫ్‌సి వంటి విజయవంతమైన ప్రైవేట్ బ్యాంకులు దేశంలో బ్యాంకుల జాతీయీకరణ వెనక తప్పును నిరూపించాయి. ప్రస్తుతం ప్రైవేటీకరణపై ప్రభుత్వం కాస్త నిదానంగా వ్యవహరిస్తోంది.

## మహారాష్ట్రలో 'గొగోరో' భారీ పెట్టుబడులు

**ముంబై, జూన్ 30:** మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ కంపెనీ 'గొగోరో' భారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఈ ఒప్పందంలో భాగంగా బ్యాటరీ స్వాప్ స్టేషన్‌లను ఏర్పాటు చేసేందుకు 'అల్ట్రా మెగా ప్రాజెక్ట్' ప్రారంభించనుంది. దీని కోసం దాదాపు 1.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు తెలిసింది. అల్ట్రా మెగా ప్రాజెక్ట్‌లో భాగంగా కంపెనీ ఈ యేడాది చివరి నాటికి రాష్ట్రంలో ఓపెన్ అండ్ యాక్సెస్ చేయగల బ్యాటరీ మార్పిడి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. దీనికి మహారాష్ట్ర రాష్ట్ర మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది.




దేశంలో ఎలక్ట్రిక్ వాహన వినియోగంలో రాష్ట్రం అగ్రగామిగా కావాలనే లక్ష్యంతో ఈ ఒప్పందం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీని ద్వారా దాదాపు 10వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చాలా ఎలక్ట్రిక్ వెహికల్స్ రిమూవబుల్ బ్యాటరీ కలిగి ఉన్నాయి. కావున ఛార్జింగ్ సమయాన్ని ఆదా చేయడానికి స్వాపబుల్ స్మార్ట్ బ్యాటరీ స్టేషన్‌లు చాలా సహాయ పడతాయి. ఇది ఎలక్ట్రిక్ వాహన వినియోగాన్ని పెంచడంలో కూడా సహాయపడే అవకాశం ఉందని భావిస్తున్నాయి. తైవాన్‌లో మల్టిపుల్ వెహికల్ తయారీదారులకు మద్దతు ఇచ్చే ఓపెన్ బ్యాటరీ స్వాపింగ్ నెట్‌వర్క్‌ను గొగోరో విజయవంతంగా అమలుచేసింది. ఇప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వంతో చేతులు కలిపి భారతదేశంలో కూడా తన ఉనికిని చాటుకోనుంది.

# వాణిజ్యం

## ఆన్‌లైన్ షాపింగ్‌లో నంబర్ వన్ బెంగళూరు


**బెంగళూరు, జూన్ 30:** భారత్‌లో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య బాగా పెరిగింది. అయితే మన ఐటి హబ్ బెంగళూరు వాసులు దీనిలో ముందున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ ఫ్లాట్‌ఫాం అమెజాన్‌లో అత్యధిక సమయం గడిపే నగరాల జాబితాలో బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఆన్‌లైన్ షాపింగ్‌లో సైబర్ మీడియా రీసెర్చ్ ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే బెంగళూరు వాసులే అమెజాన్‌లో అధిక సమయం వెచ్చిస్తున్నారని పేర్కొంది. ఈ నగర ప్రజలు సగటున వారానికి నాలుగు గంటల రెండు నిమిషాలు దీనికి కేటాయిస్తున్నారని తన పరిశోధన ద్వారా వెల్లడించింది. ఇక ద్వితీయ శ్రేణి నగరాల విషయానికి వస్తే గౌహతి, కోయంబత్తూర్, లఖ్‌నవు నగరవాసులు కూడా ఆన్‌లైన్ షాపింగ్‌కు అధిక సమయం వెచ్చిస్తున్నారు. వీరు సగటున రెండు గంటల 25 నిమిషాలు గడుపుతున్నారు. ఈ సమయంలో వారు తమ ఆదాయంలో 16శాతం వరకు ఇక్కడ ఖర్చు చేస్తున్నట్లు తేలింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, టాటా, రిలయన్స్ ఫ్లాట్‌ఫాంలు ఆన్‌లైన్ షాపింగ్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇక ఎక్కువ సంఖ్యలో వినియోగదారులను పెంచు కోవడంలో అమెజాన్ ముందంజలో ఉన్న



ట్లు ఒక నివేదిక వెల్లడించింది. తర్వాత స్థానంలో ఫ్లిప్‌కార్ట్ నిలిచింది. మహిళా వ్యాపారవేత్తలతో సహా ఇతరులూ ఇ-కామర్స్ సైట్లు, యాప్స్‌లో యేడాదికి సుమారు 149 గంటలు వెచ్చిస్తున్నట్లు తెలిపింది. వీరిలో 29శాతం మంది ఆన్‌లైన్‌లో రూ.15వేల నుంచి 20వేల ధరల శ్రేణిలో స్మార్ట్‌ఫోన్‌లు కొనుగోలు చేస్తున్నారు. టైర్-2 నగరాల్లోని ప్రజలు గత ఆరు నెలల్లో సగటున రూ.20,100 ఆన్‌లైన్ షాపింగ్‌కే ఖర్చు చేస్తుంటే, టైర్-1 నగరాల్లోని కొనుగోలుదారులు రూ.21,700 ఖర్చు చేస్తున్నారు. ఇక ఉత్పత్తుల విషయానికి వస్తే, దుస్తులు, యాక్సెసరీస్‌ను ఎక్కువ మంది ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ మూడో స్థానంలో నిలిచాయి. ఇక ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో స్మార్ట్‌ఫోన్లు, హెడ్‌ఫోన్లు, స్మార్ట్ బ్యాండ్స్ ఎక్కువగా అమ్ముడవుతున్నాయి. విద్యుత్తు ఉపకరణాలు ఎక్కువగా కొంటున్న నగరాల్లో నాగ్‌పూర్ మొదటి స్థానంలో ఉంది.

## ట్విట్టర్‌కు రూ.50 లక్షల జరిమానా

**బెంగళూరు, జూన్ 30:** కర్నాటక హైకోర్టులో ట్విట్టర్ సంస్థకు షాక్ తగిలింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ట్విట్టర్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది.



కొన్ని ఖాతాలను నిలిపివేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తూ ట్విట్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ కొట్టివేసింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా సోషల్ మీడియా సంస్థ కోర్టును ఆశ్రయించిందని న్యాయమూర్తి కృష్ణ దీక్షిత్ అన్నారు. ఇందుకు ట్విట్టర్‌పై రూ.50 లక్షలు విధించారు. 45 రోజుల్లోగా కర్ణాటక లీగల్ సెల్ సర్వీసెస్‌కు ఈ మొత్తం చెల్లించాలని కోర్టు ట్విట్టర్‌ను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎటువంటి వివరణను ట్విట్టర్ సంస్థ ఇవ్వలేదని న్యాయమూర్తి దీక్షిత్ తెలిపారు. తన తీర్పులో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను సమర్థించారు. ట్వీట్లను, అకౌంట్లను బ్లాక్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 ప్రకారం భారత పౌరులకు లభించే భావప్రకటనా స్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులను ఓ విదేశీ కంపెనీ అయిన ట్విట్టర్ క్లెయిమ్ చేయలేదని కోర్టు సూచించింది.

## సరికొత్త గరిష్టాలకు సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, జూన్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలమైన సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు ఇందుకు దోహదం చేశాయి. దీంతో వరుసగా మూడో రోజూ సూచీలు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 800 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ కూడా 19,200 పాయింట్ల మార్కుకు కాస్త దూరంలో ఉంది. ఉదయం 64,068.44 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చివరికి 803పాయింట్లు పుంజుకొని 64,718.56 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 216.95 పాయింట్లు పెరిగి 19,189.05 పాయింట్ల వద్ద నిలిచింది. ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు టాప్ గెయినర్లు గా నిలిచాయి. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.04గా ఉంది. మెరుగైన అమెరికా డేటా వృద్ధి భయాలను తగ్గించింది. ఓ విధంగా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దీంతో ఆసియా మార్కెట్లు సహా దేశీయ మార్కెట్లు పుంజుకున్నాయి. చాలా రోజుల తర్వాత ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. డ్రోన్ల తయారీ సంస్థ ఐడియా ఫోర్జ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ శుక్రవారంతో ముగిసింది. రూ.567 కోట్లు నిధులు సమీకరించే ఉద్దేశంతో జూన్ 26న సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చిన ఈ ఐపిఒకు అనూహ్య స్పందన వచ్చింది. 46 లక్షల షేర్లు అందుబాటులో ఉంచగా, ఏకంగా 95 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14